6-12Pg1exHMNWJQE 1 VJA_6-12Pg1exHMNWJQE.qxd 06/Dec/25 12:52 AM Page 1



శుక్రవారం న్యూఢిల్లీలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్ వద్ద స్వాగతం పలికిన రాష్ట్రపతి ముర్ము

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

6-12-2025
శనివారం సంపుటి: 31 , సంచిక: 305
పేజీలు: 12
వెల: 6.50
విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

## రష్యా పౌరులకు 30 రోజులు ఉచిత వీసా: మీడియా మీట్‌లో ప్రకటించిన ప్రధాని మోడీ

2లో

## భారత్, రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం

# 100 బిలియన్ డాలర్లు

## 2030నాటికి ఉభయదేశాల లక్ష్యం

### రక్షణ, వాణిజ్యంతో పాటు అణు ఇంధన రంగంలోనూ భాగస్వామ్యం

### పుతిన్, మోడీ సమక్షంలో పలు కీలక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో 25 గంటలపాటు పర్యటించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్; ప్రధాని నరేంద్రమోడీల ద్వైపాక్షిక భేటీ అనంతరం ఇరువురి సమక్షంలో అనేక కీలక ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యం, రవాణా, మొబిలిటీ వంటివి ఎక్కువ ఉన్నాయి. 2030 వరకూ ఆర్థిక పరస్పర సహకార కార్యాచరణ కొనసాగనున్నది. ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యం ఉందని ఒప్పందంజరిగింది. రెండుదేశాల్లోని నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ దళాలకోసం రెండుదేశాల ఓడరేవులు, ఎయిర్‌స్పేస్, లాజిస్టిక్స్ సహకారం తీసుకునేందుకు ఒప్పందం జరిగింది. నైపుణ్యం కలిగిన భారతీయ వృత్తినిపుణులు రష్యాకు వెళ్లేందుకు రెండుదేశాలు ఒప్పందంచేసుకున్నాయి. అలాగే రష్యా నిపుణులు వచ్చేందుకు వీలుగా 30రోజుల ఉచిత ఈటూరిస్టు వీసాలనున భారత్ అంగీకరిం >>2

## ఉక్రెయిన్‌పై శాంతియుత పరిష్కారం కోసమే రష్యా కృషి : పుతిన్

2లో



శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్న ప్రధాని మోడీ




# ఇండిగో సంక్షోభం

### వెయ్యి పైగా విమానాలు రద్దు

### ఉన్నత స్థాయి దర్యాప్తునకు కేంద్రం ఆదేశం

### మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి పరిస్థితిని సమీక్షించినకేంద్ర హోంమంత్రి అమిత్‌షా, వెంటనే కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### డిజిసిఎ ఆంక్షలు సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సర్వీసుల్లో తీవ్ర అంతరాయం మరింత పెరుగుతోంది. శుక్రవారం వెయ్యికిపైగా విమానసర్వీసులు రద్దయ్యాయి. సంస్థ సిఇఒ పీటర్ ఎల్బర్స్ స్పందిస్తూ ప్రయాణీకులకు కలుగుతున్న అసౌకర్యానికి క్షమాపణలుచెప్పారు. శనివారం ఈసంఖ్య వెయ్యి కంటే తక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 10-15 మధ్యకాలంలో పరిస్థితులు సాధారణస్థితికి వచ్చే అవకాశం ఉందని విడియో సందేశం విడుదల చేసారు. ఫ్లైట్ డ్యూటీ టైమింగ్ >>2




శుక్రవారం చిలకలూరిపేట శారదజిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

# విద్యా వ్యవస్థలో కీలక మార్పులు

### డి.సిఎం పవన్ కల్యాణ్

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 5, ప్రభాతవార్త:** చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. విద్యావ్యవస్థలో కీలకమైన మార్పులను ప్రభుత్వం తెచ్చిందని, దానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారన్నారు. దానిలో భాగంగానే >>2

# ఇక విద్యార్థుల 'కలలకు రెక్కలు'

### పావలా వడ్డీకే విదేశీ విద్యా రుణాలు

### త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సమ్మిట్

### రాష్ట్ర విద్యా విధానానికి మూడేళ్లలో గుర్తింపు దక్కాలి

### మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు



శుక్రవారం భామిని ఆదర్శపాఠశాలలో మెగా పేరెంట్ టీచర్‌మీటింగ్ 3.0 కార్యక్రమంలో విద్యార్థినితో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేష్

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా) డిసెంబరు 5 ప్రభాతవార్త ;** విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ దిశగా కలలకు రెక్కలు పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామం ఏపీ మోడల్ స్కూల్లో జరిగిన మెగా పేరెంట్ టీచర్‌మీటింగ్ 3.0కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్‌ను ఆయన పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి వీక్షించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయన్నారు. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారని తెలిపారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారని, విద్యలో పిల్లల బలా బలాలు తెలుసుకునేందుకు స్కై, మోంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా ఆయన వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోందని, తాను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పిల్లలు మట్టిలో మాణిక్యాలని అభివర్ణిస్తూ సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరన్న ధీమా వ్యక్తం చేశారు. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోందని తెలిపారు. ఈ కారణంగానే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. **కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి:** ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారని, కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్ అని చంద్రబాబు పేర్కొన్నారు. >>2

### సాదాబైనామాల క్రమబద్ధీకరణకు

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### 2024 జూన్ 15 లోపు ఒప్పందాలకు మరో అవకాశం

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:** సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2024 జూన్ 15 వరకు తెల్లకాగితాలపై (రిజిష్టర్ కాని భూమి కొనుగోలు పత్రాలు) ఒప్పదాల ద్వారా వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన చిన్న,సన్నకారు రైతులు 2027 డిసెంబరు 31 వరకు ధరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. వీరికి స్టాంపుడ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా హక్కులు కల్పిస్తారు. గతంలో పలు దఫాలుగా సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇది 2023 డిసెంబరు 31తో ముగిసింది. రైతుల ఇబ్బందుల నేపథ్యంలో మరోసారి పొడిగించాలని నిర్ణయించింది. భూముల క్రమబద్ధీకరణకు రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. ధరఖాస్తు అందిన 90రోజుల్లోగా పరిష్కరించాలని, విచారణ తర్వాత అసలు ఒప్పంద(అన్‌రిజిష్టర్డ్) పత్రాల్ని సబ్‌రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలని, సర్టిఫికెట్ జారీ చేసి రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. ధరఖాస్తు పరిష్కరించడం అంటే తుది ఉత్తర్వులు ఇవ్వడమేనని లేదంటే పెండింగ్‌లో ఉన్నట్లు అని పేర్కొన్నారు. అందులోని ప్రధానాంశాలు. గ్రామీణ ప్రాంతాల్లో సాగు భూములకే వర్తిస్తుంది. చిన్న (2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట),సన్నకారు (1.25ఎకరాల మాగాణి లేదా 2.5ఎకరాల మెట్ట) రైతులే అర్హులు. రైతుకు ఉన్న మొత్తం భూమితో సాదా బైనా >>2



శుక్రవారం తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

### అమరావతికి భవిష్యత్తులో

# అంతర్జాతీయ గుర్తింపు

### రెండు తెలుగు రాష్ట్రాలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి: మంత్రి కోమటి రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు దూరదృష్టికి అనుగుణంగా ఎపి రాజధాని అమరావతి భవిష్యత్తులో అంతర్జాతీయం గుర్తింపును పొందుతుందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో అనేకంఉంటాయి, అవి ఎన్నిక >>2

### పేద కుటుంబాలకు

# రూ.25లక్షల ఉచిత వైద్యం

### యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు చర్యలు

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పేద,ధనిక తేడా లేకుండా అందరికీ ఉచిత ఆరోగ్య భీమా అందుబాటులోకి వచ్చేలా రూపొందించిన 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' సమర్థ అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ-ఏబీ పీఎంజెఏవై పథకం హైబ్రిడ్ మోడ్‌లో అమలుకు పిలిచిన టెండరులో ఆర్ఎఫ్‌పీ, డీసీఏలో కొన్ని సవరణలకు ఆమోదం తెలిపింది. ప్రీబిడ్ సమావేశాల ద్వారా చిన చిన్న సవరణలకు టెండరు కమిటీకి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం ఆయా >>2



# శ్రీలక్ష్మిపై అభియోగాలకు ఆధారాలు

### తేలిన అంశంపై మళ్లీ పిటిషన్ చెల్లదు..

### 'పెన్నా' కేసులో తెలంగాణ హైకోర్టుకు నివేదించిన సిబిఐ

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:** ఐఎఎస్ అధికారిణీ వై.శ్రీలక్ష్మి జగన్ అక్రమాస్థుల వ్యవహారంలో భాగంగా ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సన్నిహితుడైన ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు లీజుల మంజూరులో అప్పటి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగాలకు ఆధారాలున్నాయని సిబిఐ తెలంగాణ హైకోర్టుకు నివేదించింది. ఉమ్మడి ఏపీలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీలక్ష్మిపై కేసును కొనసాగించడానికి సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని తెలిపింది. అంతే కాకుండా గతంలో తేలిన అంశంపై మళ్లీ పిటీషన్ వేయడానికి వీల్లేదని పేర్కొంది. పెన్నా ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు అనంతపురంజిల్లా యాడికిలో 231 ఎకరాల భూకేటాయింపు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం కౌలపల్లిలో 304.70 హెక్టార్లలో ప్రాస్పెక్టింగ్‌లీజు, రంగారెడ్డి జిల్లా తాండూరులో 822.13 ఎకరాల్లో లీజు రెన్యువల్‌తో పాటు హైదరాబాద్‌లో పయనీర్ హోటళ్ళ నిర్మాణాలకు రాయితీల కల్పనలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని, ఇందుకు గాను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడైన జగన్మోహనరెడ్డికి చెందిన కంపెనీల్లో ప్రతాప్‌రెడ్డి రూ.68 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు సిబీఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఇందులో నిందితురాలిగా ఉన్న అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తనపై కేసును కొట్టివేయాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ జూలకంటి అనిల్‌కుమార్ గురువారం విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ అభియోగ పత్రాన్ని కాగ్నిజెన్స్ తీసుకుంటూ, సిబీఐ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ శ్రీలక్ష్మి గతంలోనే పిటీషన్ దాఖలు చేశారని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు పూర్తయి తీర్పు రిజర్వుఅయిన తర్వాత ఉపసంహరించుకున్నారన్నారు. అంటే అవే తుది ఉత్తర్వులని, మళ్ళీ అదే >>2



# సాగును దండగలా మార్చిన బాబు: జగన్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయాన్ని దండగలా మార్చారని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. "ఎక్స్" సామాజిక మాధ్యమం వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేసారు. ఏ పంటకూ కనీస గిట్టుబాటు ధరలేదని మాజీ సిఎం, తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, సంక్షేమహాస్టళ్లు, పిల్లల మరణాలు, మెడికల్ కళాశాలల పిపిపి, విశాఖ స్టీలు అమ్మకం, రెడ్‌బుక్ రాజ్యాంగం, అక్రమ కేసులు, టిటిడి తదితర అంశాలపై సుమారు రెండున్నరగంటలపాటు ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పాలన చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్లుగా ఉందని తెలిపారు. తుఫానులో నష్టపోయిన ఏ రైతుకూ పరిహారం అందలేదన్నారు. దాదాపు 15 లక్షల ఎకరాలు నష్టపోతే నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే నష్టంలో చూపించారన్నారు. చంద్రబాబునాయుడు సిఎం అయ్యాక రాష్ట్రంలో 17 సార్లు తుఫాన్లు వచ్చాయని, ఒక్కసారి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని, దాదాపు రూ.1100 కోట్ల బకాయిలు ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేశారని తెలిపారు. 84 లక్షల మంది రైతుల్లో 19 లక్షల మం దికే పంటలబీమా సదుపాయం ఉందని వివరించారు. ధాన్యం 75కిలోల బస్తా >>2

6-12pg2exHMNWJQE 2_6-12pg2exHMNWJQE.qxd 06/Dec/25 12:56 AM Page 1



# ఇక విద్యార్థుల 'కలలకు రెక్కలు'

>> డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నామని, స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నామని, విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని చెబుతూ ఈ దిశగా సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరామని తెలిపారు. చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారని ఆయనన్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్‌లు ఉండేవని, ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించామన్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదని వ్యాఖ్యానిస్తూ ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారన్న అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నామని అన్నారు. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారని, అయితే దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉందని సీఎం సూచించారు. గతంలో టీచర్లను అవమానించారని, మద్యం షాపుల దగ్గర నిలబెట్టారని ఆక్షేపించారు. టీచర్లను గౌరవించే బాధ్యత తమదని, పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని, తాము సరి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని, పిల్లలు అదరగొట్టారని ప్రశంసించారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నామన్నారు.

**రాష్ట్రంలోని విద్యార్థుల బాధ్యత ఆ శాఖ మంత్రిదే:** మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని, లోకేష్‌కు చదువు చెప్పే టీచర్లతో తాను ఎప్పుడూ మాట్లాడలేదని, అంతా లోకేష్ తల్లి భువనేశ్వరే చూసుకునేవారని చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్‌ను తాను ఫోర్స్ చేయలేదని, వ్యాపారం మీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించానని తెలిపారు. కానీ లోకేష్ రాజకీయా ల్లోకి ఇష్టంతో వచ్చారని, విద్యా శాఖ చాలా కష్టంగా ఉంటుందని చెప్పినా విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నానన్నారు. భువనేశ్వరి లోకేష్‌ను స్టాన్ ఫోర్డ్ వరకు తీసుకెళ్లారని, ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్‌దేనని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థు లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి కూడా పాల్గొన్నారు.



శుక్రవారం భామినిలో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సిఎంచంద్రబాబు, మంత్రి లోకేష్

# విద్యా వ్యవస్థలో కీలక మార్పులు

>> శారద జిల్లా పరిషత్తు హై స్కూల్లో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ లో జరుగుతున్నాయని, వీటిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శాఖ మంత్రి లోకేషులు కూడా పాల్గొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఈ పేరెంట్స్ కమిటీ మీటింగ్లో ఉపాధ్యాయులు పిల్లలు ఎలా తీర్చిదిద్దుతున్నారనేది తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటం విద్యార్థులు నేర్చుకోవాలని పవన్ కళ్యాణ్ విద్యార్థులకు తెలియజేశారు. వారు ఉన్నత స్థాయికి వెళతారని ఆయన అన్నారు. విద్యార్థులకు స్కిల్ ఓరియెంటెడ్ శిక్షణకూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు .శారదా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని విభాగాలలో శిక్షణ ఇస్తున్నారు అన్నారు. ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం కరాటే కూడా నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శారదా హైస్కూల్ విద్యార్థులు చేసిన కరాటే ప్రక్రియ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు వీరికి శిక్షణ ఇచ్చిన గౌస్యాన్ను ప్రత్యేకంగా అభినందించారు . చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ చిలకలూరిపేట వాసి కావడం నాకు ఇప్పుడే తెలిసింది అన్నారు. వారి తాత మైలవరపు గుండయ్య కోట్లాది రూపాయలు చిలకలూరిపేట అభివృద్ధికి విరాళంగా అందజేసిన సంగతి తెలిసిందన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులందరినీ అభినందిస్తున్నానని అన్నారు.శారద జిల్లా పరిషత్ హై స్కూల్ కు కావలసిన లైబ్రరీ ఏర్పాటుకు తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు 25 కంప్యూటర్లు కూడా తాను స్వయంగా అందజేస్తానని పవన్ కళ్యాణ్ సభలో ప్రకటించారు .హర్యానా రాష్ట్రం నుంచి జిల్లా కలెక్టర్ గా ఇక్కడికి విచ్చేసిన కృతిక శుక్ల తెలుగులో మాట్లాడటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పేరెంట్స్ టీచర్స్ మేళాలో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ రంజిత్ భార్గవ, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆర్డీవో మధులత డి.ఎస్.పి హనుమంతరావు డిఇఒ చంద్రకళ ఐ ఎన్ పి ఆర్ డి డి దీప్తి, పట్టణ సిఐపి రమేష్ జనసేన ఉమ్మడి జిల్లా కన్వీనర్ గాది వెంకటేశ్వర్లు నియోజకవర్గం జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ తేజ కూటమి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సింగ్ విద్యాశాఖకు సంబంధించిన అధికారులు. నియోజకవర్గ పరిధిలోని పోలీస్ రెవెన్యూ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత పట్టణంలో జనసేన యువ నాయకులు మండలిని చరణ్ తేజ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కు భారీ స్వాగత ఏర్పాటు చేశారు.

# సాగును దండగలా మార్చిన బాబు: జగన్

>> 1200కు అడుగుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అనంతపురం, తాడిపత్రి నుండి ఢిల్లీకి రైళ్లు నడిపామని తెలిపారు. పులివెందులలో 600 టన్నులతో కోల్డ్ స్టోరేజీ నిర్మిస్తే నిర్వహించడం లేదని అన్నారు. సూపర్‌సిక్స్ అమలు చేయలేదని, నిరుద్యోగభృతి, ఆడబిడ్డనిధి, 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. తల్లికి వందనంలో 30లక్షల మందిని తగ్గించారని, రూ.30 వేలు ఇవ్వాల్సి ఉంటే రూ.10వేలు చొప్పున ఇచ్చారన్నారు. ఉచిత సిలిండర్లు మూడు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు.విద్యావ్యవస్థ దెబ్బతిందని, జిఇఆర్ తగ్గిందని, డ్రాపవుట్స్ పెరిగాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లేదని, 8క్వార్టర్లు రూ.5600 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఉచిత బస్సు కొన్నిట్లోనే అనుమతి ఇస్తున్నారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్కూళ్లను నాశనం చేశారని, హాస్టళ్లలో కలుషిత ఆహారం, నీటివల్ల 18 నెలల్లో 28 మంది పిల్లలు చనిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయని, రూ.5కోట్ల టర్నోవర్ కూడా లేనిసంస్థకు 108, 104 నిర్వహణ బాధ్యతలు ఇచ్చారని తెలిపారు.మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించి అందులో పనిచేసే సిబ్బందికి రెండేళ్లపాటు ప్రభుత్వం జీతం ఇస్తుందని, ఇదో పెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. లాభాలు ప్రైవేటుకు ఇచ్చి భారం ప్రభుత్వానికి వేస్తున్నారని వివరించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ఈనెల 16న గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఏలు పెండింగ్‌లో ఉంటే ఒకటి మాత్రమే ఇచ్చారని అన్నారు. డిఏ బకాయిలు పదవీ విరమణ తరువాత ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చరిత్రలో లేదని అన్నారు. ఎన్నో పోరాటాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును పద్ధతి ప్రకారం దెబ్బతీస్తున్నారని అన్నారు.

**పల్నాడు ఘోర రోడ్డు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి:** ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని వైఎస్.జగన్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాదెండ్ల మండలం గణపవరం వద్ద బైపాస్ రహదారిపై గురువారంరాత్రి ఓ కారు కంటెయినర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అయ్యప్పమాలధారణ వేసిన ఐదుగురు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనపై వైఎస్ జగన్ స్పందిస్తూ ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఇలా ప్రమాదంలో మరణించడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# శ్రీలక్ష్మిపై అభియోగాలకు ఆధారాలు

>> కాగ్నిజెన్స్ ఉత్తర్వులను సవాలు చేసూప్త మళ్ళీ వేయడానికి వీల్లేదన్నారు. ప్రాసిక్యూషన్‌కు అనుమతిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తరువ్లపై అభ్యంతరాలుంటే కింది కోర్టులో తేల్చుకోవాలని, ఈ కోర్టులో కాదని తెలిపారు. అందువల్ల పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు. శ్రీలక్ష్మి తరపున సీనియర్ న్యాయవాది కె.వివేక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ గతంలో పిటీషన్‌లో వాదనలు పూర్తయ్యాక ప్రాసిక్యూషన్‌కు అనుమతి మంజూరైందని,ఇదే విషయాన్ని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి పిటీషన్‌ను ఉపసంహరించుకొని మళ్ళీ దాఖలు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం అవినీతి నిరోధక చట్టం కింద మాత్రమే అనుమతి ఉందని, ఐపీసీ కింద అభియోగాలపై విచారణకు అనుమతి మంజూరు కాలేదన్నారు. ఐపీసీ,పీసీ చట్టాల కింద అనుమతులు ఉండాల్సిందేనని,దీనికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి ఉత్తర్వుల నిమిత్తం విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారు.

### మున్సిపాలిటీలకు నిధుల బొనాంజా

# 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.281.89 కోట్లు విడుదల

**విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పలు మునిసిపాలిటీలకు రూ.281.89 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. పది లక్షలు, ఆ పైబడి ఉన్న పురపాలక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు విడుదల చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిధులతో పట్టణాల్లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, రోడ్లు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, నీటి సరఫరా పనులకు వినియోగించుకోవాలని సూచించింది. అలాగే యునైటెడ్ మరియు టైడ్ గ్రాంట్ల రూపంలో నిధులు కేటాయింపు చేసినట్లు పేర్కొంది. ప్రతి పట్టణానికి అవసరాల ఆధారంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.

# బర్మింగ్‌హామ్‌లో అగ్నిప్రమాదం: ఇద్దరు తెలుగు విద్యార్థులు దుర్మరణం



**బర్మింగ్‌హామ్, డిసెంబరు 5:** అమెరికాలోని అలబామా రాష్ట్రంలోని బర్మింగ్‌హామ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు విద్యార్థుల ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్లో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన 10 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లో ఉంటూ అలబామా యూనివర్సిటీలో చదువుతున్నారు. శుక్రవారం వీరు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలియగానే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పేసి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. అయితే ఈ ఘటనలో తీవ్రంగా గాయాలైన ఇద్దరిని ఆస్పత్రిలో చేర్పించారు. బర్మింగ్‌హామ్‌లో అగ్ని ప్రమాదం వార్త తెలియగానే అమెరికాలోని తెలుగు సంఘాలు, అలబామా యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించారు. ప్రమాదంలోంచి బయటపడినతీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన సహాయం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఉడుముల సహజరెడ్డి, కూకట్‌పల్లికి చెందిన మరొక విద్యార్థి ఉన్నట్లు తేలింది. వీరు అలబామా వర్సిటీలో ఉన్నత విద్యనభ్యసిస్తున్నట్లు గుర్తించారు.

# అంతర్జాతీయ గుర్తింపు

>> లకు పరిమితం అన్నారు.ఇరుగుపొరుగు రాష్ట్రాలు అనేకంశాల్లో కలిసి ఉండాలన్నారు.ఏపీ,టీజీ సమాంతరంగా అభివృద్ధి చెందాలన్నారు. పరిస్థితులను బట్టే ప్రత్యర్థి పార్టీనేతలపై విమర్శలుంటాయి. రాజకీయ కోణంలోనే గతంలో ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసానన్నారు.ఇక కోనసీమపై తమ పవన్ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఎపి,టిజి మధ్య మంచి సంబంధాలే ఉన్నాయి.అవి అలాగే కొనసాగుతాయి. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సిఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.మాట్లాడుతూ హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందన్నారు.ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సిఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎపి ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సిఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ఇండిగో సంక్షోభం

>> లిమిటేషన్స్ పరంగా డిజిసిఎ తీసుకున్న ఉపశమన చర్యలు కొంత దోహదం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇండిగో రోజూ 2300కిపైగా సర్వీసులు నడుపుతోంది. కొన్నిరోజుల్లోనే వందలకొద్దీ సర్వీసులు రద్దుకాగా శుక్రవారం ఒక్కరోజే వెయ్యిదాటింది. సాంకేతిక లోపాలు,ప్రతికూల వాతావరణపరిస్థితులు, షెడ్యూలు మార్పులు అప్‌డేట్‌చేసిన సిబ్బంది రోస్టరింగ్ నియమాలఅమలువంటి అంశాలు ఈసంక్షోభానికి కారణం అయ్యాయి.

**రంగంలోకి దిగిన కేంద్రం**

ఐదురోజులుగా ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై కేంద్రం రంగప్రవేశంచేసింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేవించింది. బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.మొత్తం నలుగురుసభ్యులతో కూడిన కమిటీని పౌరవిమానయానశాఖ ఏర్పాటుచేసింది. కమిటీలో డిజిసిఎ జాయింట్ డైరెక్టర్ సంజయ్ క్రెబ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్‌గుప్తా, సీనియర్ ఆపరేషన్స్ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాంగ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్‌లు ఉన్నారు. ఇక తాజా పరిస్థితులపై మంత్రిత్వశాఖ నిరంతర మీక్ష జరుపుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పౌరవిమానయానమంత్రి రామ్మోహన్‌నాయుడుతో సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రయాణీకులకు అప్‌డేట్లు అందించేందుకు వీలుగా 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసింది. విమానయాన సంస్థలతో సమ న్వయం ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారంచూపించే లక్ష్యంతో అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు 011-24610843, 24693963, నెంబర్లతోపాటు 09650391859ను కూడా ఏర్పాటుచేసినట్లు డిజిసిఎ వెల్లడించింది.

**డిజిసిఎ ఆంక్షల సడలింపులు**

ఇండిగోలో వెయ్యికిపైగా విమానసర్వీసులు రద్దుకావడంతో డిజిసిఎ జోక్యంచేసుకుంది. ఫ్లైట్‌డ్యూటీటైమ్ లిమిటేషన్స్‌నుంచి ఉపశమనం కల్పించింది. వారం రోజుల విశ్రాంతిని సెలవుగా పరిగణించనున్నట్లు డిజిసిఎ ప్రకటించింది. ఎఫ్‌డిటిఎల్‌కొత్తనిబంధనల ప్రకారం వీక్లీరెస్ట్‌ను సెలువగా పరిగణించే అవకాశంలేదు. వీక్లీరెస్ట్ పీరియడ్, సెలవులను వేరువేరుగా చూసేవారు. పైలట్ల అలసట సమస్యను పరిష్కరించేందుకు ఈ కఠిన రూల్స్‌తెచ్చారు. ఇండిగో సర్వీసులరద్దునేపథ్యంలో ఈ ఆంక్షలు సడలించారు. అలాగేపైలట్ల రాత్రివిధులపై ఉన్న నిబంధనలపరంగా కూడా సడలింపులు ఇచ్చింది. పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్టులు చేయకూడదనే నిబంధనను తాత్కాలికంగా ఉపసంహరించింది. వారంలో ఆరునైట్‌డ్యూటీలు నిర్వహించే అవకావం కల్పించింది. ఈ మినహాయింపులు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10వ తేదీవరకూ అమలులో ఉంటాయని తెలిపింది. ప్రతి పక్షంరోజులకోసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపింది.

# 100 బిలియన్ డాలర్లు

>> చింది. మానవతా దృక్పథంతో వీటిని అమలుచేస్తున్నారు. భారత ఓడరేవులు, షిప్పింగ్ జలనవరులు శాఖ రష్యా మారిటైమ్‌బోర్డులు రెండూ కూడా నిపుణులను మరింత శిక్షణ ఇచ్చేందుకు ఒప్పందంచేసుకున్నాయి. పోలార్ జలాల్లో కూడా నౌకలు నడిపేవిధంగా నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించాయి. అలాగే రష్యాకు చెందిన యూరియా ప్లాంట్‌లో భారత్‌కు సరఫరాచేసేందుకుగాను యూరియా ఉత్పత్తి ఒప్పందం కూడా జరిగింది. కస్టమ్స్ శాఖపరంగా కేంద్ర పరోక్షపన్నులబోర్డు, రష్యా ఫెడరల్ కస్టమ్స్ మధ్య పర్పర సహకారం ఒప్పందం జరిగింది. ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా రెండుదేశాల తంతి తపాలాశాఖలు పరస్పరం సహకరించుకోవాలనినిర్ణయించాయి. భారత్ యూరోసియన్ ఎకనమిక్ యూనియన్‌లమధ్య జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో మరిన్ని ఒప్పందాలు జరుగుతాయని ఇరువురు అగ్రనేతలు వెల్లడించారు. కీలక ఒప్పందాల్లో మరో ఐదు స్క్వాడ్రన్‌ల ఎస్-400 క్షిపణి వ్యవస్థలు కూడా కొనుగోలు ఒప్పందం జరిగింది. 2030వరకూ కొనసాగే ఆర్థిక ఒప్పందంతోపాటు రెండువైపులా కీలక ఒప్పందాలపై సంకాలుచేసారు. ఆరోగ్యం, మొబిలిటీ, వాణిజ్యం, విద్య, రక్షణరంగాల్లో అనేక ఒప్పందాలు జరిగాయి. అలాగే సముద్రజలాల్లో తేలియాడేవిధమైన ఫ్లోటింగ్ న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు, చిన్నచిన్న మాడ్యులర్ న్యూక్లియర్ రియాక్టర్ల నిర్మాణం కోసం కూడా ఒప్పందాలుజరిగాయి. భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే.

# రష్యా పౌరులకు 30 రోజులు ఉచిత వీసా

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్, రష్యా మధ్య సాంస్కృతిక, ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రష్యా పౌరులకు 30 రోజుల పాటు ఉచిత ఈటూరిస్ట్ వీసా, 30 రోజుల గ్రూప్ టూరిస్ట్ వీసాను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ప్రజల మధ్య సంబంధాలకు ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని మోడీ అన్నారు. దశాబ్దాలుగా ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆప్యాయత, గౌరవం, అభి మానం ఉన్నాయి. ఈబంధాలను మరింతగా పటిష్టం చేయడానికి పలు కొత్త చర్యలు తీసుకుంటున్నా మని ఆయన పేర్కొన్నారు. ఈ సంబంధాలను మరింత సులభతరం చేసేందుకు ఇటీవల రష్యాలో రెండు కొత్త భారత కాన్సులేట్లను (యెకాటెరిన్‌బర్గ్, కజాన్) ప్రారంభించినట్లు గుర్తుచేశారు.

# ఉక్రెయిన్‌పై శాంతియుత పరిష్కారం కోసమే రష్యా కృషి : పుతిన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఉక్రెయిన్‌లో శాంతియుత పరిష్కారం కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోడీ భేటీ అయ్యారు. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదని ఆయన ప్రశ్నించారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు ఆరస్ సెనెట్ ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.

### ఎపిఎండిసి జిఎం

# సూర్యకళ సస్పెన్షన్

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో చర్యలు

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు,మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ మల్లాది విజయ సూర్యకళను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సూర్యకళపై అనిశా అధికారులు నవంబరు 20న కేసు నమోదు చేశారు. 21న విశాఖ,విజయవాడ,హైదరాబాద్‌లలో ఉన్న సూర్యకళతో పాటు ఆమె కుటుంబీకుల నివాసాల్లో సోదాలు సాగాయి. వారి పేరిట 27 స్థిరాస్తులున్నట్లు,మొత్తం రూ.6 కోట్ల మేర అక్రమాస్తులు కూడబెట్టినట్లు అనిశా అధికారులు గుర్తించారు. అదే రోజు ఆమెను అరెస్ట్ చేసి విజయవాడ లోని ఎసిబి స్పెషల్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి డిసెంబరు 5 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు పైగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండటంతో ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు 21నుంచి సూర్యకళ సస్పెన్షన్ అమల్లోకి వస్తుందని రెవిన్యూ (విజిలెన్స్) శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## వారం - వర్జ్యం

06-12-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
విదియ రా.9.30,జ్యేష్ఠ కార్తె
మృగశిర ఉ.8.50, ఆరుద్ర తె.6.13
వర్జ్యం : ఉ.6.31-9.25
దు.ఉ.6.24-7.57
శుభసమయం : ఉ.8.15-8.45
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారము స్థితి చెప్పుకో తగిన స్థాయిలో మెరుగవుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహము.

**వృషభం :** బంధు, మిత్రులతో చర్చించిన అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. స్త్రీ మూలంగా ధనలాభం.

**మిథునం:** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపే కన్నా స్థిరాస్థులు కొనుగోళ్ళు పైన పెట్టుబడిని మదుపును చేస్తారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తి కలుగుతుంది. వస్త్ర లాభం.

**సింహం:** వాగ్దాన భంగము చేసిన వ్యక్తులకు వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేస్తారు. అయినా ఫలితం ఉండదు.పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** దూరప్రాంతముల లోని వారికి మీరు సహాయములను చేయవలసి వస్తుంది. శుభవార్తలు వింటారు.ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

**తుల :** బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపాలను పరిశీలించి మౌనంగా తగు చర్యలు తీసుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** నిలిపి వేసిన విద్యా, కళాసంబంధమైన వాటిని పునః ప్రారంభించే సూచనలు వున్నాయి. సోదరుల కలయిక.

**ధనుస్సు:** కార్యాలయంలో మీరు లేకపోయినా సక్రమంగా కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులను ఎంచుకుంటారు.వస్తులాభం.

**మకరం:** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండండి.సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కుంభం:** దూరప్రాంత ప్రయాణాల వాయిదా వేయడం మంచిది. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

**మీనం:** ప్రేమ విషయములో నిదానం అవసరం.ముఖ్య వ్యవహారాలన్ని గౌరవ మర్యాదలకు, ప్రతిష్ఠకు ఎక్కువ విలువను ఇస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> భూమినీ కలిపి పరిగణనలోకి తీసుకోవాలి. సంబంధిత భూమి క్రమబద్ధీకరణకు ధరఖాస్తు చేసిన వ్యక్తి స్వాధీనంలోనే ఉండాలి.అడంగల్‌లో అనుభవదారుగా నమోదై ఉంటే సరిపోతుంది. ఇతర ఆధారాలు అక్కరలేదు. రికార్డు లేకపోతే శిస్తు రసీదులు,ఈ క్రాప్ట్ నమోదు పరిశీలనలోకి తీసుకోవచ్చు.

# రూ.25లక్షల ఉచిత వైద్యం

>> ప్రతిపాదనలను ఆమోదించింది. ఈ మేరకు వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏటా రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్న పేద వర్గాలకు (బీపీఎల్) చెందిన కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ మోడ్‌లో అంతకంటే ఎక్కువ అవసరమైతే రూ.25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఏపీఎల్ కుటుంబాలు (ఈహెచ్‌ఎస్,వర్కింగ్ జర్నలిస్టు స్కీం మినహా) రూ.2.50 లక్షల వరకు భీమా వర్తిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు భీమా కంపెనీలకు సెప్టెంబరు 9న ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. టెండరు నిబంధనల్లో మార్పులతో తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాష్ట్రంలో ఈహెచ్ ఎస్,వర్కింగ్ జర్నలిస్ట్ స్కీం మినహా మిగిలిన అన్ని కుటుంబాలు యూనివర్సల్ హెల్త్ పాలసీ పరిధి లోకి వస్తాయి. పీఎం జేవై,ఎన్టీఆర్ వైద్యసేవ లబ్దిదారుల కుటుంబాల్లోని సభ్యులు ఈ పథకం పొందడానికి అర్హులు. ఏడాది పొడవునా ఆస్పత్రుల నమోదుకు ధరఖాస్తులు స్వీకరిస్తారు. ఏడాదికి రెండుసార్లు జాబితాలో నమోదు ప్రక్రియ జరుగుతుంది.భీమా కంపెనీలు పన్నులు మినహాయించి ప్రీమియం ధర చెల్లించవచ్చు క్లైయిమ్ రేషియో 120 శాతం దాటితే ప్రీమియం మించిన అదనపు ఖర్చులో 50 శాతం ట్రస్ట్ 50 శాతం భీమా కంపెనీ భరిస్తాయి.ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యేకంగా కేటాయించిన 521 వ్యాధులకు సంబంధించిన సేవలకు మొదట భీమా కంపెనీ భరిస్తుంది. బిల్లులు పరిశీలించి ట్రస్ట్ సొమ్ము చెల్లిస్తుంది.రాష్ట్ర జిల్లా,ఆస్పత్రుల స్థాయిలో ప్రస్తుతం సేవలందిస్తున్న వైద్య మిత్రులు,ట్రస్ట్‌లో పనిచేస్తున్న పొరుగు సేవల ఒప్పంద సిబ్బందిని అవసరాల మేరకు భీమా కంపెనీ కొనసాగించాల్సి ఉంటుంది.

# నేటి నుంచి మంత్రి లోకేష్ విదేశీ పర్యటన

**విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నేటి నుండి ఐదు రోజులపాటు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 5రోజుల పాటు అమెరికా, కెనడాల్లో పర్యటించ ను న్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పర్యటన సాగనుం దని అధికార వర్గాలు వెల్లడించాయి.

# వైకుంఠద్వార దర్శనాలు సామాన్య భక్తులకే ప్రాధాన్యత

## - ఆ పదిరోజులు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు :టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు అధికసమయం సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఇ డిప్ ద్వారా 1.76లక్షల సర్వ దర్శనం టోకెన్లు జారీ చేశామన్నారు. ఈ టోకెన్లు కలిగి ఉన్న వారిని మాత్రమే ఆ మూడు రోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా వైకుంఠమ్ 2 నుండి సర్వదర్శనంలో అనుమతిస్తామన్నారు. వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేశామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, వెంకటయ్య, ఉద్యానవన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, డిఎఫ్ఒ,ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, వింగ్ విఎస్ఒ ఎస్టీవి రామ్‌కుమార్, పిఆర్ఒ నీలిమ తదితరులతో కలసి డిసెంబర్ 30నుండి జనవరి 8వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలుపై ఇఒ సింఘాల్ వివరించారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశిన ఉదయం స్వర్ణరథం, 31న ద్వాదశిన చక్రతీర్థం జరుగుతాయన్నారు. ఆ పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు 182 గంటలు దర్శన సమయంలో 164 గంటలు సామాన్యభక్తులకు కేటాయించామన్నారు..తొలిమూడురోజులు ఎస్ఇడి టిక్కెట్లు, శ్రీవాణి టిక్కెట్లు రద్దుచేశారు. అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక దర్శనాలు పదిరోజులునిలుపుదలచేశారు. అలాగే తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే ఎస్ఎస్‌డి టోకెన్లు కూడా నిలుపుదలచేశారు.

తిరుపతి, తిరుమల, చంద్రగిరి, రేణిగుంట వాసులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో 10వతేదీ ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తామన్నారు. భక్తులు సంయ మనం పాటించి వైకుంఠద్వార దర్శనాలను ప్రశాంతంగా చేసుకోవాలని ఇఒ సింఘాల్ కోరారు.

# పరకామణి, కల్తీనెయ్యికేసుల్లో విచారణ పేరుతో బెదరించే ప్రయత్నం

## - గిఫ్ట్‌డీడ్ అని రవికుమార్ చెబుతున్నా అబద్ధాలు ప్రచారం : టిటిడి మాజీ చైర్మన్ భూమన



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విషయం, కల్తీనెయ్యికేసుల్లో న్యాయస్థానాల ఆదేశాలతో కొందరు పోలీసు అధికారులు విచారణ పేరుతో బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని, ఫోన్‌లోనే విచారణ చేయడం ఎంతవరకు సమ్మతమని మాజీ టిటిడి ఛైర్మన్, వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. పరకామణిలో జరిగిన చోరీ ఘటన తరువాత రవికుమార్ ఆస్తులను భగవంతునిపై విశ్వాసంతో గిఫ్ట్‌డీడ్ క్రింద దేవునికి రాసిస్తే దాన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రవికుమార్ నుండి చిన్నపాటి టీ తాగినట్లు రుజువుచేసినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని భూమన సవాల్ విసిరారు. కల్తీనెయ్యిపై సుప్రీంకోర్టులో, పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణలు జరుగుతున్న సమయంలో శుక్రవారం తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి పలు అంశాలు వెల్లడించారు. పరకామణి కేసులో విచారణ జరగడంపట్ల న్యాయస్థానాలపై గౌరవం ఉన్న వ్యక్తిగా తన ఆవేదన చెబుతున్నానన్నారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు సిఐడి ,ఏసిబి విచారణ చేయడం నిజమన్నారు.అయితే న్యాయస్థానం సూచించిన మేరకు విచారణ జరగలేదని ఆయన తెలిపారు. ఆధారాలు ఉన్నాయని అంటున్న వారిని ఎందుకు విచారణకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. ఆధారాలు ఉన్నాయని చెబుతున్న వారిని న్యాయస్థానం విచారణ చేయాలని కోరారు. ఎవరైతే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారో వారినే సిబిఐ అధికారులు విచారణకు పిలిచారని ,అందుకే ఈ విచారణ వక్రమార్గంలో జరిగిందని విమర్శించారు. విచారణ జరిగిన సమయంలో ఏం జరిగిందనే వివరాలు రాబడితే రహస్యంగా ఉంచాలిగానీ మరుసటిరోజే రాయిస్తున్నారని మండిపడ్డారు.

# జగన్, వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?: మంత్రి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్...వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?,గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా !అని మంత్రి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సిఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,డైట్ బిల్లులు తామే చెల్లించాలన్నారు. భోజనం,యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి,చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులకు చులకన చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది. రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75వేలు అయితే దొంగతనం చేయవచ్చా?' అని సంధ్యారాణి నిలదీశారు.

# కొత్త వైద్య కళాశాల్లో పిజి కోర్సుల ఫీజులు ఖరారు : మంత్రి సత్యకుమార్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:**కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ ఏడాది జరగనున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్(పిజి) ప్రవేశాలకు ఫీజులను రాష్ట్రప్రభుత్వం నిర్ధారించిందని వైద్య,ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9 లక్షలు, ఎన్ఆర్ఐ సీట్లకు రూ.29 లక్షలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 ఏడాదిలో ఐదు కొత్త ప్రభుత్వ వైద్యకళాశాలల్లో నాలుగు కోర్సుల్లో 60 పిజి ప్రవేశాలకు భారత వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతి ఇచ్చిందని తెలిపారు. రాజమండ్రి, నంద్యాల కళాశాలల్లో 16, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల్లో 12, ఏలూరు కళాశాలలో 4 పిజి చొప్పున పిజి ప్రవేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## జనవరి ఆఖరుకు బయోగ్యాస్ ప్లాంట్ పూర్తి

### - ఐఒసిఎల్ ప్రతినిధులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని డంపింగ్‌యార్డు వద్ద ఐఒసిఎల్ సంస్థ ఏర్పాటుచేస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులు జనవరిఆఖరుకుపూర్తిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన సహకారం అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే ఘనవ్యర్థాలను తొలగించడంపై కూడా సంబంధిత అధికారులతో చర్చించారు. శుక్రవారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిథిగృహంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి, ఘనవ్యర్థాల నిర్వహణపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి టిటిడి సిఇ సత్యనారాయణ, ఈఈ వాటర్‌వర్క్స్ సుధాకర్, , ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఐఒసిఎల్ ఇడి పీయూష్‌మిట్టల్(వర్చువల్), ఇంజనీరింగ్ సిజిఎం ఎలమరన్, సిఎస్ఆర్ డిజిఎం కైలాశ్‌కాంత్,డివిజనల్ హెడ్ జయంత్‌కుమార్, ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జి స్వరూప్ తదితరులతో సమీక్షించారు.తిరుమలలో అన్నప్రసాదాలు తయారీకి వెంగమాంబ భవనంలోని వంటశాలకు బయోగ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. టిటిడి రవాణ విభాగం సమన్వయంతో ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐఒసిఎల్ చేపట్టే బర్నర్ సవరణచేసే పనులకు అయ్యే ఖర్చును టిటిడి వెచ్చించేందుకు ఆయన అంగీకారం తెలిపారు.

## తిరుమల శిలాతోరణం వద్ద డ్రోన్ కెమెరా కలకలం

### - ప్రవాసభారతీయులుగా గుర్తించిన విజిలెన్స్

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో నిషేధిత వస్తువులు గానీ, నిషేధిత షూటింగ్‌లు గానీ జరపరాదు, అందుకు డ్రోన్‌కెమెరాలు కూడా ఎగురవేయకూడదు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఇద్దరు ఇస్కాన్ భక్తులు,ప్రవాస భారతీయులు సులక్షణదాస్, అర్జున్‌దాస్‌లు ఏకంగా డ్రోన్‌కెమెరాలను సంచుల్లో పెట్టుకుని శుక్రవారం ఉదయం తిరుమలకు చేరారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో బ్యాగ్‌లు తనిఖీ చేసుకోకుండా వాహనంలో తిరుమలపైకి రావడంతో శిలాతోరణం పరిసర ప్రాంతాలు చిత్రీకరించారు. స్థానిక భక్తులు గమనించి విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఏవిఎస్ఒ, తిరుమల 2టౌన్ పోలీసులు అక్కడకు చేరుకుని డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా ఇద్దరూ ప్రవాసభారతీయులు కావడం,పైగా తిరుమల సుందరీకరణ చిత్రీకరించడం నిషేధం అమలులో ఉన్న సమయంలో ఇలా చిత్రీకరణపై టిటిడి తీవ్రంగా చర్యలకు ఉపక్రమిస్తోంది. తిరుమల 2టౌన్ పోలీసులు డ్రోన్‌కెమెరాను పరిశీలించారు. తిరుమల పరిసరాలు, శిలాతోరణం సందర్శనీయ ప్రాంతాలు చిత్రీకరించడం పెద్ద వివాదంగా మారింది.

## రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి: ప్రముఖులు

## అక్కగార్ల ఆశీస్సులతో కనుమదారిలో సురక్షిత ప్రయాణం : టిటిడి రవాణా విభాగం



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవారిఆలయంలోనికి ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తెలంగాణ ఎమ్మెల్యేమైనంపల్లి రోహిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆంధ్ర సరిహద్దు తమిళనాడులో మూడు ఏనుగులు మృతి

**కుప్పం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర సరిహద్దుల్లోని తమిళనాడు వేలూరు జిల్లాలో ఓ ప్రైవేట్ అటవీ ప్రాంతంలో మూడు ఏనుగులుమృతి చెందిఉండడాన్ని అక్కడి అటవీ అధికారులు గుర్తించిన సంఘటన వెలుగు చూసింది. ఏనుగుల కబేళాలుసంఘటనా స్థలిలో పడి ఉన్నట్లు గుర్తించారు. స ంఘటనపై తమిళనాడు అటవీశాఖ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ రాకేష్‌కుమార్ వేలూరు జిల్లా అటవీ అధికారికి నివేదికఅందించారు. సంఘటనా స్థలినుంచి అటవీ శాఖ ఉన్నతాధికారులు, అటవీ వెటర్నరీ అధికారులు ఫోరెన్సిక్ శాంపుల్లనుసేకరించారు. ఈ సంఘటన భైమల ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. సంఘటనా స్థలం తమిళనాడు వేలూరు సమీపంలోని కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండడంతో పాటు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కౌ ండిన్య వైల్డ్‌లైఫ్ శాంక్చురీకి దగ్గరగా ఉ ంది. ఈసంఘటన విషయం తెలుసుకున్న ఆంధ్ర రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ తమిళనాడు అటవీ అధికారులకు సహకారం అందించాలని అనంతపురం సిసిఎఫ్‌కు సూచించగా అనంతపురం సిసిఎఫ్ చిత్తూరు డివిజన్‌కుచెందిన పదిమంది అటవీ అధికారులతో ఓ బృందాని ్న నియమించారు.

# ఇంధన పరిరక్షణపై 14నుండి తొమ్మిది జిల్లాల్లో విద్యార్థులకు పోటీలు

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన పరిరక్షణ ఆవశ్యకత అంశంపై ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని తొమ్మిదిజిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల 9,10 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటితెలిపారు. శుక్రవారం ఆయన ఇంధన పరిరక్షణ ఆవశ్యకతపై కొన్ని వివరాలు తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, కడప,అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి,కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,10తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వతేదీ ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు,కరపత్రాల పంపిణీ,14,15తేదీల్లో తిరుపతిలో సైన్స్‌ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు జరుగుతుందన్నారు. 16వతేదీ పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్,వక్తృత్వపోటీలు ఉంటాయన్నారు. 17వతేదీ ఆధునికసాంకేతికతతో స్మార్ట్ వీధిదీపాల నిర్వహణ, నీటిసరఫరా వ్యవస్థ అంశాలపై అవగాహన కల్పించేదుకు కళాశాలల విద్యార్థులకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా తొలుత సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో డివిజనల్,సర్కిల్ స్థాయిల్లో నిర్వహించే క్విజ్, వక్తృత్వపు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు 16వతేదీ తిరుపతి నుండి ఆన్‌లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 9,10తరగతులు చదువుతున్న విద్యార్థులు తమ పేరు, చిరునామా,మొబైల్ నంబర్,ఈమెయిల్ తదితర వివరాలను వాట్సాప్ నంబర్లు 8712480430కు 10వతేదీ సాయంత్రం 5గంటలలోపు ,సృజనాత్మకత ఆలోచనలతో తెలుగు,ఆంగ్ల భాషల్లో 2నిమిసాల నిడివితో వీడియోస్‌ను 8712480431కు డిసెంబర్ 16వతేదీ సాయంత్రం 5గంటల లోపు పంపించాలన్నారు.

# 23,29తో బాటు ఆ పదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమలలో పదిరోజులు డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే అనేక పర్వదినాల నేపథ్యంలో విఐపి బ్రేక్ దర్శనాల రద్దుచేయడం జరిగిందని పేర్కొంది. డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం .29వతేదీ వైకుంఠ ఏకాదశికి ముందురోజు,ఆ తరువాత పదిరోజులు జనవరి 25న రథసప్తమి కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయించి విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడం జరిగిందని తెలిపారు. భక్తులు ఈ సూచనలు పాటించి టిటిడికి సహకరించాలని కోరారు. ప్రకటిం చిన రోజుల ముందురోజుల్లో సిఫా ర్సు లేఖలు స్వీకరించబడవని తెలిపింది.


**pnb Housing Finance Limited** Ghar Ki Baat

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

B.O: విజయవాడ: #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యువెల్లర్స్ పైన, ఎం.జి రోడ్, విజయవాడ-520010.

[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనతా యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/కోర్టుకేసులు ఏవైనా ఉంటే (K) |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| HOU/VJWD/0321/873907 [illegible] B.O: విజయవాడ | రూ. 1755173.74 & 13.11.2024 | భౌతికంగా స్వాధీనం | అసెస్‌మెంట్ నం.95, ఇ.నం.1-163, RS నం.67/1, [illegible], విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా-521211 | రూ. 1322000 | రూ. 132200 | 23.12.2025 | రూ. 10,000 | 15.12.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 24.12.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |
| HOU/VJWD/1017/444986 [illegible]/SVK పెయింట్స్, B.O: విజయవాడ | రూ. 2844797.9 & 16.09.2019 | భౌతికంగా స్వాధీనం | ఫ్లాట్ నం.3, [illegible], కృష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా-521101 | రూ. 1090000 | రూ. 109000 | 23.12.2025 | రూ. 10,000 | 15.12.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 24.12.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |
| HOU/VJWD/1019/748567 [illegible] ఎలక్ట్రికల్ వర్క్స్, B.O: విజయవాడ | రూ. 2826382.5 & 08.04.2021 | భౌతికంగా స్వాధీనం | ఫ్లాట్ నం.411, 4వ అంతస్తు, [illegible], కృష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా-521456 | రూ. 1818000 | రూ. 181800 | 23.12.2025 | రూ. 10,000 | 15.12.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 24.12.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |
| NHL/VJWD/0516/284656 NHL/VJWD/0118/483698 & NHL/VJWD/0317/362473 [illegible] B.O: విజయవాడ | రూ. 7061085 & 15.10.2024 | భౌతికంగా స్వాధీనం | ఇ.నం.26-3, RS నం.404/4, [illegible] నగర్, [illegible] గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, 520012, ఇండియా | రూ. 9,746,000 | రూ. 974600 | 23.12.2025 | రూ. 20,000 | 15.12.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 24.12.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |

[illegible] 7428193765/99485 62888/8050298521/9392320800, టోల్ ఫ్రీ నం.1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com [illegible]

ప్రదేశము: విజయవాడ, తేది: 06.12.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Tender Notice No.29/2025-26/CE/SE(Works- III)/EE-VB/GVMC, Dt:03.12.2025(Item 01 to 02)

No. of Works : 02 Nos (Two),
Value of Works (ECV) : Rs.6,61,93,147/-
Downloading Starting Date : 05.12.2025 @ 10.00 P.M.,
Date of Opening Tenders : 20.12.2025 @ 02.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in
O/o the Chief Engineer, GVMC. Sd/- Commissioner, GVMC



తెలంగాణ ప్రభుత్వం
**అటవీ శాఖ - ములుగు జిల్లా**
పత్రికా ప్రకటన

ఆర్.సి.నం. 2328/2025/యస్ 5, తేది: 04.12.2025

ఈ కార్యాలయము పత్రికా ప్రకటన తేది: 22.11.2025నకు కొనసాగింపుగా ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా అటవీ మండలాధికారి, ములుగు, తాడ్వాయి మరియు ఏటూరు నాగారం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ అక్రమ కలప మరియు ఇసుక రవాణా చేయుచూ పట్టుబడి ప్రభుత్వపరము చేయబడిన (29) వాహనములు, తేది: 18.12.2025 రోజున అవి ఉన్న యదాస్థితిలో టెండరు ద్వారా వేలము వేయబడుచున్నవి. వేలమునకు సంబంధించిన నియమ నిబంధనలను టెండరు 2328/2025/S5, తేది: 22.11.2025లో పొందు పరుచబడినది. టెండరు దరఖాస్తు ఫారములను జిల్లా అటవీ అధికారి కార్యాలయము, ములుగు యందు కార్యాలయ పని వేళలలో పొందగలరు. కావున వేలములో పాల్గొనదలచిన వారు తేది: 17.12.2025 సా.05.00 గం.లలోపు టెండర్లను జిల్లా అటవీ అధికారి, ములుగు వారి కార్యాలయములోని టెండరు డబ్బాలో వేయగలరు. అట్టి టెండర్లను తేది: 18.12.2025 రోజు ఉ.11.00 గం.లకు తెరువబడును. సం/- జిల్లా అటవీ అధికారి, ములుగు జిల్లా

DIPR.No.11750-PP/CL/Advt/1/2025-26, తేది: 05.12.2025



**బహిరంగ ప్రకటన**

**కేంద్రీయ విద్యాలయ సంగటన్ (KVS) మరియు నవోదయ విద్యాలయ సమితి (NVS)లలో వివిధ బోధన మరియు బోధనేతర పోస్టుల నియామకం**

కేంద్రీయ విద్యాలయ సంగటన్ (KVS) మరియు నవోదయ విద్యాలయ సమితి (NVS)లలో వివిధ బోధన మరియు బోధనేతర పోస్టుల నియామకం కోసం రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ 01/2025 ప్రకారం, దరఖాస్తుదారులు రెండు విభాగాలలో ఒకేసారి ఈ పోస్టు(ల) కోసం ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి వీలుగా KVS మరియు NVSలు అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, PGT (హిందీ, ఇంగ్లీష్, వాణిజ్యం), TGT (హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ / ఫిజికల్ & హెల్త్ ఎడ్యుకేషన్) మరియు జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ పోస్టులకు అర్హతలను ఒకే విధంగా రూపొందించాయని దరఖాస్తుదారులకు తెలియజేస్తున్నాము. KVS లేదా NVSలో ఈ పోస్టుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించగల దరఖాస్తుదారులకు, KVS లేదా NVS కోసం ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్‌లో అవకాశం ఇవ్వబడుతుంది (సందర్భాన్ని బట్టి). వివరాల కోసం అభ్యర్థులు CBSE, KVS & NVS వెబ్‌సైట్‌లలో సవరణ - 2 చూడవచ్చును.

ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు చివరి తేదీని డిసెంబర్ 11, 2025 (రాత్రి 11.59) వరకు పొడిగించబడింది. మరిన్ని అప్‌డేట్స్ కోసం అభ్యర్థులు CBSE, KVS & NVS వెబ్‌సైట్‌లను సందర్శించాలని సూచించారు.

CBC 21107/12/0010/2526 డైరెక్టర్ (CTET), CBSE



**F.No. 35 - 4 / 2025 - TS III**
**భారత ప్రభుత్వం**
**విద్యా మంత్రిత్వ శాఖ**
**ఉన్నత విద్యా శాఖ**

**సవరణ**

విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ ఆగస్టు 25, 2025న జాతీయ మరియు ప్రాంతీయ దినపత్రికలలో ప్రచురించబడిన F.No.35-4/2025-TS.III ప్రకటన ద్వారా, అలహాబాద్ (ఉత్తరప్రదేశ్)లోని మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MNNIT)లో రాబోయే ఖాళీ డైరెక్టర్ పదవిని భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానించింది. ప్రచురించబడిన మరియు వివరణాత్మక ప్రకటన విద్యా మంత్రిత్వ శాఖ, NITSER యొక్క కౌన్సిల్ మరియు అలహాబాద్‌లోని MNNIT వెబ్‌సైట్‌లలో కూడా అందుబాటులో ఉన్నాయి.

2. ఆగస్టు 25, 2025 నాటి వివరణాత్మక ప్రకటనలో పేర్కొన్న అర్హత ప్రమాణాలలో ఒకటి:

"అభ్యర్థి బోధన / పరిశ్రమ / పరిశోధనలో 15 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, అందులో 10 సంవత్సరాలు ప్రఖ్యాత విద్యా సంస్థలో ప్రొఫెసర్ లేదా అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉండాలి. పరిశ్రమ, పరిశోధన సంస్థలు."

3. పైన పేర్కొన్న ప్రమాణం ఈ క్రింది విధంగా సవరించడం జరిగింది:

"అభ్యర్థి బోధన / పరిశ్రమ / పరిశోధనలో 15 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, అందులో 07 సంవత్సరాలు ప్రఖ్యాత విద్యా సంస్థలో ప్రొఫెసర్ లేదా అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉండాలి. పరిశ్రమ, పరిశోధన సంస్థలు."

4. ఈ పోస్ట్ కు అవసరమైన అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు 25 ఆగస్టు, 2025 నాటి ప్రకటనలో ప్రచురించబడ్డాయి. అవి మార్పు లేకుండా ఉన్నాయి. ఈ ప్రకటనకు ప్రతిస్పందనగా ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. అర్హత / ఆసక్తి ఉన్న వ్యక్తులు ఈ సవరణ ప్రచురించబడిన తేదీ నుండి ఒక నెలలోపు www.nitcouncil.org.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

CBC 21306/12/0007/2526



కార్మిక రాజ్య భీమా సంస్థ
(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
कर्मचारी राज्य बीमा निगम
(श्रम एवं रोजगार मंत्रालय, भारत सरकार)
Employees' State Insurance Corporation
(Ministry of Labour & Employment, Govt. of India)
E.S.I.C.

ప్రాంతీయ కార్యాలయం/क्षेत्रीय कार्यालय /Regional Office
ఈ ఎస్ ఐ రోడ్డు, గుణదల, విజయవాడ – 520 004
ईएसआइ रोड, गुणदला, विजयवाड़ा–520 004
ESI Road, Gunadala, Vijayawada-520 004
Telephone: 0866-2453498
e-mail : rd-andhrapradesh@esic.gov.in

**యజమానులు మరియు ఉద్యోగుల నమోదును ప్రోత్సహించే పథకం (SPREE 2025)**

ESIC స్ప్రీ పథకాన్ని పొందేందుకు చివరి అవకాశం

చివరి తేదీ:31st December, 2025

ఆలస్యం లేకుండా నమోదు చేసుకోండి

**ఆంధ్రప్రదేశ్ లోని అందరు యజమానులకు తక్షణ గమనిక:**

యజమానులు మరియు ఉద్యోగుల నమోదును ప్రోత్సహించడానికి SPREE పథకం-2025 ఇప్పటికే అమలులో ఉందని మరియు త్వరలో ముగియబోతుందని కార్మిక రాజ్య బీమా సంస్థ (ESIC) అన్ని కవర్ చేయబడిన మరియు కవర్ చేయదగిన యజమానులకు అత్యవసరంగా తెలియజేయడమైనది.

**తక్షణ నమోదు ఎందుకు ముఖ్యమైనది**

- 31.12.2025 తర్వాత ఈ ఉపశమనం అందుబాటులో ఉండదు
- యజమాని ప్రకటించిన తేదీ నుండి రిజిస్ట్రేషన్ చెల్లుతుంది
- మునుపటి కాలాలకు తనిఖీలు ఉండవు
- ఇబ్బంది లేని స్వీయ నమోదు
- ఉద్యోగులకు సమగ్ర సామాజిక భద్రతా ప్రయోజనాలు

**ఎవరు నమోదు చేసుకోవచ్చు**

- ESI చట్టం కింద ఇంకా నమోదు కాని 10 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉన్న యజమానులు
- ESI చట్టం కింద అర్హత కలిగిన ఉద్యోగులందరినీ నమోదు చేసుకోని యజమానులు

**ఎలా నమోదు చేసుకోవాలి**

యజమానులు తమ యూనిట్ మరియు ఉద్యోగులను ESIC పోర్టల్ www.esic.gov.in,
శ్రమ్ సువిధ పోర్టల్: https://registration.shramsuvidha.gov.in/, MCA పోర్టల్: www.mca.gov.in లలో నమోదు చేసుకోవచ్చు

దయచేసి ఇప్పుడే చర్య తీసుకోండి - గడువు వరకు వేచి ఉండకండి

6 -12 pg4FF 4_6 -12 pg4FF.qxd 06/Dec/25 12:04 AM Page 1



వార్త

జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ, జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-మార్షల్

# 'ఇండిగో' పరీక్ష!

దేశీయ విమానసర్వీసుల్లో నెలకొన్న అంతరాయం దేశవ్యాప్తంగా విమాన ప్రయాణీకులకు తీరని ఇక్కట్లు తెచ్చిపెట్టాయి. చౌకధరల విమానయానసంస్థగా పేరున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ సంస్థ నడుపుతున్న ఇండిగో విమానసర్వీసులకు తీవ్రస్థాయిలో అంతరాయం కలిగింది. అంతేకాకుండా నాలుగురోజులుగా వందలాది విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణీకులు ఎయిర్‌పోర్టుల్లోనే పడిగాపులు పడి వేచి ఉంటున్నా సమస్యకు పరిష్కారం లభించడంలేదు. ఎసిక్లాస్ ధరలతో విమానయానం చేయవచ్చని తలపోసిన ఎన్డీయే సర్కారు దేశంలోకి అనేక సంస్థలను ప్రోత్సహించింది. మరికొన్ని అయితే దేశీయ సంస్థలతో జతకట్టి మరీవచ్చాయి. మొత్తం చెక్ ఇన్ అయిన తర్వాత విమాన సర్వీసులు రద్దుచేస్తున్నట్లు ప్రకటించడం అసహనం పెంచింది. సిబ్బంది కొరత, పైలట్లకు శిక్షణపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డిజిసిఎ విధించిన ఆంక్షలు వంటివి ఇండిగో సర్వీసులకు అడ్డంకులు తెచ్చిపెట్టాయని కంపెనీ వాదిస్తోంది. గడచిన నెలలోనే ఈసంస్థకు చెందిన మొత్తం 1232 విమాన సర్వీసులు రద్దయ్యాయి. వివిధ విమానాశ్రయాల్లోని పార్కింగ్ ప్రాంతాలను కూడా ఇండిగో విమానాలు ఆక్రమించుకోవడంతో ఇతర ఎయిర్‌లైన్స్‌కు సైతంవిపరీత జాప్యం కలిగింది. పైలట్లకు విశ్రాంతి, విధుల్లో నిబంధనల నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకూ మినహాయింపు ఇవ్వాలంటూ ప్రభుత్వం కోరింది. ఈలోపు సిబ్బంది కొరత, శిక్షణ పొందిన పైలట్లు రావడంలో జాప్యం వంటివి ఇండిగోకు తీరని నష్టాలు తెచ్చిపెట్టింది. ప్రణాళికా లోపాలవల్ల తగినంతమంది సిబ్బందిని రాబట్టుకోలేకపోయింది. దీనికితోడు ఇటీవల తరచూ జరుగుతున్న సాంకేతిక లోపాలు, విమాన ప్రమాదాలు, అత్యవసర ల్యాండింగ్ సంఘటనలతో డిజిసిఎ విమానయాన సంస్థలకు ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీచేసింది. ఒక్క దేశీయ సర్వీసుల్లోనే ఇలా జాప్యం, లేదా రద్దుచేయడం వంటివి సంభవించడం వ్యూహాత్మకంగానే జరిగాయని ప్రయాణీకులు ఆక్రోశిస్తున్నారు. అంతర్జాతీయ సర్వీసుల్లో ఆదాయం ఎక్కువగా ఉంటున్నందున ఆ సర్వీసులను మినహాయించి కేవలం దేశీయ సర్వీసులపైనే విధించడం కంపెనీ వ్యూహాత్మక చర్యలేనన్న ప్రయాణీకుల ఆరోపణలకు ఇండిగో జవాబుదారీ కాలేకపోయింది. రానురాను ఇండిగో సర్వీసుల సమస్య ప్రస్తుత శీతాకాల సమావేశాలను కూడా కుదిపేసేస్థాయికి చేరింది. హోంమంత్రి, పౌరవిమానయాన మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షించినా పరిస్థితిలో మార్పులు రాలేదు. గడచిన నాలుగు రోజుల్లోనే 550కిపైగా విమానసర్వీసులు అప్రకటితంగా రద్దుచేయడంపై ప్రజాప్రతినిధులు సైతం జవాబుదారీ కావాల్సి వస్తోంది. పౌరవిమానయాన చరిత్రలో ఇంతభారీ ఎత్తున విమానసర్వీసులు రద్దుకావడం ఇదేప్రథమం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్)నుంచి ఉపశమనం కావాలని మొదటినుంచి ఇండిగో పట్టుబడుతోంది. పైలట్లకు విశ్రాంతి సమయం 36నుంచి 48 గంటలకు పెంచింది. ఇప్పుడు ఈ వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణిస్తున్నట్లు డిజిసిఎ ప్రకటించింది. అయితే ఎఫ్‌డిటిఎల్ ప్రకారం వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణించడానికిలేదు. వీక్లీరెస్ట్‌పీరియడ్, సెలవులు వేరువేరుగా చూస్తారు. పైలట్ల అలసట సమస్య పరిష్కారానికే డిజిసిఎ ఈ కఠిన నిబంధనలు తెచ్చింది. అలాగే పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్ట్‌లు పనిచేయకూడదన్న నిబంధనను ప్రస్తుతం పక్కన పెట్టింది. ప్రతి పక్షం రోజులకు ఒక పర్యాయం నిబంధనలు సమీక్షించే డిజిసిఎ కొంతమేర దిగివచ్చినా పరిస్థితుల్లో మార్పురాలేదు. దేశీయ సర్వీసుల్లో గిట్టుబాటు కావడం లేదన్న సాకుతో సర్వీసులు, నిబంధనల పేరిట వందలాది సర్వీసులు రద్దుచేసారని ప్రయాణీకులు చెపుతున్నారు. ఇండిగో ప్రభావం ఇప్పుడు దేశంలోని మెట్రోనగరాల సర్వీసులపై పడింది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, అహ్మదాబాద్, లక్నో, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రయాణీకులకు తీవ్ర అసహనం రేకెత్తిస్తోందనే చెప్పాలి. రౌండ్‌ట్రిప్ టికెట్ ధరలు కూడా ఒక్కసారిగా పెరిగిపోయాయి. రూ.20 వేలనుంచి ఏకంగా రౌండ్‌ట్రిప్ ఏకంగా రూ.92 వేలవరకూ ఉంది. ఇండిగో వెబ్‌సైట్‌నుపరిశీలిస్తే సుమారు 2200 సర్వీసులవరకూ నడుపుతోంది. దిగ్గజ సంస్థ ఎయిరిండియా కంటే రెండురెట్లు ఎక్కువే. ఈ కంపెనీకి సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొత్తరోస్టర్‌నియమాలు వంటి వాటితో సతమతమవుతోంది. ఇండిగో పరిస్థితి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో విపక్షాలకు పెద్ద అస్త్రం లభించినట్లయింది. ప్రభుత్వరంగ గుత్తాధిపత్యమే కారణమంటూ విపక్షనేతలు అస్త్రాలుసంధిస్తున్నారు. విమానయాన సంస్థల్లో కేవలం ఒక్క ఇండిగోకు మాత్రమే ఈ సమస్య ఎందుకు వచ్చింది. నిన్నమొన్నటివరకూ విండోస్ బ్రేక్‌డౌన్ కారణంగా ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో సర్వీసులు స్తంభించిపోయాయి. ఈ సమస్య నుంచి గట్టెకుతున్న తరుణంలో కేవలం ఒక్క ఇండిగోలోనే వందలాది సర్వీసులు నిలిచిపోవడం దేశంలోని 50శాతానికిపైగా ప్రయాణీకులకు అపారనష్టం కలిగించిందనడంలో సందేహం లేదు. ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలే ఇందుకు కారణమా? విమానసంస్థల మధ్య నెలకొన్న పోటీ, గుత్తాధి పత్యమే కారణమా? లేక ఏదైనా కుట్రకోణం ఉందా? లేక సిబ్బంది కొరత ఆ సంస్థను పట్టిపీడిస్తోందా అన్నఅంశాలపై ఇప్పటికీ స్పష్టతరాలేదు. ఆలస్య మైనా ప్రభుత్వం స్పందించి ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించడం కొంత ఊరటనిచ్చే అంశం. అలాగే పూర్తిస్థాయిలో కంట్రోల్ రూమ్‌ను కూడా ప్రారంభించి తక్షణ పరిష్కారానికి పూనుకోవడంద్వారా విమర్శల నుంచి తప్పించుకోగలిగిందని భావించవచ్చు.

గొప్ప పనులు చేయాలంటే
కావలిసింది శక్తి కాదు,
ఓపిక, ఆత్మవిశ్వాసం.



ఐ.జాన్సన్

ఎక్కువ మంది విమర్శిస్తారు,
కొద్ది మంది ప్రశంసిస్తారు,
బహుకొద్ది మంది
ప్రోత్సహిస్తారు.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### దేశం పట్ల ఐక్యత ఉండాలి

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో పద్మభూషణ్ శ్రీపతిపండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేయకూడదనే కొందరి నిరసనలు విస్మయం కలిగిస్తున్నాయి. బాలసుబ్రహ్మణ్యంప్రఖ్యాత గాయకుడిగా ఆయన కీర్తి విశ్వవిదితం. అలాంటి వ్యక్తివిగ్రహం ఏర్పాటు విషయంలో ప్రాంతీయ భావనలు రేకెత్తటం పట్ల అనేకులు ఆందోళనలో ఉన్నారు. బాలసుబ్రహ్మణ్యం గళం వినని తెలుగువాడు ఉండడు. తన గాత్రంతో ఎంతో మందిని ఆహ్లాదపరచి, స్వాంతన చేకూర్చినటువంటి వ్యక్తి మన బాలసుబ్రహ్మణ్యం. సంగీతానికి, కళలకు ప్రాంతీయత ఆపాదించటం ఆమోదించదగ్గ పరిణామం కాదు. తమిళనాడు రాజధాని చెన్నై మహానగరంలో ఒక వీధికి బాలసుబ్రహ్మణ్యం పేరు పెట్టి అక్కడి ప్రభుత్వం గౌరవించింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తెలుగువారు తెలంగాణా రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంత వ్యక్తి విగ్రహం ఏర్పాటును వ్యతిరేకించటం ఎంతో విచారకరం.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### మందుబాబుల ఆగడాలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యంప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ వున్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా, క్షేత్రస్థాయిలో ఎలాంటిఫలితం కనిపించడంలేదు. దీనికితోడు అధికారులతనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం. అది కేవలం ప్రకృతితో సంబంధంఉన్న విషయంకాదు, మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మన సమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి. అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవనప్రమాణాలు తగ్గిపోతున్నాయి. నిజమైన మార్పు ప్రజల సహకారంతోనే సాధ్యం అవుతుంది.

- కె.రామారావు, నల్గొండ

### ఎంత ఉపయోగమో అంత ప్రమాదకరం

దేశపురోభివృద్ధికి ఈ కృత్రిమమేథ ఎంతగానో తోడ్పడుతుందని మేధావులు, రాజకీయ నాయకులు స్పష్టంగా చెబుతున్నారు. ఇది నాణేనికి ఒక ప్రక్కమాత్రమే. ఈమేథను సైబర్ క్రిమినల్స్ మరింత ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్రజలను ఏలా మోసం చేసి వారిబ్యాంకుల్లో ఉన్న డబ్బును సులభంగా దొంగిలించాలో అనేక కొత్త పద్ధతులను కని పెడుతున్నారు. డిజిటల్ అరెస్టులు అనేవి లేవు. మొర్రో అని ప్రభుత్వాలు, పోలీసులు అన్ని మీడియాల ద్వారా ఎలుగెత్తి చాటుతున్నా బాగా చదువుకున్న ఆడవారు, మగవారు క్రిమినల్స్ ఉచ్చులో పడుతున్నారు. ఆడవారి ఫోటోలను సంపాదించి మార్ఫింగ్ చేసి అసభ్యంగా చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేసి భయపెట్టి డబ్బు గుంజు కొంటున్నారు. కృత్రిమ మేధ ఎంత ఉపయోగకరమో అంతకన్నా ఎక్కువ ప్రమాదకరం అనే వాస్తవాన్ని సాంకేతిక నిపుణులు కూడా తమ వ్యాసాలలో వ్యక్తం చేశారు.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల స్థాయిని బలోపేతంచేయడం సుస్థిరమైన గ్రామీణ ఆరోగ్యానికి మూలాధారం. దేశంలో సుమారు 70శాతం ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నప్పటికీ, అక్కడ నాణ్యమైన ఆరోగ్య సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. ఈకొరత కారణంగానే అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం వివిధకార్యక్రమాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిరంతరం ప్రయత్నిస్తోంది. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు గ్రామీణప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను మెరుగు పరచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాయి. నాణ్యమై సేవలకు చర్యలు అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మానవ వనరుల వినియోగం అవసరం

గత ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులి మీద పుట్రా లాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి. మానవ వనరుల వినియోగం సాధించాలి అంటే వారి జీవికకు ఉద్యోగం అవసరం. ఉపాధి కల్పనతో యువ వనరులను ఉపయోగించుకోవచ్చు.

-అవినాష్ భారత్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# పాలకుల నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**ముఖ్యంగా అదుపు తప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో ఆశించిన మేరకు శ్రద్ధచూపడం లేదు. చివరకు ప్రజాసమస్యలను కూలకషంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయడానికి చేయూతనిచ్చే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసనసభలు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా ధరల సమస్య చర్చకు చోటు దక్కడం లేదు. సమగ్ర చర్చల సంగతి దేవుడెరుగు. కనీసం ఇటీవల కాలంలో ప్రస్తావన కూడా రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింత ఉండకపోవచ్చు కానీ, కూలినాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయం గలవారిదే సమస్య అంతా.**

దామెర్ల సాయిబాబ

పాలక, ప్రతిపక్ష పార్టీల నేతలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతోనే కాలం గడుపుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారు. ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ధ్యేయంగా ప్రభుత్వంలోని నేతలు ఆలోచిస్తుంటే వేసిన భారాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్ష నేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకానీ సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేకపోతున్నారు. ఇటీవల కాలంలో అవీఇవి అని కాదు, అన్ని వస్తువుల ధరలు పెంచే కార్యక్రమం ఉధృతమైంది. గతప్రభుత్వాల కాలంలో పెంపు కార్యక్రమం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఉంది. గతంలో పాలకులు విద్యుత్, బస్సు చార్జీలు పెంచినప్పుడు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ఇది అన్యాయం, అక్రమం అంటూ నినదించి ప్రజలను సమీకరించి ఉద్యమానికి నడుంకట్టారు. కేంద్రప్రభుత్వ పరిధిలోని వస్తువుల ధరలు పెరిగినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ఆ ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. నాయకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించారు. పరిస్థితుల దృష్ట్యా మారిన కాలానికి అనుగుణంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం తదితర కారణాలతో ధరలు పెంచక తప్పడం లేదని ఆనాడు అధికారంలో ఉన్న పెద్దలు సెలవిచ్చారు. పెట్రోలు, డీజిల్ ధరలు ఇష్టానుసారంగా పెంచినప్పుడు ఇదే పరిస్థితి. అయితే ఆనాడు ప్రతిపక్షంలో ఉండి ఈ ధరలను ఉద్యమాలతో తీవ్రంగా వ్యతిరేకించిన పెద్దలే అధికారంలోకి రాగానే ధరలు పెంచని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని చిలకపలుకులు పలికారు. కేంద్రస్థాయిలో పరిస్థితి అలా ఉంచితే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎక్కడవీలైతే అక్కడ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం కోసం రిజిస్ట్రేషన్‌లతోపాటు భూముల విలువలు లాంటివి పెంచుతూ ఆదాయాన్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. విద్యుత్ రేట్లను పెంచేందుకు ప్రయత్నాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యుత్ కానీ, పెట్రోలు, డీజిల్, బస్సు చార్జీలు పెంచడం పరోక్షంగా అనేక రంగాలపై ప్రభావం చూపుతూ సామాన్యుడి జీవితాన్ని మరింత దుర్భరం చేస్తాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతున్న ధరలు ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నా నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ, దాదాపు జరగడంలేదనే చెప్పొచ్చు. అదేమంటే సంక్షేమం, అభివృద్ధి అంటారు. అందుకే ఉచిత పథకాలు ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. కొత్త కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారు. ఓట్ల కోసం, సీట్ల కోసం, అధికారం కోసం అడిగినవే కాదు అడగని వరాలు కూడా ఇస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిర్భాగ్యులకు చేయూత నివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. చేపలు ఉచితంగా పంపిణీ చేయడం కాదు చేపలు పట్టుకోవడం నేర్పించాలన్నట్లు జీవనోపాధికి ఉపయోగపడే పథకాలు, విద్య, శిక్షణలు అందివ్వాలి. ఆ కోణంలో మాటలు చెపుతున్నా చేతల్లో మాత్రం శూన్యమనే చెప్పచ్చు. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే పూటగడవని సామాన్యుడి సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా అదుపు తప్పిపోతున్న ధరలను


## ఒక్క మాట

నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో ఆశించిన మేరకు శ్రద్ధచూపడం లేదు. చివరకు ప్రజాసమస్యలను కూలకషంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయడానికి చేయూతనిచ్చే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసన సభలు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా ధరల సమస్య చర్చకు చోటు దక్కడం లేదు. సమగ్ర చర్చల సంగతి దేవుడెరుగు. కనీసం ఇటీవల కాలంలో ప్రస్తావన కూడా రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింతా ఉండకపోవచ్చు కానీ, కూలీనాలీచేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయం గలవారిదే సమస్య అంతా. ఇంటి పన్నులు పెంచుతున్నారు. అద్దెలు పెరిగిపోతున్నాయి. కరెంటు చార్జీలు అద్దెలో దాదాపు మూడోవంతు చేరుకున్నాయి. గ్యాస్ ధరనే తీసుకుందాం. ఓ పక్క గ్యాస్‌ను నిరుపేదలకు అందించాలని ఎంతో కొంత సబ్సిడీ ఇస్తూనే మరోకపక్క మధ్యతరగతి వారికి అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980 సంవత్సరంలో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలు ఉంటే ఎనభైఆరు నాటికి ఆరు రూపాయలు మాత్రమే పెరిగింది. ఆ తర్వాత అదుపులేకుండా పోయింది. నేడు తొమ్మిది వందలకు చేరుకున్నది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్‌లోకి చేరుకుంటుందో తెలియంది కాదు. ఒకపక్క గ్రామాలు సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కూడా కష్టమైంది. మరొకపక్క కిరోసిన్ అందుబాటులో లేకుండాపోతున్నది. కాల పరిస్థితులకు అనుగుణంగా మనుషులఅలవాట్లు కూడా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. ఒకటి, రెండు రోజులు భోజనం లేకుండా అయినా ఉండగలుగుతారు కానీ టీ, కాఫీ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో సామాన్యులు సైతం ఇరుక్కుపోయారు. పప్పుబెల్లాలే కాదు, ఉప్పు, మిరపకాయలు కూడా భగ్గున మండుతున్నాయి. పప్పుదినుసుల పరిస్థితి చెప్పక్కర్లేదు. అదీ, ఇదీ అనితేడా లేకుండా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. గత నెలలో ఉన్న ధర ఈనెలలో ఉండడం లేదు. ఇప్పుడు ఉన్నధర వచ్చే నెల ఉండదు. ఇలా ధరలను ఇష్టానుసారంగా పెంచుతూనే ఉన్నారు. అయితే ఒక్కడ ఒక విషయం గమనించాలి. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు మాత్రం ధరలు పాతాళ లోకంలో ఉంటున్నాయి. బియ్యం విషయం తీసుకున్నా ఇది స్పష్టమవుతుంది. ఉత్పత్తిదారుల నుండి, వినియోగదారుడి వద్దకు వచ్చేసరికి రెట్టింపు అయిపోతున్నాయి. పోని వ్యాపారస్తులైనా సంతోషంగా ఉన్నారంటే అదీలేదు. వెనుక రాజకీయ అండలు ఉన్నవారు తప్ప వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. ఉత్పత్తిదారునికి, వినియోగదారుడికి మధ్య వ్యత్యాసం నిత్యావసర వస్తువుల్లో దేనిని తీసుకున్నా దేశవ్యాప్తంగా వేలాది కోట్లలో తేడా ఉండవచ్చు. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరి జేబుల్లోకి చేరుతుంది? తదితర విషయాలన్నీ తెలియనివి కావు. ఇటీవల కూరగాయల పరిస్థితి మరీవిచిత్రంగా తయారైంది. చిల్లర సామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులు లేకుండానేమండిపోతున్నాయి. సామాన్యమైన చిక్కుడు, బెండ, బీర, లాంటివి కూడా కిలోవంద రూపాయలకుపైగా అమ్ముతున్నారు. ఆకు కూరల ధరలు అందుబాటులో లేవు. మరొకపక్క కూరగాయలు పండించే రైతులు ఏమాత్రం సంతోషంగాలేరు. రానురాను కూరగాయల సాగు తగ్గిపోతున్నది. ఇతర పంటల మాదిరి కాదు. ఎప్పటిప్పుడు మార్కెట్‌కు తీసుకుపోయి కూరగాయలను అమ్ముకోవాల్సి ఉంటుంది. రవాణా సౌకర్యాలు లేవు. బతిమాలో, భంగపడో అంతోఇంతో దళారులకు దక్షిణ సమర్పించుకొంటే తప్ప మార్కెట్‌లో అమ్ముకోలేనిపరిస్థితి. మార్కెట్లలో కనీసవసతులు కూడా లేవు. దళారుల దౌర్జన్యాలు పెరిగాయి. ఇన్నిబాధలు పడలేక మధ్యతరగతి రైతులు కూరగాయల సాగుకు మంగళం పాడేరు, పాడుతున్నారు. రైతు బజారులు ఏర్పాటు చేశారు. రైతులే నేరుగా తాము పండించిన కూరగాయాలు తీసుకువచ్చి వినియోగ దారులకు అమ్మేందుకు ఉద్దేశించిన రైతు బజార్లు నేడు అధికశాతం దళారులు ఆక్రమించుకొన్నారు. ధరల పెరుగుదల బాధ అందరిది. సంసారాన్ని సరిదిద్దుకోలేక ఎందరో గృహిణుల ఆవేదన వర్ణనాతీతం. ధరలను అదుపు చేస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారు. కమిటీలు వేస్తున్నారు. రివ్యూలు చేస్తున్నారు. ఫలితం మాత్రం శూన్యం. ●

# జేబులు గుల్ల చేస్తున్న మొబైల్ యాప్‌లు!

డా.పోలం సైదులు

సమాజ పరిణామక్రమంలో భాగంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రోజురోజుకు టెలి కమ్యూనికేషన్ వ్యవస్థలో వస్తున్న మార్పులు అందరికీ తెలిసిందే. దేశంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఫోన్ల వినియోగం కొనసాగుతుందనడంలోఎలాంటి అనుమానం అక్కర్లేదు. కుటుంబంలో ఎంతమంది సభ్యులుంటే అన్ని ఫోన్లు వాడుతున్నారన్న ఆశ్చర్యం అక్కర్లేదు. ఎందుకంటే బడికెళ్లే పిల్లలు సైతం ఆన్‌లైన్ క్లాసులంటూ ఫోన్లు కొనుగోలు చేస్తున్నారనడంలో నిజం లేకపోలేదు. ఎప్పుడైతే 4జి, 5జి అంటూ ఇంటర్నెట్ మొబైల్ డేటా అందరికీ అందుబాటులోకి వచ్చాక వాట్సాప్, యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, థ్రెడ్స్ లాంటి సామాజిక మాధ్యమాల వాడకం చాలాపెరిగి, అవసరానికంటే ఆనందం, కాలక్షేపం కోసం వాడకం ఎక్కువైపోయింది. విచిత్రకరమైన విషయమేమిటంటే ఏవైనా కొత్తవస్తువులు కొన్న, అందంగా రెడీ అయినా, ఏ చిన్నపని చేసిన, ఆనందకరమైన లేదా విచారకరమైన విషయాలైన కూడా చిత్ర, విచిత్రంగా సామాజిక మధ్యమాలలో అప్లోడ్ చేసి లైక్స్, కామెంట్స్ కోసం ఎదురుచూడాల్సిందే. ఇంకా చదువు, సాంకేతిక పరిజ్ఞానంతో సంబంధం లేకుండా రీల్స్ చేస్తున్నారు. ఎంతలా అంటే మానవ సంబంధాలు ప్రత్యక్షంగా కంటే సామాజిక మధ్యమాలలోనే ఎక్కువగా కొనసాగుతున్నాయన్నాడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఆర్థిక లావాదేవీలన్నీ ఫోన్లద్వారా ఫోన్ పే, గూగుల్ పే, పేటియం లాంటి యాప్‌లనుపయోగించి చేస్తున్నారు. మొదట్లో ఇది కేవలం నగరాలకే పరిమితమైనప్పటికి పరిణామం చెంది నేడు చిన్న




పల్లెలో సైతం స్మార్ట్ ఫోన్ కలిగివున్న ప్రతిఒక్కరు బ్యాంకు అకౌంట్ కలిగి నగదురహిత బదిలీలు జరుపుతున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. ఫోన్‌లో ఏమైనా వీడియోలు చూస్తున్నప్పుడు గానీ లేదా గేమ్స్ ఆడుతున్నప్పుడు మధ్య మధ్యలో అడ్వర్టైజ్మెంట్స్ (యాడ్స్) వస్తుంటాయి. గతంలో కస్టమర్లను ఆకర్షించి ఏవో వస్తువులు అమ్ముకోవడానికి యాడ్స్ చేసేవారు. కానీ ఇప్పుడు అలాకాకుండా క్షణాలలో మోసపోయే విధంగా, అవికూడా చదువురాని అమాయక ప్రజలను, పేదలను టార్గెట్ చేసేవిధంగా యాడ్స్ వస్తున్నాయి. ఎలా అంటే వారంరోజులు ఫ్రీ ట్రయిల్ లేదా ఒక్క రూపాయితో నెలరోజుల గడువులంటూ యాప్స్ డౌన్లోడ్ చేసుకోండి. దాని ద్వారా కోటీశ్వర్లు కాండీ, ఇంగ్లీష్ నేర్చుకోండి, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో వీడియోలు చూస్తూ, చేస్తూ లక్షలు సంపాదించుకోండి అంటూ కొన్ని యాప్స్, ఇష్టమైన పాటలు వినొచ్చంటూ పలురకాల యాప్స్ కోసం ఎన్నో అడ్వర్టైజ్మెంట్స్ వస్తుంటాయి. పొరపాటున ఉచితమనో లేదా కేవలం ఒక్క రూపాయే కదా! అనీ క్లిక్ చేసి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఒక్క రూపాయి చెల్లిస్తే చాలు, మొదట ఒక్క రూపాయి కట్ అయ్యి యాప్ ఆక్టివేట్ అవుతుంది. అదేవిధంగా ప్రతివారం 180లేదా200 రూపాయలు ఆటోమెటిక్‌గా చెల్లించేటట్లు సెట్టింగ్స్ మారి తెలియకుండానే డబ్బులు వెళ్లిపోవడం జరుగుతుంది. వీటిపై అవగాహనలేని ప్రజలు మాత్రమే మోసపోవడం కాకుండా అన్ని తెలిసిన వారు సైతం ఏదో చూద్దామని మోసపోవడం గమనార్హం. ఈవిధంగా ప్రజలను మోసంచేసే యాప్స్ నిర్వాహకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అలాగే ఊరికనే ఏదిఉచితంగా రాదు. కష్టపడకుండా ఎవరు రాత్రిరాత్రికే కోటీశ్వర్లు కాలేరు. కావున ఇలాంటివి నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ●

# విద్యార్థుల్లో వైజ్ఞానిక ప్రతిభ ప్రతిబింబించాలి

దాడిశెట్టి శ్యామ్ కుమార్

విజ్ఞాన శాస్త్ర ప్రస్థానంలో నాటి భారత దేశంలోని వైజ్ఞానిక శాస్త్రవేత్తల అనుభవాల సారాన్ని అధ్యయనం చేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసి పట్టుకుని విచక్షణతో కూడిన ఆలోచనత్మక విధానాలతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ భారత దేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలవడానికి శ్రద్ధ, ఆసక్తితో నేటి తరం సైన్స్ పరిజ్ఞానం వైపు దృష్టి సారిస్తూ ఉండడం విశేషం. ఈ క్రమంలో పాఠశాల విద్యా స్థాయి నుండే బోధనాభ్యసనంలో భాగంగా శాస్త్ర విషయాలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అంశాలపై విద్యార్థులకు బోధకులచే అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న విజ్ఞాన ప్రతిభను సృజనాత్మక ఆలోచన ధోరణిలను వెలికి తీసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వివిధ రకాల విద్యాసంస్థలు క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు విద్యార్థి దశ నుండి అనేక రకాలైనటువంటి వైజ్ఞానిక వేదికలను పరిచయం చేస్తూ విద్యా సంవత్సరంలో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తుండడం విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందేమో. ఆయా కాలాల్లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంకోసం పరిశోధనలు చేసే ప్రయత్నంలో నిస్వార్థంగా తన జీవితంలో కనుగొన్న కొత్త విషయాల ఆవిష్కరణలను ప్రపంచ వ్యాప్తం చేస్తూ భావితరాలకు మరింత సులభతరం చేసే విధంగా భారతదేశ శాస్త్రవేత్తలు చేస్తున్న కృషి అనిర్వచితమైనది. ఇలాంటి శాస్త్రవేత్తలస్ఫూర్తితో నేటితరం ముందుకు పురోగామించాల్సిందే. అవసరాలను సులభంగా తీర్చే సాంకేతిక ఉపకరణాల వినియోగంతో జీవన విధానాలు కొనసాగాటానికి మానవ మేధస్సు ఎప్పటికీ కుతూహలంగానే ఉంటుంది. దీనికి ప్రధానంగా విద్యావ్యవస్థలో అక్షరాస్యత పెరుగుదల అతి ముఖ్యమైనది. ఈ క్రమంలో దేశంలో అన్నిరంగాల్లో సాంకేతికతను అనుసంధానం చేస్తుండడంతో సమాజంలో విద్యావ్యవస్థలో అనేక మౌలిక మార్పులు గోచరిస్తూనే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్, డ్రోన్, రోబోటిక్ సిస్టం లాంటి అనేకమైనటువంటి ఉపకరణాలు రాబోవు కాలంలో మరింత రూపాంతరంచెంది మానవుని అవసరాలను సులభతరం చేస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. సహజంగా విద్యార్థి దశలో విద్యార్థులు ఎదుగుతున్న క్రమంలో అనేక సంఘర్షణలు అధిగమిస్తూ తమ చుట్టూఉన్న పరిసరాలపై విషయాలపట్ల ఆసక్తిని ప్రదర్శిస్తుంటారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువగా ఉంటుంది. విద్యార్థుల అభిరుచి, నైపుణ్యాలను పెంపొందించే విధంగా వారి ఆలోచనలు సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా విద్యావ్యవస్థలు కూడా ఉపయోగంగా ఉంటాయి. అంతేకాకుండా వైజ్ఞానిక అంశా



లపై తర్ఫీదు పొందిన విద్యార్థుల మేధస్సు దేశానికి సమాజానికి ఏదో చేయాలని తపన కలిగి ఉంటుంది. మేధావులుగా శాస్త్రవేత్తలుగా దేశ భక్తులుగా ఎదుగుతూ కార్యదీక్షతో ఎనలేని సేవలను స్వదేశానికి అందించడానికి దోహదం చేస్తుంటాయి. భారతదేశ స్వాతంత్ర్యానంతరం అక్షరాభ్యాసం మెరుగుపడుతున్న క్రమంలో విద్యావ్యవస్థలు శాస్త్రపరిజ్ఞానం వైపుగా కొత్త విషయాలపట్ల విద్యార్థులు అవగాహన పెంచుకునేందుకు అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో అనేక అంశాల్లో విషయ పరిజ్ఞానం అందించుటకు దోహదంచేస్తుండడం విశేషం. భారతదేశంలో ఉన్నశాస్త్రవేత్తల పరిజ్ఞానాన్ని మరింత అవగాహన చేసుకుని నేటితరం రేపటి తరానికి స్ఫూర్తిదాయకంగా మారాలి. ప్రాచీన కాలంలోనే భారతదేశంలో విద్యాపరంగా విలసిల్లిన నలంద విశ్వవిద్యాలయంఅంతర్జాతీయంగా గుర్తింపు ఉండేదని వివిధ దేశాల నుండి ఎందరో ఇక్కడికి వచ్చి అన్ని అంశాల్లో విజ్ఞాన పరిశోధనాత్మక అంశాలు తెలుసుకునే వారని చరిత్రకారులు చెబుతుంటారు. అలాంటి భారతదేశంలో చారిత్రక పరిశోధనలపై మరింత లోతుగా అధ్యయనం చేసి ఆనాటి శాస్త్రవేత్తల ఆలోచనాత్మక విధానాలకు మరింత మెరుగులు దిద్దాల్సిన ఆవశ్యకత నేటి తరానికి ఎంతైనా ఉంది. ప్రస్తుత భారతదేశం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఆరితేరిన శాస్త్రవేత్తల వల్ల ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందడం జరిగింది. శాస్త్ర పరిజ్ఞాన అభివృద్ధిలో భారతదేశంలో వస్తున్న అనేక మార్పులు చేర్పులు యువతను శాస్త్ర పరిజ్ఞాన వైపు దృష్టిని సారించే విధంగా చేస్తున్నాయి. స్వశక్తితో భారతదేశం ఎదుగుతూ విజ్ఞాన పురోగతి సాధిస్తూనే ఉంది. ఖగోళ అంతరిక్ష పరిశోధనలు చంద్రయాన్ లాంటి ప్రయోగాలు విజయవంతం కావడం భవిష్యత్తు కాలాల్లో ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామి దేశంగా నిలబెడుతున్న విధానంలో శాస్త్రవేత్తల కృషి అధికంగానే ఉంటుంది. సమస్యలకు పరిష్కారం కోసం కొత్త విషయాలను కనుగొనేందుకు సమాజం కొరకు శాస్త్రవేత్తలు చేసే కృషి ఫలితాలు సమస్య సాధనలో ఎంతో సహాయపడుతుంది. శాస్త్రవేత్తలు ఎన్నోఏళ్లు కష్టపడి నిస్వార్థంగా తన జీవితంలో కనుగొన్న అనేక కొత్త ఆవిష్కరణలు ఫలితాలు సమస్య సాధనలో మరింత సులభతరం చేసే విధంగా భావితరాలకు ప్రేరణగా నిలుస్తున్న శాస్త్రవేత్తల కృషి అమోఘమైనదే. శాస్త్రవేత్తల పరిశోధన ఆవిష్కరణలు మార్గదర్శకంగా రాబోవు కాలాల్లో ఉన్నతమైన సమాజం శ్రేయస్సు కొరకు విద్యార్థి దశ నుండే విద్యార్థుల ఆలోచన ధోరణులను వెలికితీసేందుకు విద్యావ్యవస్థలో తార్కిక, పరిశీలన, ప్రయోగాత్మక విధానాలను ప్రతిబింబించే విధంగా మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ పెంచుకునేందుకు ఇన్స్పైర్ అవార్డ్స్, వైజ్ఞానిక ప్రదర్శనలు, సైన్స్ సెమినార్స్ లాంటి అనేక కార్యక్రమాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తుండడం అభినందనీయం. ఏది ఏమైనా కాలంతోపాటు తరం మారుతున్నా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను విస్మరించకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులు విద్యావ్యవస్థలో బోధకుల అనుభవాల మార్గదర్శకత్వంతో సమాజ శ్రేయస్సు కొరకు విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో స్వదేశీ పరిజ్ఞానంతో సరికొత్త ఆవిష్కరణలతో మరింత పురోగతి సాధించగలరని ఆకాంక్షి ంచడంలో సందేహం లేదు. ●

## గిట్టుబాటు ధరల గురించి పార్లమెంట్ లో గళమెత్తాలని మాజీ కేంద్రమంత్రి అరవింద్ సావంత్ కు విన్నవించిన శివసేన వినోదుల

గుంటూరు వెస్ట్, నవంబర్ 5,ప్రభాతవార్త: గుంటూరు లోని శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతన్నలు ఆరుకాలం చెమటోడ్చి నానా తిప్పలు పడి పండించిన పంటలకు సరియైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ప్రస్తుత ధరలకు అమ్మితే రైతులకు లాభం లేకపోగా నష్టం వస్తుందని,విత్తనం, నారు, నాట్లు, ఎరువులు, నీటి తడులు, పురుగు మందులు, కోత, గ్రేడింగ్ కూలి, గన్నీ బ్యాగ్స్, మార్కెట్‌కు తరలింపు రైతు భరించాల్సి వస్తుందని అంతేకాకుండా తుపాన్ వల్ల పంట నష్టం ప్రత్తి, శనగ, ఉల్లి , పొగాకు,కందులు, మిర్చి పంట రైతులకి వ్యవసాయంలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకొనే దమనీయ దుస్తితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేవిధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి పార్లమెంట్ లో రైతుల పక్షాన గళమెత్తి పోరాడాలని శివసేన పార్టీ లోక్ సభాపక్షనేత,గౌరవ మాజీ కేంద్ర మంత్రివర్యు లు అరవింద్ సావంత్ ని డిల్లీలో అధికార నివాసంలో కలిసి రైతన్నల పరిస్థితిని వివరించినట్లు శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు తెలిపారు. ఏడేళ్ల క్రితం ఎకరాకు ఏపంట వేసిన సాగుకు రూ.లక్షలోపు ఖర్చుయ్యేదని తెగుళ్ల కారణంగా గత మూడేళ్లగా పెట్టుబడి ఎకరాకు రూ.2.50 లక్షలకు మించి అవుతోందని ఈ ఏడాదైతే రూ.3లక్షల దాకా ఖర్చవుతోందని రైతులు చెప్తున్నారని తెలిపారు. ఇంత ఖర్చు పెట్టినా అతివృష్టి, అనావృష్టి, వాతావరణం అనుకూలించక ఎకరాకు దిగుబడి రావడం గగనమవుతోందని రైతన్నలు వాపోతున్నారని, ఎంతోకొంత దిగుబడి వచ్చిన పంటను అమ్ముకొందామనుకుంటే మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేవని రైతులు యొక్క ఆవేదనను పార్లమెంట్ సాక్షిగా యావత్ దేశం రైతులకి అందాల్సిన పంట నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం అందిచేటట్లు శివసేన పార్టీ తరుపున రైతువాణిని వినిపించాలని కోరినట్లు తెలిపారు. ఈ లాంటి క్లిష్ట పరిస్థితి లో కేంద్రలో రాష్ట్రములో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులకి ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, అన్నదాతలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు .స్వదేశీ మంత్రాన్ని జపించే కేంద్ర ప్రభుత్వం, విదేశీ వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకం ఎత్తివేయడం వెనుక మతలబు ఏంటని కేంద్ర ప్రభుత్వాన్ని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహా రావు ప్రశ్నించారు.



## సిఎం సహాయానిది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే


కాకుమాను డిసెంబర్ 5(ప్రభాత వార్త ): మండల కేంద్రం కాకుమాను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే బూర్ల. రామాంజనేయులు సి ఎం సహాయనిది కింద రూ. 4,17,68 విలువైన చెక్కులను 12 మంది లబ్దిదారులకు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



నారా. చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనలో ప్రజలు కష్టాలు తీర్చేవరకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఆయన తెలిపారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో చేయూత అందించడం ప్రభుత్వం మానవతా విలువలకు నిదర్శనం.(సి ఎం ఆర్ యఫ్ )ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో అందించడం మరియు ఆపదలో ఉన్న కుటుంబాలకు వరుస కల్పించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తాసీల్దార్ బి. వెంకటస్వామి, ఎం పి డి ఓ కె. యుగకీర్తి, టి డి పి మండల అధ్యక్షులు మామిళ్లపల్లి. రాంగోపాల్, సంగం డైరీ మాజీ చైర్మన్ కొల్లా. వీరయ్య చౌదరి, టి డి పి అధ్యక్షులు నల్లమోతు. పూర్ణచంద్రరావు,గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడపాటి. ప్రసాద్,లబ్దిదారులు,కూటమి నాయకులు,అధికారులు,ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాయ్ కళాశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్

క్రోసూరు( డిసెంబర్ 5 ప్రభాతవార్త ): కస్తూరిబాయ్ కళాశాలలో శుక్రవారం పండుగవాతావరణంలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపోటీలను అందంగా ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అందజేశారు.విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి, చదువులో



మెరుగులు దిద్దుకునే విధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. కార్యక్రమం ముగిసిన తరువాత భోజన ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కాండ్రు కాసేయ్య, గార్లపాటి దాసు, అనుమల వెంకటరామిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ చిలక ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. దొడ్లేరు గ్రామం నుంచి విచ్చేసిన తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ ఇందిరా ప్రియదర్శినికి పుష్పగుచ్ఛం అందజేసి మెగా మీటింగ్ పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కంభంపాటి డేవిడ్, వేమవరపు బాబు, కంభంపాటి షిండే, కంభంపాటి దేవపాలు తదితరులు పాల్గొన్నారు.


## తమ భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోవాలి

**చెరుకుపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



విద్యార్థినీ విద్యార్థులు చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే తమ భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోగలుగుతారని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ మెగా టీచర్స్ డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో ఎందడుగు లేనివిధంగా నేడు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు విద్యార్థులకు అన్ని విధాల కల్పించడం జరిగిందని వాటిని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు విద్య నేర్చుకోవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తద్వారా నేటి సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు మార్గం సుగమం అవుతుందని ఆయన విద్యార్థికి వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులకు ఆయన బహుమతిని అందజేసి అభినందనలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థినీ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌ను అందించడమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే యరపతినేని



గురజాల, డిసెంబరు 5 ప్రభాతవార్త : విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌ను అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైస్కూల్, మండలంలోని గంగవరం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పులిపాడులోని పాఠశాలల్లో నిర్వహించిన మెగా టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి లోకేష్‌లు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నారన్నారు. విద్యార్థుల కోసం మాక్స్ అసెంబ్లీని ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కు తుందన్నారు. విద్యార్థుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గంగవరం గ్రామంలోని సచి వాలయంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, ఎంఈవో సత్యనారాయణ, డీఎస్పీ జగదీష్, నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో అమ్మగా... జిల్లా కలెక్టర్

గుంటూరువెస్ట్, డిసెంబరు 5, ప్రభాతవార్త : అమ్మదనం యొక్క కమ్మదనం తెలిసిన వ్యక్తి... అమ్మ అంటే ఒక అనురాగం.. ప్రేమ.. ఆప్యాయతలు పంచి పెట్టే మాతృ మూర్తి. ఒక మహిళగా... అమ్మగా .. కలెక్టర్ అనేది పెద్ద ఉద్యోగం అయినా మాతృ ప్రేమ మాధుర్యం తెలిసిన వ్యక్తిగా స్టాల్ బాలికల పాఠశాలలో బాలికలకు ఆ మాధుర్యాన్ని చిన్నారులకు అందించారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. గుంటూరు స్టాల్ బాలికల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఒక్కో విద్యార్థిని అక్కున చేర్చుకుని నా చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదిక తెలియజేయాలని



ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1049 పాఠశాలలుతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. "ఒక తల్లిగా నా బిడ్డల ప్రగతి తెలుసుకొనుటకు వచ్చాను". చిన్నారులతో కలవడం సంతోషంగా ఉందన్నారు. విద్యలో కొత్త మార్పులు ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. సంపూర్ణ ప్రగతి నివేదికలో విద్యార్థి సమగ్ర నైపుణ్యాలు, భావోద్వేగాలు నమోదు జరుగుతుందన్నారు. పరీక్షలలో ఫార్మాటివ్ అసెస్మెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు.

చిన్నారులను ఉద్దేశించి "మీరు ఏమి చేయాలి" అని అడిగారు. చదువు కోవాలని చెప్పగా, " మీకు భవిష్యత్ లో ఏమి కావాలో లక్ష్యం ఉందా" .. " ఎంత మంది డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసులు, న్యాయవాదులు, కలెక్టర్లు, టీచర్లు అవ్వాలనుకుంటున్నారు?" అని ఆరా తీసారు. భవిష్యత్తుకు ఒక లక్ష్యం ఉండాలి.. భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారో "ఇప్పటి నుండే కలలు కనాలి (కలలు)" అని సూచించారు. మైండ్ కు చాలా పవర్ ఉందని.. ఏమి అనుకుంటే దానిని సాధిస్తుందని చెప్పారు. కలలు కనడం ద్వారా లోపల నుండి ఒక ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఉన్నత అవకాశాలు, ఆశయాలు కోసం మీ స్నేహితులతో, ఉపాధ్యాయులతో మాట్లాడండి అని సూచించారు. భవిష్యత్తు అవకాశాలపై ఒక చార్ట్ తయారు చేసి అందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలి, చదవాలి అన్నారు.

**..సాధికారిత సాధించే వరకు ... బాల్య వివాహాలు వద్దు..**


సాధికారిత సాధించే వరకు బాల్య వివాహాలు వద్దు అని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. కనీసం డిగ్రీ చేయాలని, ఫోన్ వినియోగం అంత అవసరం లేదన్నారు. చదువు మీద దృష్టి ఉండాలని, ఫోన్ వలన చదువు దృష్టి తగ్గే అవకాశం ఉందని చెప్పారు. మన జీవిత కాలంలో మొదటి 25 సంవత్సరాలు కీలకమైన దశ అని, ఈ దశలో అభ్యసన, జీవితానికి చక్కని పునాదులు వేస్తాయని అన్నారు. మొదటి 25 సంవత్సరాలు కష్టపడితే తరువాతి 75 సంవత్సరాలు ఆనందంగా జీవితం గడపవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగం చేయాలి.. ఎవరి మీద ఆధారపడకూడదు అని పేర్కొన్నారు. మహిళా సాధికారత రావాలి... మీ లైఫ్ లో మీకు అవసరమైన నిర్ణయం తీసుకోగలగాలని అన్నారు. బాలికలకు చదువు, ఉద్యోగం అవసరం అని చెప్పారు. ఆర్థిక శక్తి ఉంటే ఉండాలని అప్పుడే తెలిపారు. ఉన్నత స్థాయి సాధించి మిగిలిన వారికి మీరు స్ఫూర్తిగా ఉండాలన్నారు. లైంగిక వేధింపులు జరగవచ్చు..ధైర్యంగా ఎదురుకోవాలని సూచించారు.

అటువంటి అంశాలను స్నేహితులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు తదితరులతో పాలు పంచుకోవాలన్నారు. విద్యార్థుల గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని... అచ్చట అభిప్రాయాలు పాలుపంచుకోవాలని సూచించారు. చదువుతో పాటు జీవన నైపుణ్యాలు చదువు, జీవన నైపుణ్యాలు పెంపొందించుకొనుటకు పాఠశాల సరైన వేదిక అన్నారు.10వ తరగతి విద్యార్థులు నయోమి, పవిత్ర, 8వ తరగతి విద్యార్థి అర్చన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పై మాట్లాడారు.ఈ సందర్భంగా బాల్య వివాహాలు అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర రావు, మండల విద్యా శాఖ అధికారి ఎస్.ఎం.ఎం అబ్దుల్ కుదుష్, నాగేంద్రమ్మ, ప్రధాన ఉపాధ్యాయులు ఆనంద కుమారి, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ దాడుల నేపథ్యంలో అధికారుల్లో టెన్షన్ టెన్షన్

*లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ విద్యుత్తుశాఖ ఏఈ*

**కారంపూడి, డిసెంబరు 5 ప్రభాతవార్త**



లంచం తీసుకుంటూ విద్యుత్తుశాఖ ఏఈ ఏసీబీకి పట్టుబడిన ఘటన కారంపూడిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కారంపూడికి చెందిన వలి ఇంజినీరింగ్ వర్క్ షాపునకు సంబంధించి కేటగిరి 3 మీటర్ కోసం మూడు నెలల నుంచి తిప్పుతూ కరెంటు మీటరు ఇవ్వకుండా విద్యుత్తు శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాకుండా మీటరు ఇవ్వడానికి డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు మస్తాన్‌వలి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ ఏఎస్పీ మహిందర్ నేతృత్వంలో బృందం కారంపూడి విద్యుత్తు శాఖ కార్యాలయంపై దాడి చేసి రూ.25 వేలు లంచం తీసుకుంటున్న విద్యుత్తు శాఖ ఏఈ కె.పెద్దమస్తాన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మహిందర్ మాట్లాడుతూ పట్టుబడ్డ ఏఈ గతంలో రాజుపాలెం, మాచవరం మండలాల్లో పనిచేశారన్నారు. ఎవరైనా లంచం అడిగితే బాధితులు 1064కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## ఏసీబీ దాడుల నేపథ్యంలో అధికారుల్లో టెన్షన్!

మండల విద్యుత్తుశాఖ అధికారి కె.పెద్దమస్తాన్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు. దీంతో కారంపూడి మండలంలోని అధికారుల్లో, ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. కారంపూడి చరిత్రలో ఒక విద్యుత్తు శాఖ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడటం ఇదే మొదటిసారి. గతంలో చాలా ఏళ్లక్రితం కారంపూడి ఎమ్మార్వోలుగా పనిచేసిన కృష్ణమూర్తి, జి.జె.వి.ప్రభాకర్‌రావులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆ తర్వాత చాలాకాలానికి మళ్లీ కారంపూడి మండలంలో ఏసీబీ దాడులు అధికారుల్లో కలకలం రేపుతుంది. ఈ ఘటనతో నిజాయితీగా పనిచేసే అధికారులు సైతం భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో పట్టుబడ్డ రెవెన్యూ అధికారులు కృష్ణమూర్తి, ప్రభాకరరావులను అప్పటి రెవెన్యూ శాఖలో పనిచేసే కిందిస్థాయి సిబ్బంది మాట వినకపోవడంతో కిందిస్థాయి సిబ్బందే పట్టించారన్న ప్రచారం అప్పట్లో కారంపూడిలో జోరుగా ప్రచారం సాగింది. గురువారం విద్యుత్తు శాఖ కార్యాలయంపై ఏసీబీ దాడుల నేపథ్యంలో ఏఈ పెద్ద మస్తాన్ పట్టుపడటంతో ఈ సంఘటనపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏఈ పెద్దమస్తాన్ కారంపూడి విద్యుత్తు ఏఈగా బాధ్యతలు చేపట్టి మూడు నెలల కాలం అయింది. ఏఈని పట్టించిన బాధితుడు కరెంటు మీటరు కోసం నాలుగు నెలల నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు సిబ్బంది చెబుతున్నారు. ఏసీబీ దాడులు జరిగే సమయంలో విద్యుత్తు శాఖ కార్యాలయంలో షిఫ్ట్ ఉద్యోగులు, మరో మహిళా ఉద్యోగి తప్ప ఎవరూ లేరు. దీంతో అధికారి పట్టుపడ్డాడా పట్టించారా అనే సందేహం కారంపూడి ప్రజలలో నెలకొంది. సంఘటన జరిగిన సమయంలో విద్యుత్తు శాఖకు సంబంధించిన ఏ ఉద్యోగి అందుబాటులో లేకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఏదేమైనా కారంపూడిలో ఏసీబీ దాడుల నేపథ్యంలో అధికారుల్లో టెన్షన్ నెలకొంది.

## సకాలంలో స్పందించిన తాడేపల్లి పోలీసులు...నిలబడ్డ ప్రాణం



తాడేపల్లి,డిసెంబర్ 05,ప్రభాతవార్త : మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నివాసం వద్ద డ్యూటీలో ఉన్న ఏఆర్ ఎస్సై సింగ్ అపస్మారక స్థితిలో నోటివెంట నురగ వచ్చి పడిపోవడంతో,తాడేపల్లి పోలీస్టేషన్‌కు సమాచారం వచ్చిన నేపథ్యంలో వెంటనే అక్కడికి చేరుకున్న తాడేపల్లి ఎస్సై ఖాజావలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి చలించిపోయి.అంబులెన్స్ సమయానికి రాకపోవడంతో తన పోలీసు వాహనంలో హుటాహుటిన మణిపాల్ ఆస్పత్రికి తరలించారు.సకాలంలో వైద్య సేవలు అందడంతో ప్రాణాపాయం తప్పింది.సదరు సిబ్బంది ఎస్సై ఖాజావలిని అభినందించారు.

## ఘనంగా స్వాగతం పలికిన మండల జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు

..సమస్యలపై అర్జీ ఇవ్వలేకపోయామన్న నిరాశ వ్యక్తపరిచిన రైతులు

**యడ్లపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



పల్నాడు జిల్లా ముఖ ద్వారం మండల పరిధిలోని బోయపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు చిలకలూరిపేట పట్టణంలో జరిగే కార్యక్రమానికి వెళుతున్న సమయంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అయితే కాన్వాయి ఆపకుండా స్లోగా వెళుతూ విచ్చేసిన అభిమానులకు బయటకు వచ్చి అభివాదం చేస్తూ వెళ్లి పోయారు. దీనితో మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన రైతులు కొందరు తమ సమస్యలపై రాసుకు వచ్చిన అర్జీ ఇవ్వలేక పోయామన్న నిరాశతో వెనుదిరిగారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ అక్టోబర్ మాసంలో వచ్చిన మోంతా తుఫాన్ కారణంగా పత్తి రైతుల పంట దిగుబడి గణనీయంగా తగ్గిందని, ఒక ఎకరానికి 5క్వింటాల్ దిగుబడి మాత్రమే వచ్చిందని, ఈ అయిదు క్వింటాల్ పత్తిని సిసిఐకి అమ్ముకుందామని శ్లాబ్ బుకింగ్ చేద్దామనుకుంటే ఎప్పుడు వదులుతారో లేదో తెలియక రైతులు అందరూ ఇబ్బందులు పాలవుతున్నారని, టైమింగ్ లేకుండా శ్లాబ్ బుకింగ్ వదులుతున్నారని, బయ్యర్, పత్తి బ్రోకర్స్ కలసి అనుబంధముగా నడుచుచున్నారని, కావున మాయందు దయఉంచి ఈ శ్లాబ్ పద్దతి రైతులకు అర్ధమయ్యేరీతిలో చేయమని ఆదేశాలు ఇవ్వవలసినదిగా కోరుతున్నామని ప్రార్ధించుతున్నామన్నారు. అర్జీ అందజేద్దామని విచ్చేసిన రైతులు ఎస్ మల్లేశ్వర రావు, షేక్ దరియావలి, గళ్లా మల్లేశ్వరరావు,ఎమ్ రాము ఖరీదు శ్రీను మరికొంత మంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో దారుణం..

రోగి శరీరంలో సర్జికల్ బ్లేడ్ వదిలేసిన వైద్యులు,సిబ్బంది..

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రోగి బంధువుల ఆందోళన

**నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**





నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం జరిగింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చిన మహిళ శరీరంలో సర్జికల్ బ్లేడ్ ను ఆపరేషన్ తర్వాత వైద్యులు వదిలేశారు. దీనిపై వైద్యులు, సిబ్బంది,నర్సులు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. తప్పు వేరొకరిపై నెట్టి వేసేందుకు ప్రయత్నించారు. వివరాల్లోకి వెళితే... పట్నంలోని బాలయ్య నగర్ కు చెందిన రమాదేవి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 25వ తేదీన చేరారు. ఆమెకు డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. శస్త్ర చికిత్స సమయంలో సక్రమంగా మత్తు సైతం పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో తీవ్రమైన నొప్పితో రమాదేవి ఏడ్చి, కేకలు వేశారు. డాక్టర్ నారాయణస్వామి వారి సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకుండా బాధితురాలు పై కేకలు వేసి చెంప పైన కొట్టారు. ఆపరేషన్ తర్వాత సూది గుచ్చుకున్నట్లు కాలిలో విపరీతమైన నొప్పి పుడుతుందని బాధితురాలు చెప్పిన, ఎంత మాత్రం వైద్యులు,సిబ్బంది పట్టించుకోలేదు. ఆపరేషన్ చేస్తే నొప్పి గానే ఉంటుందని రమాదేవి పైనే తిరిగి వారు కోప్పడ్డారు. కొద్దిరోజుల తర్వాత కాలి నొప్పితో పాటు కడుపునొప్పి తీవ్రం కావడంతో రమాదేవి తట్టుకోలేక పోయారు. దీంతో ప్రైవేట్ వైద్యశాలలో స్కానింగ్ తీయడంతో తొడ భాగంలో సర్జికల్ బ్లేడ్ ఉన్నట్లు స్పష్టంగా ఎక్స రేలో కనిపించింది. దీంతో ఆపరేషన్ సమయంలో ప్రభుత్వ వైద్యులు వారి సిబ్బంది సర్జికల్ బ్లేడును శరీరంలోనే వదిలి వేసినట్లు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న బాధితు రాలు కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. వైద్యులను,సిబ్బందిని నిల దీశారు. అయితే వారికి ఎటువంటి సమాధానం చెప్పకపోగా తమకు ఎటువంటి సంబంధం లేదని ఒకరిపై మరొకరు ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది ఆరోపణలు చేసుకున్నారు. బాధితురాలు తనకు జరిగిన అన్యాయాన్ని మీడియాకు వివరించారు. తన పట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది దారుణంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్కు 2000 రూపాయలు లంచం కూడా వసూలు చేశారని తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే ఆపరేషన్ ఆసుపత్రి ఆయాలు, సిబ్బంది తెలిపారన్నారు. శస్త్ర చికిత్స ముందు తనకు అవసరమైన మేరకు మత్తు ఇవ్వకపోవడంతో భరించలేని నొప్పి వచ్చిందన్నారు. కాగా వైద్యులు డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ పిపి యూనిట్ విభాగంలో పిల్లలు పుట్టకుండా శస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. ఆపరేషన్ లో ఎటువంటి లోపం లేదన్నారు. రమాదేవి శరీరంలో సర్జికల్ బ్లేడు ఉండటం తన తప్పు కాదన్నారు. తాను శస్త్ర చికిత్స చేసిన తర్వాత మరొక పేషెంట్ వద్దకు వెళ్లడం జరిగిందన్నారు. ఆపరేషన్ థియేటర్ లోని సిబ్బంది బాధితురాలి పై ఉంచిన టవల్ కు రంధ్రం ఉండడంతో సర్జికల్ బ్లేడు జారీ పడిపోయినట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన మొత్తం వ్యవహారంపై బాధిత కుటుంబ సభ్యులు,బంధువులతో పాటు వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంగోపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యునితో పాటు సిబ్బంది పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా బాధ్యులను విధుల నుండి తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా నరసరావుపేటలో మెగా పీటీఎం 3.0

- పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త**




బడి పిలుపు – వికసిత్ ఆంధ్రకు మలుపు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వ మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం 3.0) కార్యక్రమాన్ని శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో నిర్వహించిన పిటీఎం 3.0 కార్యక్రమాలు ఒక పండగ లాగా నిర్వహించారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని తిలక్ మెమోరియల్ హైస్కూల్, క్రిస్టియన్ పాలెంలోని శ్రీ అంబేద్కర్ మున్సిపల్ హైస్కూల్, నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, శంకర్ భారతిపురంలోని జడ్పీ హైస్కూల్ లలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి ఎమ్మెల్యే వెంట ఉన్నారు. విద్యార్థులతో కలిసి వారు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చూపిన దిశానిర్దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని అన్నారు. ఈ మెగా పీటీఎం 3.0 కార్యక్రమం ద్వారా ప్రతి తల్లిదండ్రులతోనూ నేరుగా మాట్లాడి, వారి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం ఒక్కటై పనిచేయాల్సిన సమయం ఇదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను అత్యాధునిక స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రులు హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభ, ఇంగ్లీష్ మీడియం అమలు, డిజిటల్ తరగతులు, టాయిలెట్ల నిర్మాణం వంటి అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జె.సి. ఇంజనీరింగ్ కళాశాలకు రెండు జాతీయ స్థాయి పురస్కారాలు

గుంటూరు విద్య డిసెంబర్ 5 ప్రభాతవార్త: తమ కళాశాల రీసెర్చ్, ఇన్నోవేషన్ రంగాలలో సాధిస్తున్న జాతీయ స్థాయి విజయాలు తమ విద్యా ప్రమాణాలకు ప్రతిబింబమని ఆర్.వి.ఆర్ జె.సి.ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఇన్నోవేషన్ సెల్ , ఏ ఐ సి టిఈ ఆధ్వర్యంలో విజయవాడలో ఇటీవల నిర్వహించిన ఇన్నోవేషన్ కౌన్సిల్ రీజనల్ మీట్ 2025 లో దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థలు తమ వినూత్న ఆవిష్కరణలను, ప్రాజెక్టులను ప్రదర్శించాయి. ఈ సమావేశంలో ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ప్రదర్శించిన విశిష్ట ప్రతిభకు గాను ఉత్తమ పోస్టర్ ప్రదర్శన అవార్డు, ఉత్తమ ఇన్నోవేషన్ అంబాసడర్ అవార్డు అనే రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న కళాశాల అధ్యాపక బృందానికి కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థుల్లో ఇన్నోవేషన్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు, అధ్యాపకులకు సాంకేతిక పరిశోధనలకు అవసరమైన సదుపాయాలు, పర్యావరణాన్ని కళాశాల నిరంతరం కల్పిస్తున్నదని సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

6MN 6 PG-GNT_6MN 6 PG-GNT.qxd 12/6/2025 1:19 AM Page 1



# విద్యార్థుల భావితరానికి బంగారు భవిష్యత్‌కు సీఎం చంద్రబాబు నిరంతర కృషి

## -సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త: తాలూకా సెంటర్ నందు గల జడ్పీ గర్ల్స్ హై స్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ . సత్తెనపల్లి పట్టణం గర్ల్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి సభలో ప్రసంగించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ గారు . ముందుగా స్కూల్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నీ సందర్శించిన శాసన సభ్యులు కన్నా గారు ... ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన నూతన తరగతి గదులను ప్రారంభించిన శాసన సభ్యులు కన్నా గారు పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మ రక్షణ పై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు మధ్యాహ్నం భోజనం నుంచి స్టూడెంట్స్ కిడ్స్ వరకు నాణ్యత పెంచి డొక్కా సీతమ్మ



మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో అందిస్తున్నాము గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా విద్యార్థులకు ఇచ్చే కిట్ల పై పార్టీ రంగులు చిహ్నాలు ఫోటోలు లేకుండా అందిస్తున్నాము . గత ప్రభుత్వం విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది విద్యాశాఖలో అమలు చేస్తున్న వివిధ సంస్కరణలను వివరించారు తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేసి విద్యార్థుల అభ్యాస ప్రయాణంలో సమిష్టి జవాబుదారితనాన్ని పెంపొందించడానికి పేరెంట్ టీచర్ మీటింగ్ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యం గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది పాఠశాలలను విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని ప్రగల్బాలు పలికిన జగన్ సర్కారు బడుల రూప రేకల సంగతి అటు ఉంచితే గత ఐదేళ్లలో లక్షల మంది విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేసింది కూటమి ప్రభుత్వంతో మళ్ళీ విద్యారంగ వెలుగులు ప్రపంచానికి అవసరమైన మేలిమి మానవ వనరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఓటమి ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులంలో మార్పులు తెరిచింది నాణ్యమైన విద్యను అందించేందుకు ఖిఒక క్లాసుకు ఒక టీచర్ఖి విధానంలో 9,600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటయ్యాయి. గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల కారణంగా బలహీనమైన విద్యారంగాన్ని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రక్షాళనకు చర్యలు చేపట్టింది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా విద్యా రంగాన్ని ఆధునికంగా మార్చుతూ, యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ఉపాధ్యాయులు ,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా పేరెంట్స్ మీటింగ్

పెదకూరపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త: మండలం లగడపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్ డే ( మెగా పి టి ఏం 30) ప్రధానోపాధ్యాయులు నండూరి సురేష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నండూరి



సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల ప్రోగ్రెస్, మరియు విద్యార్థులపట్ల తల్లి దండ్రులు తీసుకోవలసిన చర్యలు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం తరుపున అందుతున్న సదుపాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాటిబండ్ల శిరీష, గ్రామ పెద్దలు వల్లెపాటి శివరామ కృష్ణయ్యగారు, పూర్వ విద్యార్థి పిల్లి సత్యం,నడిపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఖలీదా హస్పెన్ ,విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని జయప్రదం చేశారు.

# యోగాసనా పోటీలలో ఎన్ఈసి విద్యార్థి ప్రతిభ..

నకరికల్లు డిసెంబర్ 5 ప్రభాతవార్త :స్థానిక నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సివిల్. మారుతి శ్రీనివాసరావు జేఎన్టీయూ కే సెంట్రల్ జోన్ యోగాసనా పోటీలలో మొదటి స్థానం సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు శుక్రవారం విద్యార్థి అభినందన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ వివరాలు తెలిపారు. ప్రకాశం జిల్లా భీమవరపు లోని ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన జేఎన్టీయూ కే యోగాసనా (మెన్ & ఉమెన్) సెంట్రల్ జోన్ మరియు సెలెక్షన్ ట్రైల్స్ లో మారుతి శ్రీనివాసరావు ఉత్తమ ప్రతిభను కనబరచి మొదటి స్థానం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఎం.ఎస్ చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు అభినందించడం జరిగిందన్నారు. తమ విద్యార్థులు చదువుతోపాటు ఇతర అంశాలలోనూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. వారికి అవసరమైన ప్రోత్సాహం యాజమాన్యం అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఏఓ విభాగాధిపతి డాక్టర్ వివిఎస్. లక్ష్మీ, ఫిజికల్ డైరెక్టర్ ఎల్. కృష్ణారెడ్డి, ఎన్. ఆంజనేయులు, పి. విజయ కుమార్ లు మారుతి శ్రీనివాసరావుని అభినందించారు.

# ప్రాంగణ ఎంపికల్లో ముగ్గురు ఎంఏఎం విద్యార్థినీల ఎంపిక

నకరికల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త:కేసానుపల్లిలోని స్థానిక ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ టాప్ ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామక ఎంపికలు నిర్వహించారు. వివరాలను కళాశాల డైరెక్టర్ దరువూరి బ్రహ్మయ్య తెలిపారు. కళాశాలలో నిర్వహించిన వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ (జీడీ), వ్యక్తిగత ఇంటర్వ్యూ దశల ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికలు జరిగాయి. కళాశాల చైర్మన్ ఎంజీ శేషగిరిరావు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు భవ్యశ్రీ, పుష్పలత, అనిత అనే ముగ్గురు విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్స్ గా ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రాబోవు జనవరిలో ఉద్యోగాలలో జాయిన్ అవుతారని అన్నారు. వారికి వార్షిక వేతనం రూ. 4 6 లక్షలు వరకు ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి జె. రవిశంకర్, విభాగాధిపతులు రాధిక, సితార, నవీన్ లు విద్యార్థులను అభినందించారు.

# విద్యారంగంలో నూతన ఒరవడికి ప్రభుత్వం శ్రీకారం..

## కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 5 ( ప్రభాతవార్త) : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యారంగంలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు.



ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో భాగంగా శుక్రవారం భారత్ పేట లోని ప్రభుత్వ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తమ పిల్లలు చదివే పాఠశాల వాతావరణం, పిల్లల ప్రోగ్రెస్ ని నేరుగా పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ప్రత్యేకంగా కొంత సమయం కేటాయించుకోవాలన్నారు. వారి ప్రవర్తన, స్నేహితులు, ఆలోచన విధానములను క్షుణంగా పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. విద్యార్థులు కూడా నీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.నాగ మంజరి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం దుర్గాభవాని, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లి,డిసెంబర్ 05,ప్రభాతవార్త : మంగళగిరి పట్టణ పరిధిలోని టిప్పర్లబజార్,మస్తాన్ బజార్,మార్కండేయకాలనీ,కూరగాయల మార్కెట్యార్డు,కుబేర రెసిడెన్సి ప్రాంతాల్లో మరియు తాడేపల్లి మండల పరిధిలోని నులకపేట 33/11కెవి వద్ద అన్నాహ్యాటిన్,చైతన్య తపోవనం,ఇండస్ట్రియల్ కాలనీ,నులకపేట,శివదుర్గపురం,బాబు జగ్జీవన్ కాలనీ,ఇప్పటపేట,ప్రకాష్నగర్ క్రిశానావటిక వరకు గల ప్రాంతాల్లో 6వ తేది శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ లైన్ మరమ్మత్తుల కై విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంగళగిరి విద్యుత్శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్బాబు తెలిపారు.

# వైసిపి పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయ్యింది

## జిల్లా టీడీపి అధ్యక్షులు కొమ్మాలపాటి

నకరికల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖామంత్రి లోకేష్ ల ముందు చూపుతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని శుక్రవారం టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు . స్థానిక జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యా వ్యవస్థను కూడా ఆదాయ వనరుగా మార్చుకున్న ఘనత గత వైసిపి పాలకులకు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తూ పిల్లల తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తుందన్నారు. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు,సలహాలతో వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి, వారి తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తుందన్నారు.

# మండల పరిధిలో మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం

యడ్లపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మోగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



సెయింట్ అన్స్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతి సిస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్దినీ, విద్యార్దుల కొరకు అనేక స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించుతుందని, అలాగే విద్యార్దుల భద్రతను కూడా పర్యవేక్షించుతుందని, ప్రతి కాలేజీలోను ఈవ్‌టీజింగ్ గురించి, మారకద్రవ్యాల వినియోగపు నష్టాలను గురించి, వృత్తి విద్యా నైపుణ్యాలను విద్యార్దులకు శిక్షణ ఇస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు షేక్ అబ్దుల్ జబ్బర్, సునీల్, సాగర్, షేక్ సైదా, దీపిక, జ్ఞానమేరీ సిస్టర్, స్టార్ సిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన జెడ్పీ విద్యార్థులు

యడ్లపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్దులు రాష్ట్రస్దాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికవ్వటం జరిగిందని పాఠశాల హెచ్ఎమ్ ఎ వెంకటాద్రి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్దులు బి ప్రవీణ్, డి



సాగర్ బాబు, వి ప్రభాస్, కె అనిల్, మల్లికార్జున, ప్రవీణబాబులను ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల పిఇటి వి వేమరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పి శ్రీనివాసరావు, విద్యార్దుల తల్లితండ్రులు అభినందనలు తెలిపారు.

# 7న అవగాహనలో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 05,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత పదిహేను సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం లివర్,జీర్ణకోశవ్యాధులపై సమగ్ర అవగాహన సభ ఏర్పాటు చేయబడింది.డిసెంబర్ 7వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యసభకు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగూర్ భాష ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.జీర్ణకోశ వ్యాధులైన గ్యాస్ట్రబుల్స్,ఫైల్స్,కడుపుమంట,పుల్లని త్రేపులు,మలబద్ధకం,గాల్ బ్లాడర్‌లో రాళ్ళు తదితర వ్యాధుల గురించి వివరిస్తారని,సందేహాలు నివృత్తిచేస్తారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ పాల్గొనాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జరుగుతున్న అవినీతి దందాపై కలెక్టర్ విచారణ జరిపించాలి

## - డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త : నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో డాక్టర్లు ఓ మహిళకు ఆపరేషన్ చేసి ఆమె తొడలో సర్జికల్ బ్లేడు వదిలేసిన వ్యవహారంపై పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 26న స్థానిక బాలయ్య నగర్ లో నివసిస్తున్న టి. రమాదేవి అనే మహిళకు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చిన్న ఆపరేషన్ నిర్వహించిన ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పేషంట్ తొడలో సర్జికల్



బ్లేడ్ ను గుచ్చి నిరక్ష్యంగా వదిలేయటం దారుణమన్నారు. 10 రోజుల నుంచి తొడ దగ్గర వాసి నొప్పి చేస్తుందని ఆమె వైద్యశాల చుట్టూ తిరిగినా ఆసుపత్రి వర్గాలు స్పందించకపోవడం దారుణమైన అంశమన్నారు. దీంతో ఆమె పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి ఎక్రే తీయించుకుంటే ఆమె తొడలో సర్జికల్ బ్లేడ్ గుచ్చుకొని కనపడిందన్నారు. శస్త్ర చికిత్స పూర్తయిన తర్వాత పేషెంట్ కు స్టెరిలైజేషన్ సర్టిఫికెట్ కూడా ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు ఇచ్చాయన్నారు. రమాదేవి ఆపరేషన్ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినప్పుడు ఆపరేషన్ చేయడానికి రూ. 2000 కూడా డిమాండ్ చేశారని పేర్కొన్నారు. ఆపరేషన్ జరిగే సమయంలో నొప్పి ఎక్కువగా ఉంది, బాధగా ఉందని చెబితే డాక్టర్ పేషెంట్ చెంప పైన రెండుసార్లు కొట్టడం ఘోరమన్నారు. సర్జరీ అనంతరం తొడ దగ్గర గుచ్చుకుంటుందని పేషెంట్ చెప్పిన వైద్యులు పట్టించుకోలేదని, పది రోజుల నుంచి ఆసుపత్రి చుట్టూ పేషెంట్ తిరుగుతున్న వైద్యులు ఎవరు స్పందించలేదని తెలిపారు. ప్రభుత్వాసుపత్రి వర్గాలు మనుషుల్లా కాకుండా మృగాలుగా వ్యవహరిస్తున్నారన్నారు. పేషంటు బాధగా ఉందని నొప్పిగా ఉందని చెప్పినప్పుడు ఆమెను కొట్టడం చాలా ఆవేదనకు గురి చేసిందన్నారు. వైద్యం కోసం వచ్చిన పేదల దగ్గర శస్త్ర చికిత్సల కోసం డబ్బును డిమాండ్ చేస్తున్నారని, వార్డుబాయ్స్ కూడా 500 వసూలు చేయడం, బాధాకరం అన్నారు. హాస్పిటల్ లో ఎక్రే మిషను, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ లేదని, ఇవన్నీ బయట చేయించుకోవాలని పేషెంట్లకు సూచిస్తున్నారని తెలిపారు. బయట స్కానింగ్ సెంటర్లు ఎక్రే ప్లాంట్ లు నిర్వహించేది ఎమ్మెల్యే అనుచరులన్నా రు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేయాల్సిన పరీక్షలు బయటకు పంపించి ఎమ్మెల్యే అనుచరులు పేదలను దోపిడి చేస్తున్నారని విమర్శించారు. హాస్పిటల్ చైర్మన్,ఎమ్మెల్యేతో పాటు కార్లో తిరుగుతుంటాడని, ఈ శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ కూడా ఎమ్మెల్యేతోనే తిరుగుతుంటాడన్నారు. సదరన్ క్యాంపులో ఫిజికల్ హ్యాండీక్రాఫ్ట్ సర్టిఫికెట్ కోసం వేలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఆసుపత్రిలో చిన్న చిన్న వస్తువులు కాటన్ మరియు ఇంజక్షన్లకు కూడా బయట మెడికల్ షాప్ నుంచి తెప్పిస్తున్నారని చెప్పారు. ఆ మెడికల్ షాప్ వద్ద నుంచి వైద్యులు కమిషన్లు దండుకుంటున్నారని తెలిపారు. ఈ చిన్న ఆపరేషన్ (ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ )కేంద్ర ప్రభుత్వ పథకమని ఈ పథకంలో ఆపరేషన్ చేసుకున్న పేషెంట్ కు 400 రూపాయలు ఆశా వర్కర్ కు 600 రూపాయలు ఇవ్వాలని కనీసం ఆ డబ్బులు కూడా పేషెంట్ కు ఇవ్వకుండా పేషంట్ దగ్గరే రూ. 2000 వసూలు చేయడం ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతున్న దోపిడీకి నిదర్శనమని అన్నారు. ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో కోవిడ్ సమయంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 200 పడకల ఆసుపత్రి చేయడం జరిగిందన్నారు.అయినప్పటికీ ప్రస్తుతం డాక్టర్లు, సిబ్బంది పూర్తిగా నిరక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయంపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, విచారణ చేయించాలని గోపిరెడ్డి కోలారు. హాస్పిటల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేయించి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ను తక్షణమే సస్పెండ్ చేసి, రమాదేవికి తక్షణమే నష్టపరిహారం అందించాలన్నా రు., కేంద్ర ప్రభుత్వ ఇంటెన్సివ్స్ ఇవ్వాలని గోపిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై శనివారం కలెక్టర్ కి కూడా వినతిపత్రం సమర్పించనున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న రమాదేవిని తన హాస్పటల్లో చేర్పించుకొని తొడలో ఉన్న సర్జికల్ బ్లేడ్ ను తొలగించడం జరిగిందన్నారు.

# ఎడ్ల బలప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని





గురజాల, డిసెంబరు 5 ప్రభాతవార్త ః పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకొని పట్టణంలోని పులిపాడు రోడ్డులోని బైపాస్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన 32వ వార్షికోత్సవ ఎడ్ల బల ప్రదర్శన పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రైతులను పలుకరించి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఆకుల పిచ్చయ్యగుప్తా, నేలవెల్లి బొల్లయ్య, నవులూరి

# జీవన్‌సాగర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

చిలకలూరిపేట , డిసెంబర్ 5, ప్రభాతవార్త: నరసరావుపేట రోడ్డు నందు గల, పాత సంత ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జీవన్ సాగర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పట్టణంలో



మొట్టమొదటిసారిగా చైనా టెక్నాలజీ తో నిర్మించిన మ్యూజికల్ వాటర్ ఫౌంటైన్ లేజర్ షో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయడం ఎంతో ఆనందంగా ఉందని, సాయంకాలం వేళ ఇంటిల్లిపాధి ఆటవీడుపుకి, ఉల్లాసంగా గడపడానికి ఎగ్జిబిషన్ లో ఎన్నో వస్తువులు ఉన్నాయని తెలిపారు, అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచెసిన లేజర్ షో మరియు స్టాల్స్ ను తిలకించి, వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

# గణపవరం పీహెచ్సీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు: ఇద్దరు డాక్టర్లతో పాటు పదిమంది సిబ్బందిపై చర్యలు

నాదెండ్ల, డిసెంబర్ 5, ప్రభాతవార్త: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినగణపవరం పీహెచ్సీ కి సుబంధించి ఇద్దరు వైద్యాధికారులు, 10 మంది సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని ఘనపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాడియన్ బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.



ఆయన తనిఖీకి వచ్చిన సమయంలో ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి డాక్టర్లతో పాటు సిబ్బంది కూడా వెళ్ళిపోయారు. విధి నిర్వహణలో ఉన్న ఇరువురు రువురు డాక్టర్లు ఒక డాక్టర్ సాయంత్రం నాలుగు గంటలకే విధి నిర్వహణ ముగించుకొని వెళ్ళిపోతాడు, రెండవ డాక్టర్ సిబ్బందికి డ్యూటీ చార్ట్ చేసి వెళ్ళవలసి ఉండగా డాక్టర్ నిర్లక్ష్యంగా డ్యూటీ చార్ట్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడంతో సిబ్బంది కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. అదే సమయంలో తనిఖీకి వచ్చినా కమిషనర్ కి తాళాలు వేసినట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేసి ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్ళిపోయి. నివేదికను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరువురు డాక్టర్లు ప్ర సాద్ నాయక్, కవిత అనసూయతో పాటు పదిమంది సిబ్బందిపై వైద్య ఆరోగ్యశాఖ సస్పెన్షన్ వేటు వేసినట్లు పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి తెలిపారు. వీరి స్థానంలో వివిధ ప్రాంతాల నుంచి డాక్టర్లను సిబ్బందిని డిప్టేషన్ పై నియమించినట్లు వారందరూ విధులకు హాజరైనట్లు రవి తెలిపారు.

# దివ్యాంగుల కష్టాలు గుర్తించిన ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట , డిసెంబర్ 5, ప్రభాతవార్త: అన్నివర్గాల ప్రజల కష్టాలు, సమస్యలు ఆలకించి.. అందరికీ న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారని చెప్పడానికి విభిన్న ప్రతిభావంతులకు ప్రకటించిన వరాలే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇంద్రధనుస్సు పేరుతో తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై హర్షం వ్యక్తం చేసిన విభిన్న ప్రతిభావంతులు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... గత పాలకులు.. ప్రభుత్వాలు



దివ్యాంగుల్ని కేవలం ఓట్లకోసమే ఆదరించాయని, టీడీపీ ప్రభుత్వం.. చంద్రబాబు నాయకత్వంలోనే వారికి మంచి గుర్తింపు లభించిందన్నారు. విభిన్న ప్రతిభావంతులుగా వారి సేవల్ని, తెలివితేటల్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం కూడా చంద్రబాబు ఆలోచననే ప్రత్తిపాటి చెప్పారు. తమలోని లోపాలను ఏమాత్రం లెక్కచేయకుండా, దిగులు.. ఆందోళన చెందకుండా సామాన్య ప్రజలకు ధీటుగా విభిన్న ప్రతిభావంతులు రాణిస్తున్న తీరు నిజంగా ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, విభిన్న ప్రతిభావంతులు నాయకులు బాణావత్ శివ నాయక్, సత్తెనపల్లి చిన్న అప్పయ్య, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పిబి విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడం తగదు

## --అవగాహన మనమూ పాడుదాం! రండి! బృంద సభ్యుల నిరసన

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 05,ప్రభాతవార్త : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్మృత్యర్థం హైదరాబాదులో నిర్మించబడిన రవీంద్ర భారతి ఆడిటోరియం ఆవరణలో నిర్మించబడిన గాన గంధర్వుడు,తెలుగుజాతి గర్వించదగిన గాయకుడు "ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం" విగ్రహవిష్కరణకు తెలంగాణా వాదం పేరుతో అడ్డుకోవడం సరికాదని



అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నిరసన తెలియజేశారు.

సంస్థ కార్యాలయంలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సమావేశం నిర్వహించారు.సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయంగా తెలుగుభాషకు వన్నెతెచ్చిన గాయకుని విగ్రహప్రతిష్టాపనను అడ్డుకోవడం తెలుగుభాషను భారతీయ సంగీతాన్ని అవమానించటమే అన్నారు.రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ సంగీతం,సాహిత్యం,సైన్సు ఎల్లలులేని,విశ్వజనీనమైనవని,కేవలం "బాలు" ఆంధ్రకు చెందినవాడనే కారణంతో రాజకీయాలకతీతమైన లెజండరీ కళాకారుడి విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడం జాతీయ సమైక్యతకు ప్రమాదకరం,రాజ్యాంగ విరుద్ధమన్నారు.కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజశేఖర్,అశోక్,లక్ష్మీ,అప్పారావు తదితరులు నిరసన వ్యక్తంచేశారు.

# 8నుంచి 99వ శ్రీరామకోటి మహోత్సవాలు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 05,ప్రభాతవార్త : స్థానిక ఆర్.అగ్రహారంలోని శ్రీరామనామ క్షేత్రం 99వ శ్రీరామకోటి మహోత్సవాలు 8నుంచి 12వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి,బెల్లం కొండ మస్తాన్‌రావు దంపతులు ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు.శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత శ్రీసీతారామ నామ సంకీర్తన సంఘం శ్రీరామనామక్షేత్రంలో రామకోటి ఉత్సవాలు ఆదివారం సాయంత్రం అంకురారోపణతో ప్రారంభమై, సోమవారం శేషవాహనంపై శ్రీరామకోటి నగరోత్సవం,మంగళవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం, శోభయాత్ర,బుధవారం శ్రీప్రసన్న ఆంజనేయస్వామి నాగవల్లి దళార్చన,బహుమతి ప్రధానోత్సవ సభ,ఆంజనేయస్వామి తిరువీధి ఉత్సవం,గురువారం శ్రీరామసామ్రాజ్య పట్టాభిషేకం,నగరోత్సవం, శుక్రవారం పూర్ణాహుతి తెప్పతిరునాళ్ళ,శనివారం అద్దాల మందిరంలో పవళింపుసేవ కార్యక్రమాలతో ముగుస్తాయన్నారు.ఈ సందర్భంగా లీలాసుందరి మాట్లాడుతూ ఉత్సవాల్లో ప్రతిరోజూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు హరికథలు,ఆధ్యాత్మిక ఉపన్యాసాలు,అఖండ హరినామ సంకీర్తన జరుగుతా యన్నారు.ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామి,అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కోరారు.

# తాత్కాలికంగా వాయిదా పడిన సైన్స్ ఫెయిర్

గుంటూరు విద్య డిసెంబర్ 5 ప్రభాతవార్త: ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించవలసిన పాఠశాల స్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లు తాత్కాలికంగా వాయిదా పడినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ రేణుక తెలిపారు. తదుపరి ఉత్తర్వులు విడుదలైన వెంటనే తేదీలు తెలియజేయబడుననీ, అప్పటివరకు విద్యార్థులతో ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు సిద్ధం చేసుకోవలసినదిగా డీఈవో తెలిపారు.

# పల్లెగుంత నుంచి గోగులపాడు రహదారి పనులు ప్రారంభం

గురజాల, డిసెంబరు 5 ప్రభాతవార్త ః మండలంలోని పల్లెగుంత నుంచి గోగులపాడు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.18 కోట్లు నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం పల్లెగుంత గ్రామ కూటమి నేతలు వంకాయలపాటి వీరనారాయణ, జాస్తి ప్రకాష్ తదితరులు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు నిధులు మంజూరుకు కృషి

6MN 7_6MN 7.qxd 12/6/2025 1:23 AM Page 1



## అజ్మీర్ షరీఫ్ సూఫీ గురువుకు ఘన సన్మానం

### బాబె ఎ బగ్దాద్ పీఠాన్ని సందర్శించిన అజ్మీర్ షరీఫ్ సూఫీ గురువు

ఎ కొండూరు, డిశంబర్ 5, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ పీఠాన్ని రాజస్థాన్ రాష్ట్రం లోని అజ్మీర్ షరీఫ్ దర్గాకు చెందిన సూఫీ గురువు సయ్యద్ ఫహీం హషమి సందర్శించారు. ఈ సందర్భంగా ఈ పీఠాన్ని సందర్శించిన సమయంలో ఆలుపెరుగని ఆధ్యాత్మిక నేతృత్వంలో నడుస్తున్న నబీబుల్ జౌలియా హజరత్ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా



మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా దర్బార్ అండ్ దర్గా సాంప్రదాయం ప్రకారం తోడ్కొని వెళ్లి వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా అజ్మీర్ షరీఫ్ దర్గాకు చెందిన సయ్యద్ ఫహీ హాషమి మాట్లాడుతూ భారత దేశంలో అజ్మీర్ షరీఫ్ లంగర్ షరీఫ్ ప్రపంచ ఖ్యాతి చెందారని అజ్మీర్ షరీఫ్ దర్గా సాదె ఆలియా దేశంలోని మక్కా అంతటి పరమపవిత్ర పుణ్యక్షేత్రం అజ్మీర్ షరీఫ్ దర్గా అని భారతదేశంలో కొన్ని పవిత్ర దర్గాల దర్బార్ల వద్ద లంగర్ షరీఫ్ నిర్వహిస్తున్నారని అలాంటి దర్బార్ అండ్ దర్గా ఏపి స్టేట్‌లోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం చీమలపాడులో బొగ్దాది బాబా అతావుల్లా బాబా గత 65 సంవత్సరాలుగా కులమతాల కతీతంగా లంగర్ షరీఫ్ నిరాఘాటంగా నిర్వహిస్తూ పేదల ఆకలిదప్పులు తీర్చడం గొప్ప పుణ్యకార్యమని ఆ కార్యాన్ని తిరిగి బాబా వారి వారసుడు ఖాజా బాబా స్వీకరించి నిర్వహించడం ఆ మహా అన్నదాన యజ్ఞంలో బాబా తనయులు వారి కుటుంబం మొత్తం సమిధల్లై అన్నదాన క్రతువు నిర్వహిస్తూ కొనసాగించడం బాబా వారి సేవాస్ఫూర్తిని ఆదర్శంగా పనిచేయడం ఆధ్యాత్మిక ధార్మిక సమాజ సేవ ద్వారా భగవంతుడి ఉద్దేశం అవులియా అల్లా ద్వారా కీర్తింపబడడం సూఫీ పరంపర కొనసాగించడం విశ్వమానవ కళ్యాణం మత సామరస్యానికి ప్రతీకగా వారిలో ప్రాప్తి జరుగుతుందని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబా తనయులు జాఫర్ షరీఫ్, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాడు హైస్కూల్లో ఘనంగా మెగా పిటిఎం వేడుక

### - విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం.. ఎస్సై మహాలక్ష్మడు

ఎ కొండూరు, డిశంబర్ 5, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎ కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 వేడుకను



హైస్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ జాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌గెస్ట్‌గా ఎ కొండూరు ఎస్సై జి మహాలక్ష్మడు పాల్గొని మాట్లాడుతూ విద్య ద్వారానే విద్యార్థులకు విజ్ఞాన సముపార్జన తద్వారా విద్య ఉన్నత శిఖరాలకు తీసుకునివెళ్లి బంగారు బాట వేసుకోవచ్చని విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎస్సై తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కొప్పు శౌరి జక్కీవీటిస్ మెంబర్ భూక్యా గనియా జి.రమేష్ రెడ్డి, డి.నాగేశ్వరరావు, ఎస్‌కె రజాక్ దావీదు, ఎస్ భూషయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ఎం టీచర్స్ ఆత్మగౌరవ దీక్షను జయప్రదం చేయండి

మైలవరం, డిశంబర్ 5, ప్రభాతవార్త : స్కూల్ కాంప్లెక్స్‌లను ఏ, బి క్లస్టర్లు ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని, 2016లో పే అమోదించిన వేతనాలను పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని, డీఎస్సీ మెయిటేజీ ఇవ్వాలని ట్రావెలింగ్ అలవెన్స్ పునరుద్ధరించాలని తదితర



అంశాలను పరిష్కరించాలని ఏపీ సిఆర్ఎం టీచర్స్ ఐక్య ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో గురువారం, జిల్లాస్థాయిలో 8న రాష్ట్రస్థాయిలో 22న దీక్షలను నిర్వహించి విజయవంతం చేయాలని దానిలో భాగంగా మైలవరం మండల సిఆర్ఎం మండల తహసిల్దార్, ఎంఈఓ'లకు వినతి పత్రాలు ఇచ్చి తమ నిరసనలను తెలియజేశారు. 2011 సంవత్సరంలో 4034 స్కూల్ కాంప్లెక్స్‌ల్లో సిఆర్ఎం'లుగా ఎంపిక కాబడి 14 సంవత్సరాలుగా పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షలో జీవో నెంబర్ 65 ప్రకారం సిఆర్ఎం'లుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం మండల సిఆర్ఎం లు బుద్ధారపు గోపాలరావు, బి నాగరాజు, కే ఉషారాణి, వి విగ్నేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మైలవరం, డిశంబర్ 5, ప్రభాతవార్త : వాట్ల విజయలక్ష్మి జన్మదినం సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వెనుక స్వర పాలీ క్లినిక్ నందు స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మైలవరం, రెడ్డిగూడెం, జి కొండూరు, ఏ కొండూరు మండలాలకు చెందిన రోగులు ఈ శిబిరంలో ఉచితంగా వైద్య



సేవలు పొందారు. ఆర్థో 85, సైనిక్ 60, గైనిక్ 30, చిన్న పిల్లలకు సంబంధించి 15, జంగల్10 మంది, మొత్తం 200 మందికి పైగానే రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం నందు డాక్టర్ సిహెచ్ రత్నకాంత్, డాక్టర్ బి రోషిని, డాక్టర్ వి.వెంకట్, డాక్టర్ డి గౌతమి, ఎస్‌వి కృష్ణచైతన్య, డాక్టర్ ప్రతాప్‌లు వైద్య సేవలందించారు.

## దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రై డే

విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త: దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కోసం డ్రై డే ఫ్రైడే నిర్వహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పబ్లిక్ హెల్త్ సిబ్బంది ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలు దోమల బారిన



పడకుండా ఉండేందుకు ఏఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు వారి ఇళ్లల్లో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బోండాలు పాత టైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఎఎన్‌యంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ స్వంత వాహనాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త: నగరపాలక సంస్థ వారి స్వంత వాహనాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, అద్దెకు తీసుకునే వాహనాలైనా ఏజెన్సీ వారి సమన్వయంతో కండిషన్‌లో ఉండేటట్లు ఎప్పటికప్పుడు చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన పర్యటనలో భాగంగా లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఎఎస్‌రామారావు రోడ్డు, రమేష్ హాస్పటల రోడ్డు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఆటో నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, పటమట హైస్కూలు రోడ్డు, పంట కాలువ రోడ్డు, మహాత్మాగాంధీ రోడ్డు, ప్రాంతాలన్నీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తొలుత ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు.



ప్రమాదాలు జరుగకుండా తక్షణ చర్యలు తీసుకోవలని అధికారులను ఆదేశించారు. వాహనాల నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. అద్దెకు తీసుకునే వాహనాలైనా ఏజెన్సీ వారి సమన్వయంతో కండీషన్‌లో ఉండేటట్లు ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లబ్బీపేట, వాటర్ ట్యాంకు రోడ్డులో మరుగుదొడ్ల, మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, రమేష్ హాస్పటల్ రోడ్డు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డులో ఉన్న గుంతలను త్వరగా పూడ్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పటమట హైస్కూలు రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మొక్కలను నాటి హరితాన్ని పెంచాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్‌ని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె.షమ్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్

కొల్లిపర, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని బొమ్మువానిపాలెం, కొల్లిపర, మున్నంగి, వల్లభాపురం, అన్నవరం తదితర గ్రామాల్లో ఇసుక రీచ్‌లో ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బొమ్మువానిపాలెం ఇసుక రీచ్ నుంచి హనుమాన్ పాలెం గ్రామానికి చెందిన ముప్పవరపు శైలేష్‌రెడ్డి ట్రాక్టర్ ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుకను తెనాలి అక్రమంగా తరలించడంతో దావులూరు అడ్డరోడ్డు వద్ద సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రహదారి భద్రతతోనే స్వర్ణాంధ్ర కల సాకారం

### జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త: 2024తో పోలిస్తే 2025లో ఎన్టీఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ(డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ) సమావేశంలో సిపి రాజశేఖరబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1343 ఉండగా, ఈ సంవత్సరంలో 918కి తగ్గిందన్నారు. మరణాలలోనూ తగ్గుదల కనిపించిందని, 432 నుంచి 317కి తగ్గాయని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో కలిసి చేపట్టిన చర్యల వల్ల ఈ పురోగతి




సాధ్యమైందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మూడో వంతు ప్రమాదాలు, మరణాలు ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నా యని చెప్పారు. జాతీయ రహదారిలో ఎన్‌హెచ్ 65లో 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రహదారులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) తెలిపి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్ లోడ్‌తో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలలో భాధితులను రక్షించిన వారిపై ఎలాంటి సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయరని, పోలీసు విచారణ పేరిట ఇబ్బందులు ఉండవని చెప్పారు. అలాంటి ప్రాణదాతలను సత్కరించాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. రహదారి ప్రమాదాల నివాటనలో ఎన్జీఓలు భాగస్వాములు కావాలన్నారు. విజయవాడ సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ భవానీపురం, ఇబ్రహీంపట్నం, పటమట, కంచికచర్ల, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. బస్టాండ్, బెంజి సర్కిల్, రామవరప్పాడు తదితర ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్‌స్పాట్స్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పౌరులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కొత్త యాప్‌ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బైపాస్ అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారిలో ద్విచక్ర వాహనదారులు 202 మంది ఉండగా, పాదచారులు 102 మంది ఉన్నారని చెప్పారు. గతేడాదిలో పోలిస్తే ప్రమాదాలు, మరణాలు తగ్గాయని రానున్న సంవత్సరంలో మరణాలను బాగా తగ్గించాలన్న లక్ష్యంతో పనిచేయాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులలో శిక్షల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, డీసీపీ (ట్రాఫిక్) షేక్ షరీన్ బేగం, డిఆర్‌ఎస్‌సి సభ్య కార్యదర్శి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ జివి భాస్కరరావు, డిపిఒ లావణ్య, డీఈఓ సుబ్బారావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సుమన్, వీడు ఎన్జీవో డైరెక్టర్ ఎం.వాసు, పోలీస్, రవాణా శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చు

### - ఎంపిపి భీమవరపు పద్మావతి

కొల్లిపర, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : విద్యార్థులు పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉందని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గ్రామాల్లో ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు,



ప్రజా ప్రతినిధులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడంతో పాటు ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఎప్పుడూ గమనిస్తూ ఉండాలన్నారు. తహశీల్దార్ సిద్ధార్థ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ పిల్లి రాధిక, ఇన్‌చార్జి ఎంపిడివో భార్గవ్, ఎంఈవో ఝాన్సీలత, గ్రామ పెద్దలు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, దాసరి నరసయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

కొల్లూరు, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పాటుకు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు దోహదపడతాయని దోనేపూడి సెక్టార్ సూపర్‌వైజర్ ఫజరున్నీసా అన్నారు. శుక్రవారం హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంలో ఫజరున్నీసా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం కలసి పని చేయడం ఎంతో



ముఖ్యమన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు మంచి ఆహారం అందించడం లాంటి సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రపంచంతో పోటీపడాలి

### :పాఠశాల పండుగలో నాదెండ్ల

తెనాలి టౌన్ డిసెంబర్5(ప్రభాతవార్త): ప్రపంచంతో పోటీ పడాలని విద్యార్థులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల గ్రామం అంగల కుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



3.0)నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నాదెండ్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో 3వ తరగతి విద్యార్థిని ఛాశ్రీన్ ప్రసంగం ఆహుతులను ఆకట్టుకుంది. ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై చిన్నారి ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించిన మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అభినందించారు. టెక్నాలజీని ఉన్నతికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మీ చుట్టుప్రక్కల వాతావరణాన్ని గమనించండి, సమాజానికి ఉపయోగపడే అంశాలను స్వీకరించాలన్నారు. గ్రామానికి ఏ విధంగా ఉపయోగపడగలమో ఆలోచించాలన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ మరియు లైబ్రరీ భవనాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. పిఎంశ్రీ పాఠశాల కింద మంజూరైన నూతన భవనాన్ని ప్రారంభించారు రు.38.68 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కెమిస్ట్రీ ల్యాబ్ మరియు లైబ్రరీ రూమ్లను పరిశీలించారు. సమావేశం అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలు సమస్యలు అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా మధ్యాహ్న భోజన పథకంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని, రైతులు పండించిన బిపిటి బియాన్ని మధ్యాహ్న భోజన పథకానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆకతాయిల వేధింపులపై ఇంటర్ చదువుతున్న విద్యార్థిని మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఫిర్యాదు చేసింది విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేస్తున్న సమయంలో మంత్రితో ఆమె మాట్లాడుతూ తెనాలి నుండి కాలేజీకి వెళ్లి వచ్చే సమయంలో అంగలకుదురు సెంటర్లో కొందరు ఆగతాయిలు వేధిస్తున్నారని తెలిపింది వెంటనే మంత్రి మనోహర్ వెంటనే పోలీసులను పిలిపించి మఫ్టీలో నిఘా పెట్టి ఆకతాయిలను అరికట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో 1049 పాఠశాలలుతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదిక ను ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో, సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లావిద్యా శాఖధికారి సివి.రేణుక, డిడిఓ కుసుమ శ్రీదేవి, ఉపవిద్యాశాఖ అధికారి జి.శాంతకుమారి, సమగ్ర శిక్షణ సంచాలకులు ఐ.పద్మావతీ, సర్పంచ్ రామలక్ష్మి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మోసంచేసే వారిపై ఫిర్యాదు చేయాలి:మంత్రి అనగాని

రేపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:రేపల్లె నియోజకవర్గంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లర్లకు ఎట్టి పరిస్థితులలో నగదు చెల్లించి మోసపోరాదని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా డబ్బు కోసం డిమాండ్ చేస్తే వెంటనే రైతులు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. రేపల్లె ఆర్డీఓ(ఫోన్:8712655890) లేదా తన కార్యాలయానికి(ఫోన్:8985649598) ఫిర్యాదు చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు. ముఖ్యంగా తెలుగుదేశం గ్రామ, మండల స్థాయి నాయకులు విధిగా



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు నష్టపోకుండా చూడాలని ఆయన కోరారు.

## రహదారి భద్రత,డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై శిక్షణా కార్యక్రమం

తుళ్ళూరు, డిసెంబర్ 05, ప్రభాతవార్త : అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏఐయుడిపి) అమలు కార్యకలాపాల్లో భాగంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించేందుకు రాయపూడి సిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో ఫస్ట్ ఫ్లోర్ సమావేశ మందిరంలో ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెనీ స్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, సీఆర్డీఏ, ఎడిసిఎల్, కాంట్రాక్టర్స్ సిబ్బందికి రహదారి భద్రత, డిఫెన్సివ్ డ్రైవింగ్ పై శుక్రవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ ప్రాజెక్టుల్లో రోడ్డు ప్రమాదాలను జీరోకు తగ్గించడం, ప్రమాదాలకు గురయ్యే వారి రక్షణ ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏరా ్పటు చేశారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్దతులు, భవనాలు, భారీ భవన సముదాయాల నిర్మాణ దశలో పాటించాల్సిన రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణకు పాటించాల్సిన విధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమాన్ని పిజిఎంసి రోడ్డు భద్రత నిపుణులు అరుణ్‌కుమార్ గాజుల, పిఎంసి రోడ్డు భద్రత నిపుణులు ఎగ్గా కిరణ్‌కుమార్ నిర్వహించగా సిఆర్డీఏ తరపున కార్మిక కమీషనర్ అనితావాణి భూపతి, గుడివాడ గోపికృష్ణ, బోయ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఘనంగా తిరుప్పాణాళ్వార్ తిరునక్షత్ర వేడుకలు

గుంటూరు విద్య డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నిత్యదాస సాంప్రదాయ పరిరక్షణా సమితి ( తిరుప్పాణీయం) వారిచే గుంటూరు నగరంలోని చుట్టుగుంట శ్రీశ్రీశ్రీ పోలేరమ్మతల్లి దేవస్థానం నందు తిరుప్పాణీయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రనలుమూలల నుంచి సుమారు 300 మందికి పైగా నిత్యదాస అర్చక పురోహిత హరిదాసులు పాల్గొని, సామూహిక సంకీర్తనాగానముతో , ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో శ్రీవైష్ణవ ఆళ్వారులలో ఒకరైన తిరుప్పాణాళ్వార్ వారికి తిరునక్షత్ర వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సకల కళాకారుల సంక్షేమ సంఘ నాయకులు విచ్చేసి, 155 మంది హరిదాసులకు కళాకారుల గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సకల కళాకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ దువ్వి రామారావు గారు మాట్లాడుతూ, ప్రతి పేదకళాకారుడికి ఆర్థికపరంగా అండగా ఉంటామని, హరిదాసులందరికీ కళాకారుల పెన్షన్ ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు, తిరుప్పాణీయం ఆచార్యులు శ్రీమాన్ శ్రీనివాస పెరుమాళ్ మాట్లాడుతూ " రాష్ట్రంలోని హరిదాసులందరూ ఒక తాటిపైకి వచ్చి, కళాకారుల గుర్తింపు కై పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ గెజిట్ లో " నిత్యదాసులు" అనే పేరు కూడా నమోదు చేయాల్సిన అవసరం ఉందని, దానికోసం సంఘటిత పోరాటం త్వరలో ప్రారంభమవుతుందని తెలియజేశారు.

## సర్పంచ్ వెంకటేశ్వర్లు అంతిమయాత్రలో పాల్గొన్న చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ, డిసెంబర్5, ప్రభాతవార్త: శావల్యాపురం మండలం వయ్యకల్లు గ్రామ సర్పంచ్ గోనుగుంట్ల వెంకటేశ్వర్లు మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు సందర్శించి ఘన నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి...

వినుకొండ, డిసెంబర్5, ప్రభాతవార్త: ఎస్టీయూ ఏరియా సమావేశం స్థానిక 11వ వార్డు పాఠశాలలో శుక్రవారం జరిగింది. వేముల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎల్వి రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రజిత్‌యాదవ్, మండల ఎంఈవో జప్రుల్లాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు



పరిష్కరించడంలో ఎస్టీయూ ముందుండి పోరాడుతుందన్నారు. ఎస్టీయూ అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలు పరిష్కరించడం జరిగిందని సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. అనంతరం ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు యేసయ్య, రామకోటయ్య, సుభాని, బాలకృష్ణ, రాజేశ్వరరావు, సురభి నాగరాజు, కృపదాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మెగా పీటీఎంలు దోహదం: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ, డిసెంబర్05, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి లోకేష్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్‌లు విద్యావ్యవస్థలోనే కొత్త విప్లవానికి నాంది కాబోతున్నాయని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని



ఏ.కొత్తపాలెం గ్రామంలోని జెడ్పి స్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో జీ.వీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి లోకేష్ చేపడుతున్న సంస్కరణల వల్ల విద్యారంగం గాడినపడిందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ ఆలపాటి:

తెనాలి టౌన్ డిసెంబర్5(ప్రభాతవార్త):రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం, ప్రతి శుక్రవారం నియోజకవర్గస్థాయిలో నిర్వహించే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో శుక్రవారం తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మాజీమంత్రి, శాసనమండలి సభ్యులు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ప్రజల నుండి పలు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15మంది తమ అర్జీలను అందించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్రికటిన అర్జీదారులకు తగు విధముగా న్యాయం చేస్తానని భరోసా కల్పించారు. అనంతరం ఆలపాటి మాట్లాడుతూ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సత్వర పరిష్కారాన్ని కోసం ఎల్లవేళలా తన కార్యాలయం సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, ప్రతిశుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు ఎండి.ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, పలువురు సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థుల పురోగతి ప్రతి ఒక్కరి బాధ్యత

భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 5, ప్రభాతవార్త:విద్యార్థుల పురోగతి ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. భట్టి ప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి పురోగతిని ఉపాధ్యాయుల ద్వారా తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన మూల్యాంకన పుస్తకాల ద్వారా పరీక్షలు నిర్వహించడం తల్లిదండ్రులకు చూపించడం ద్వారా పిల్లల ప్రోగ్రెస్ తెలుసుకోవచ్చన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో పిల్లల విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేథో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగాలలో వారి ప్రతిభ, క్రీడలలో రాణించడం వంటి అనేక అంశాలను నమోదు చేయటం జరుగుతుందని శ్రీనివాసరావు వివరించారు. లీప్ యాప్ ద్వారా విద్యార్థుల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించవచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శాంతలక్ష్మి, కోటేశ్వరమ్మ, పాఠశాల కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ అత్తోట సుగుణ కుమారి, ప్రధానోపాధ్యాయుడు చందలూరు రామకోటేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండలంలోని సూరేపల్లిలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పడవల కిషోర్, బి.వాసుదేవమూర్తి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ఐలవరం, పల్లెకోన, ఆళ్ళమూడి, రాచూరు, పెదపులివర్రు, గుత్తావారిపాలెం, ఓలేరు, వెల్లటూరు, చింతమోటు, పెదలంక, పెసర్లంక, గొరిగపూడి, వరికూటివారిపాలెం, కోనేటిపురం, వేమవరం ప్రాంతాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు జరిగాయి.



## ధనుర్మాస కార్యక్రమాలు నిర్వహించాలి

రేపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:ధనుర్మాసం సందర్భంగా భక్తులు మేలుకొల్పులు, నగర సంకీర్తనలు నిర్వహించుకోవాలని బాపట్ల జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఒకటవ వార్డు సీతారామాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 16వ తేదీ నుంచి నెల రోజుల పాటు ధనుర్మాసం కార్యక్రమాలు జరుపుకోవాలన్నారు. 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ధర్మ రక్ష దినోత్సవాన్ని జరుపుకుంటూ స్వామి శర్ధానంద, స్వామి లక్ష్మణానంద సరస్వతిలను స్మరించుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో ధర్మరక్షా దినోత్సవాలు ధార్మిక సమితి ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశం కరరావు, సబ్‌డివిజన్ ప్రచారక్ జంగం శ్యాంప్రసాద్, చింతల మురళీకృష్ణ, మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, శొంఠి బాబూరావు, నంబూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

6MN 8_6MN 8.qxd 12/6/2025 1:25 AM Page 1



## నగరంలో చికెన్ వ్యర్థాలు అనధికార తరలింపుదారులపై చర్యలు ..

**- జిఎంసి నుంచి నిర్దేశిత టెండర్ అనుమతి పొందిన ఏజెన్సీ వారు మాత్రమే సేకరించాలి.. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 5 ( ప్రభాతవార్త ) : గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో చికెన్ వ్యర్థాలు అనధికారికంగా తరలింపు దారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు



హెచ్చరించారు. జిఎంసి నుంచి నిర్దేశిత అనుమతి పొంది, దండలు దక్కిస్తున్న ఏజెన్సీలకు చెందిన వారు మాత్రమే ఈ వ్యర్థాలను సేకరించాలని స్పష్టం చేశారు. శుక్రవారం కార్పొరేషన్ లోని తన చాంబర్లో చికెన్ స్టాల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో, ప్రజారోగ్య విభాగం అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరంలో చికెన్, మటన్, చాపలు అమ్మకాలు నిర్వహించే షాపుల యజమానులు వాటిలో వచ్చే వ్యర్థాలను అనధికార వ్యక్తులకు ఇవ్వటానికి వీలు లేదని, కార్పొరేషన్ అనుమతి పొందిన వారికి మాత్రమే అప్పగించాలని సూచించారు. మరో మారు అన్ని విభాగాలకు చెందిన అధికారులు మరో మారు అన్ని విభాగాలకు చెందిన అధికారులు, వ్యర్థాలు సేకరించి ఏజెన్సీ లోకి చెందిన, చికెన్, మటన్, చేపల విక్రయాల షాపుల యజమానులతో సమైక్యంగా సమావేశ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ శాంతి కళ, వి ఏ ఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, సానిటరీ సూపర్వైజర్ అయూబ్ఖాన్, జిల్లా బాయిలర్ చికెన్ స్టాల్ ప్రెసిడెంట్ కిషోర్, పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కిషోర్, జాకీర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు... పారిశుధ్య పనుల్లో నిరక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు... నగరంలో చేపట్టిన పారిశుధ్య పనుల్లో నిరక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత ఏరియాలకు చెందిన కార్యదర్శులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. నగర పర్యటనలో భాగంగా శుక్రవారం జై కేసీ కాలేజీ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఆర్టీసీ కాలనీ, బాలాజీ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పనులతో పాటు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. నగరంలో మెరుగైన పారిశుధ్యం కోసం పిన్ పాయింట్ ప్రకారం పనులు చేపట్టాలన్నారు. ఈ పనులపై శానిటరీ కార్యదర్శి, సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. చెత్త తొలగించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, పెద్ద తొలగింపులో నిరక్ష్యం వహించి, కాలువలను శుభ్రం చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్.

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 5ఆరుగురు పేకాట రాయుళ్ల ను నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి5 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం,34,310 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చుట్టుగుంట వద్ద విజయకృష్ణ రెసిడెన్సి అపార్ట్మెంట్లోనీ ఒక ఆఫీసులో పేకాట ఆడుతున్నారని టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారాన్ని శీతీ ది। తెలియపరిచిటాస్ఫోర్స్ ది। ఆదేశాల మేరకు నగరంపాలెం పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వారిపై రైడ్ నిర్వహించడం పోలీసు అధికారులు తెలిపారు

## బూట్ కాలుతో విద్యార్థులను తన్నిన ఉపాధ్యాయుడు సస్పెండ్

గుంటూరు విద్య డిసెంబర్ 5 ప్రభాతవార్త :గుంటూరు ఏటి అగ్రహారం లోని ఎస్ కే బి ఎం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరుగుతున్న సమయంలో ఆ స్కూల్లో గణితం బోధించే స్కూల్ అసిస్టెంట్ ఎం పీ సుబ్బారావు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించడం, బూట్ కాలుతో తన్నడం, లాంటి చర్యలకు పాల్పడడంతో ఆ ఉపాధ్యాయుడిని గుంటూరు జిల్లా డీఈవో సి వి రేణుక సస్పెండ్ చేశారు. విద్యాహక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘించి విద్యార్థులపై చేయి చేసుకోవటం, గిచ్చటం, బూట్ కాలుతో తొక్కి అమానుషంగా ప్రవర్తించడం లాంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ ఆ ఉపాధ్యాయుడిని విధులు నుండి వెంటనే తొలగించడమైనదని, సంఘటనపై తదుపరి శాఖపరమైన విచారణకు ఆదేశించడం అయినదని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక తెలిపారు.

## పిల్లల భవితకు తల్లిదండ్రులు, టీచర్స్ వారధి..

**- స్ఫూర్తిదాయకమైన ఒక తండ్రి కథ చెప్పి ఆలోచింపజేసిన ఎమ్మెల్యే**

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 5,ప్రభాతవార్త: విద్యార్థుల సామర్థం తెలుసుకునేందుకు వారధిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ దోహదం చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులోని గవర్నమెంట్ బాలుర హైస్కూల్, కొత్తపేట కసయమ్మ హైస్కూల్, ఉమెన్స్ కాలేజీలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన మహోన్నత కార్యక్రమం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అని కొనియాడారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకే ఇది సరైన వేదికని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విద్య, ప్రవర్తన వంటి అంశాలు పాఠశాల, ఇంటికి మధ్య ఉన్న సమన్వయంపై ఆధారపడి ఉంటాయని స్పష్టం చేశారు. అందుకే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ప్రిన్సిపాల్ తరచుగా తల్లిదండ్రులను పిలిచి మాట్లాడుతూ ఉండాలని సూచించారు. ఆయా విద్యా సంస్థల్లో ఎలాంటి అవసరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు బోధనకే పరిమితం కాకుండా విలువలు, క్రమశిక్షణ, బాధ్యతలనూ అక్షరాలతో కలిపి నేర్పించాని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఉన్నతమైన దారుల వైపు నడిపించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ఒక విద్యార్థిని తండ్రి గురించి చెప్పిన మాట అక్కడ వచ్చిన తల్లిదండ్రుల్లో స్ఫూర్తినింపింది. నిరక్షరాస్యుడైన తండ్రి తమ కూతురును స్కూల్ లో వదిలిపెట్టేటప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడేవారని, తమ కుమార్తె ఎలా చదువుతుందని విచారించి వెళ్ళేవారని తెలిపారు. అలా తెలుసుకుని తమ కూతురు బంగారు భవిష్యత్తు అందించారని వివరించారు. ఆ విద్యార్థి ఇప్పుడు రేడియాలజిస్ట్ గా ఉద్యోగం పొంది నెలకు రూ.12 లక్షల వేతనం తీసుకుంటుందని తెలిపారు. అలా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల గురించి తెలుసుకుంటూ వారు ఎలాంటి అంశాలపై దృష్టి పెడుతున్నారో అర్థం చేసుకోవాలన్నారు. అప్పుడే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని స్పష్టం చేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేస్తూ పాఠశాలలో వసతులు, వారి ప్రోగ్రెస్ వంటి అంశాల గురించి చర్చించారు. అక్కడ నుంచి తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలు ఏ రంగంలో ఆసక్తి ఉన్నారో గమనించి ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువలూరి పద్మావతి, డిప్యూటీ మేయర్ షైక్ సజీలా, కార్పొరేటర్ నూతన, కొనకళ్ల సత్యం, పోతురాజు చంద్రశేఖర్, వెంకట్ కొత్తూరి, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, కసక్కాయల రాజకుమారి, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ ఖుద్దూస్, మండవ శ్రీనివాస్, భార్గవ్, విజయ్ గుప్తా, సుబ్రహ్మణ్యం, ఫిరోజ్, ఫరూక్, ఎంతట ఖుద్దూస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలి

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



గుంటూరు, డిసెంబరు 5 : వివిధ పథకాల క్రింద మంజూరైన యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రోత్సాహక మండలి డి.ఐ.ఇ.పి.సి సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎపిఐఐసి భూములకు సంబంధించిన??త్వరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాటు చేస్తున్న యూనిట్లకు రుణాలు అందించడంలో బ్యాంకులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయడం జరుగుతుందని, వాటికి రుణాలు మంజూరు చేసి యూనిట్లు ప్రారంభం కావడానికి సహకరించాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బందిట్లు మాట్లాడుతూ గత నెల రోజుల కాలంలో 1047 దరఖాస్తులు అందగా 969 దరఖాస్తులకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఎ.వి. నజీనా బేగం, పర్యాటక శాఖ అధికారి రమ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య పాల్గొన్నారు.

## బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య డిసెంబర్ 5 ప్రభాతవార్త :అగ్నిపర్వతం బద్దలయ్యే అంశాన్ని నేపథ్యంగా తీసుకొని ప్రాజెక్టుగా తయారుచేసిన లావా ఎలా బయటకు వెడలి ముఖందో అనే విషయాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ప్రదర్శించిన బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పూర్ణ ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పేరెంట్స్ మీట్ లో అభినందించారు. అందే సజీవ్ కుమార్ తదితరులు విద్యార్థుల బృందంగా ఏర్పడి తయారుచేసిన ఈ ప్రాజెక్టును పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు వీక్షించి ఆయా విద్యార్థులను అభినందించారు మెచ్చెత్తారు. మీట్ ఇటు హైస్కూల్ స్థాయి విద్యార్థులకు అటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయా ఉపాధ్యాయులు వేరువేరుగా నిర్వహించారు.

## విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమన్వయం అత్యంత కీలకం ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 5,ప్రభాతవార్త:గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఏటి అగ్రహారం పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని ఎన్.సీసీ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 ద్వారా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంచి విద్యార్థుల విద్యా పురోగతిని సక్రమంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చర్యలు ఎంతో ప్రశంసనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కొత్త పాఠ్యపుస్తకాలలో లింగ సమానతను ప్రతిబింబించే విధంగా చేసిన మార్పులు విద్యార్థుల్లో సరైన దృక్పథాన్ని పెంపొందిస్తాయని చెప్పారు.స్కూల్ పై తల్లిదండ్రుల అభిప్రాయాలు అత్యంత విలువైనవని, పిల్లల పర్యవేక్షణ ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, హోం వర్క్, క్రమశిక్షణ, మొబైల్ వినియోగం, ప్రవర్తన వంటి అంశాల్లో తల్లిదండ్రులు సరైన దృష్టి పెట్టాలని సూచించారు. 76శాతం ఉత్తీర్ణత సాధించిన ఈ పాఠశాల 85-90శాతం పైగా లక్ష్యంగా పెట్టుకొని ర్యాంకులు మరింత పెంచాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ప్రిన్సిపాల్స్, టీచర్స్, విద్యార్థులను కోరారు.కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ పై గళ్ళా మాధవి ప్రత్యేకంగా స్పందిస్తూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సివిక్ సెన్స్ పెంచేందుకు నారా లోకేష్ ప్రారంభించిన ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ స్కూల్ నుంచి కూడా భవిష్యత్‌లో ఎమ్మెల్యేలా ఎదిగే నాయకులు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న తాగునీటి ప్యూరిఫయర్, టాయిలెట్స్, క్లాసులు, గ్రౌండ్ వంటి సమస్యలను త్వరలో పరిష్కరించి ఈ స్కూల్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు. టెన్త్ క్లాస్ మరియు నైన్త్ క్లాస్‌లలో ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలను జూన్ నెలలో ప్రత్యేక ట్రిప్‌కు తీసుకెళ్తామని ప్రకటించి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు. చివరిగా తల్లిదండ్రులు పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచి, బాధ్యతతో పెంచాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో అడకా పద్మావతి, తుమ్మల నాగేశ్వరరావు, అడక శ్రీను, గొర్ల మల్లేశ్వరి, దాసరి వెంకటేశ్వరరావు,ఖాజా వలి, పఠాన్ అస్మా తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 5,ప్రభాతవార్త:గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నేతాజీ నగర్, ఎస్‌విఎన్ కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, ముత్యాలరెడ్డి నగర్ సహా 39, 42, 43 డివిజన్లలో మొత్తం రూ.3 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్స్, సిసి రోడ్లు, సిసి కల్వర్ట్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వర్షాల సమయంలో లోలైనింగ్ ప్రాంతాల్లో నీటి నిల్వ, మురుగు సమస్యలతో బాధపడుతున్న ప్రజల ఇబ్బందులను



గుర్తించి, స్థానిక కార్పొరేటర్లు వేములపల్లి శివప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు విజ్ఞప్తి మేరకు వెంటనే అంచనాలు తయారు చేసి ఈ అభివృద్ధి పనులకి ఆమోదం పొందినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కాంట్రాక్టర్లు నెల నుండి నెలన్నరలోపే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి-సంక్షేమాలను రెండు కళ్లుగా చేసుకుని ప్రజల శ్రేయస్సు కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య, మూల్పురి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రష విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు: యాగంటి

మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పుటు చేటుచేసుకున్నాయని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలోని 1, 2 వార్డుల్లో ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలల్లో నిర్వహించిన మెగాపేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ... 2029 నాటికి




దేశంలో ఏపీ విద్యావ్యవస్థని నెంబర్-1గా తీర్చిదిద్దడమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచి, వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా విద్యారంగంలో పెనుమార్పులకు లోకేష్ నాంది పలికారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల వల్ల ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ఎదిగాయన్నారు. 2025 పది ఫలితాలు అందుకు నిదర్శనమన్నారు. పల్నాడు జిల్లాలోనే పదో తరగతి ఫలితాల్లో ఫస్ట్ ర్యాంకు ఒప్పిచర్ల గ్రామ విద్యార్థిని 598 మార్కులతో సాధించిందని గుర్తు చేశారు. ఉత్తీర్ణతా శాతం పెరిగిందన్నారు. కొడుకుతో సమానంగా కూతుర్ని కూడా చదివించాలని మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా ముందంజలో ఉన్నారన్నారు. విదేశాలకు ప్రభుత్వ టీచర్లను పంపించి అక్కడ జరుగుతున్న విద్యావ్యవస్థని పరిశీలించి మంచి విద్యని మన రాష్ట్రంలో అమలుపరచాలన్నారు. విద్యార్థులను ప్రపంచంలో అన్ని దేశాల విద్యార్థులతో పోటీ పడేలా విద్యాబోధన చేయడమే లోకేష్ ఆశయమన్నారు. విద్యారంగాన్ని పటిష్టం చేసేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేశారన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. విద్యాప్రమాణాలు పెంచడమే లోకేష్ ముఖ్య ఉద్దేశమని యాగంటి పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కేశవరెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ ఛైర్మన్ శాంత కుమారి, కొమెర శివ, వార్డు కౌన్సిలర్ గట్ల కోటిరెడ్డి, గొబ్బూరి ఏడుకొండలు, బచ్చు శ్రీను, గోలి వెంకటేశ్వర్లు, పిన్నంశెట్టి కృష్ణ, చెన్న, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ జూనియర్ కళాశాలలో ఆత్మీయ సమావేశం



మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త: పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాచర్ల ప్రతిభ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ నాగూర్‌వలి మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కాలేజీ వైపు ఒక్క అడుగు, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల భవిష్యత్తు కోసం వారి ఉన్నతి కోసం కష్టపడి చదివిస్తున్న సందర్భంగా విద్యార్థులు కూడా తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని ఉపాధ్యాయులు నేర్పించే పాఠాలను శ్రద్ధగా విని పోటీ పరీక్షల్లో రాణించి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి. ఈ వయసులో వచ్చే చెడు ఆలోచనలకు దూరంగా ఉండి లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని అధిగమించాలన్నారు. లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తెచ్చేలా విద్యార్థులు ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు మెగా పేరెంట్స్ మీటింగ్: మున్సిపల్ ఛైర్మన్

మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకుని విద్యానాణ్యత, అభ్యాస పురోగతి, భవిష్యత్తు లక్ష్యాలు సంస్కరణపై చర్చించేందుకు మెగా పేరెంట్స్ మీటింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాణి విద్యానికేతన్ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాలుగు గోడల



తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మించబడుతుందన్నారు. ఆర్థిక అసమానతలు తొలగాలంటే విద్యాభివృద్ధి ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు నగదు అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న వాణి విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం, విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అమోఘమన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.వి.రమణ, డైరెక్టర్ కె.అంజనీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉన్నతునిగా తీర్చిదిద్దేది చదువే

**- చదువే తరగని ఆస్థి - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్**

చింతలపూడి(పొన్నూరు), డిసెంబర్ 5,ప్రభాతవార్త: మానవుని ఉన్నతునిగా తీర్చిదిద్దేది చదువేనని, ఆ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఇక్కడే ఏడవ తరగతి వరకు విద్యనభ్యసించానన్నారు. ఆ రోజుల్లో తల్లిదండ్రులు మా పిల్లలను దండించైనా చదువు



చెప ్పండి అనేవారని, ప్రస్తుతం తల్లిదండ్రులు మాత్రం మా పిల్లలను దండించవద్దంటున్నారన్నారు. ఆస్థి ఉన్నా లేకపోయినా చదువే మనకు ఉన్న ఆస్థి అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. చదువు ఉంటే మనం ఎక్కడికి వెళ్ళినా బ్రతకవచ్చున్నారు. సరస్వతీదేవి మనకు ప్రసన్నం అయితే సంపద తనంతట తానే వస్తుందన్నారు. సమాజంలో గుర్తింపు పొందాలన్నా, అసమానతలు తొలగాలన్నా చదువే ముఖ్యమన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉన్నత స్థాయిలో ఉండాలనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆకాంక్ష అని, అదే విద్యార్థులు ఇచ్చే గౌరవమన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల కృత్యాలను, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, సరైన మార్గంలో వెళ్ళే విధంగా చూడాలన్నారు. సమావేశంలో కొంతమంది తల్లిదండ్రులు స్కూల్ జోన్ పరిధిలో వేగనిరోధకములు(స్పీడ్‌బ్రేకర్లు) ఏర్పాటు చేయాలని, ఆటస్థలానికి మెరకవేసి, చదును చేయాలని, సైకిల్‌స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ధూళపాళ్ళ నరేంద్రకుమార్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారులు దూపం రాజు, కొల్లి విజయభాస్కర్, ప్రధానోపాధ్యాయుడు ధూళిపాళ్ళ రమేష్‌బాబు, నాయకులు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, దేశింశెట్టి సూర్య, తానికొండ దుర్గయ్య, గురుబాలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారం

**- నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ కంభంపాటి శ్రీనివాస్**



పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజీఆర్ఎస్)కు వచ్చే భూ సంబంధిత సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ కంభంపాటి శ్రీనివాస్ చెప్పారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అక్టోబరు నెల నుండి ఇప్పటి వరకు 49 భూ సంబంధిత పరిష్కారానికి పీజీఆర్ఎస్‌లో అర్జీలు అందినట్లు, వాటిలో ఇప్పటి వకు 29పరిష్కారం అయ్యాయన్నారు. మిగిలిన సమస్యలు పరిష్కార దశలో ఉన్నట్లు చెప్పారు. పెదకాకాని మండలంలో 24 అర్జీలు, చేబ్రోలు మండలంలో 11, పొన్నూరు మండలంలో 14 అర్జీలు వచ్చాయని, వీటిలో 10 అర్జీలను పరిష్కరించినట్లు చెప్పారు. పిజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకే నియోజకవర్గానికి ఒక డిప్యూటీ కలెక్టర్ స్థాయి ఉద్యోగిని నియమించడం జరిగిందన్నారు. ప్రజలు కూడా తమ భూ సమస్యల పరిష్కారానికి పిజీఆర్ఎస్‌లో అర్జీని అందజేసి, అందుకు సంబంధించిన రశీదును పొందాలన్నారు. రశీదు పొందినట్లయితే మన సమస్య ఏ స్థాయిలో పరిష్కారానికి ఉందో తెలుసుకునే వీలుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ పిజీఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగే పీజీఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యం విక్రయించుకోవాలి

**- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ**

పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త: రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించుకొని గిట్టుబాటు ధరను పొందాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ రైతులను కోరారు.



మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో పర్యటించి రైతులను చైతన్య పరిచారు. రైతులు ఆరబోసిన ధాన్యం కళ్లాలను సందర్శించి తేమశాతం 17లోపు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తుంటే దళారులకు ఎందుకు తక్కువకు విక్రయించుకొంటున్నారని రైతులను అడిగారు. ఆరుగాలం కష్టించిన రైతులు దళారులకు ఉత్పత్తులను విక్రయించి నష్టపోవద్దని కోరారు. 75కిలోల బస్తాకు రూ.1792, ప్రభుత్వం చెల్లిస్తుంటే దళారులకు రూ.1250, రూ.13వందలకు విక్రయించుకోవద్దన్నారు. గోతాలు, కూలీల ఖర్చు, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన 24గంటల్లోపే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. ఇకపై తుఫాను హెచ్చరికలు ఏమీ లేవని, గ్రామ, మండలస్థాయిఓ అధికారులందరూ విస్తృతస్థాయిలో రైతులందరికీ అవగాహన కల్పించి రైతు సేవా కేంద్రాల ద్వారానే రైతులు ధాన్యం విక్రయించుకునేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సీతారామాంజనేయ,కుమార్ రైస్ మిల్లులను సందర్శించారు. కస్టోడియన్ ఆఫీసర్లతో మాట్లాడారు. ట్రక్ షీట్ జనరేట్ చేసిన ట్రక్కులు అన్నీ సకాలంలో మిల్లులకు చేరుతున్నాయా..?లేదా..? అని అడిగి తెలుసుకొన్నారు. రైతు సేవా కేంద్రంలోనూ, రైస్ మిల్లులోనూ ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. గోతాలు కూడా అవసరమైనన్ని రైతు సేవా కేంద్రాలకు అందిస్తున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి పర్చూరి కోమలి పద్మ, తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఘనంగా పేరెంట్స్‌డే కార్యక్రమాలు

విజయపురిసౌత్, డిసెంబరు 5 ప్రభాతవార్త: పలు పాఠశాలల్లో మెగా పేరెంట్స్‌డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాగర్ క్యాంపు-1, 2 పాఠశాలలు, లంకమోడు పాఠశాలకు ముఖ్యఅతిథులుగా విజయపురిసౌత్ టౌన్ ప్రెసిడెంట్ బొల్లా చౌదరి, సీనియర్ నాయకులు ఆడెపు కోటయ్య, బొబ్బిలి చంద్రశేఖర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు



మాట్లాడుతూ ప్రభుత్వ విద్యలో వినూత్న సంస్కరణలతో అనేక పథకాల ద్వారా విద్యా ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణ అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం మాచర్ల మండల తాత్కాలిక విద్యాశాఖాధికారి కోట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నారని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంత అవసరమో వివరించారు. క్యాంపు-1 పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన విద్యార్థులను ప్రతిరోజూ పాఠశాలలో ఉపాధ్యాయులు ఏమి చెబుతున్నారో అని పిల్లలను అడగాలని, వారు ఏమి నేర్చుకున్నారో తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసికట్టుగా ఉండి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ ఛైర్మన్ రాంచంద్ నాయక్, బొబ్బిలి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0

నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త ::స్థానిక శ్రీ సుబ్బరాయ నారాయణ కళాశాల లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 ను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్ గారు, సెక్రటరీ కరస్పాండెంట్ మరియు నరసరావుపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా గారు పాల్గొన్నారు. కపలవాయి విజయ కుమార్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాదు, వారికి వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా మారేందుకు అవసరమైన వాతావరణాన్ని అందిస్తోందన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలు మా విద్యా విధానాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయిని అన్నారు.

6-12Pg5exJ 9_6-12Pg5exJ.qxd 05/Dec/25 11:29 PM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళులర్పిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

## రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి
# పుతిన్ ఘన నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత పర్యటనకు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనలో భాగంగా ఆయన రాజ్‌ఘాట్‌ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పుతిన్ వెంట కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఉన్నారు. అనంతరం పుతిన్ అక్కడి సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో పుతిన్‌కు సంప్రదాయబద్ధంగా గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇరు దేశాల ఉన్నతాధికారులను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ హైదరాబాద్ హౌస్‌లో భారత్ రష్యా ఫోరమ్ ద్వైపాక్షిక భేటీ జరిగింది. ఈ భేటీలో రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం, ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక ఆర్థిక భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై చర్చించారు.

## పాకిస్థాన్ సిడిఎఫ్‌గా
# ఆసిమ్ మునీర్ నియామకం

### నోటిఫికేషన్ విడుదల చేసిన అధ్యక్ష కార్యాలయం



**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్థాన్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన ఫీల్డ్‌మార్షల్ ఆసిమ్‌మునీర్‌ను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సిడిఎఫ్)గా నియమించింది. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసిమ్ మునీర్‌కు సిడిఎఫ్ రూపంలో అపరిమిత అధికారాలను కట్టబెట్టింది. ఒక విధంగా చెప్పాలంటే, ప్రభుత్వానికి సమాంతర వ్యక్తిగా, పౌర ప్రభుత్వం కన్నా ఎక్కువగా ఆయన అధికారాలు ఉంటున్నాయి. ఈ సిడిఎఫ్ పదవిలో మునీర్ ఐదేళ్లపాటు కొనసాగుతారు. పాక్ చీఫ్‌గా పనిచేసిన మునీర్ పదవీకాలం గత నెల 29వ తేదీతో ముగిసింది. ఇదిలా ఉండగా పాక్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలను ఏకీకృతం చేసేందుకు పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణ ద్వారా సిడిఎఫ్ పదవిని సృష్టించింది. 'ఏడేళ్ల కాలానికి ఏకకాలంలో సైనిక దళాల చీఫ్‌గా వ్యవహరించేందుకు సిడిఎఫ్ పదవికి ఆసిమ్ మునీర్‌ను నియమించాలని పాక్ ప్రధాని సమర్పించిన సిఫారసును అధ్యక్షుడు అలీ జర్దారీ ఆమోదించారు' అని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది.

**పాక్ న్యూక్లియర్ బటన్ అసిమ్ చేతిలో..**

సిడిఎఫ్ పదవి ద్వారా ఆయన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లకు అధిపతిగా ఉంటారు. దేశంలో అణ్వాయుధాలు, క్షిపణి వ్యవస్థలను నిర్వహించే నేషనల్ స్ట్రాటజిక్ కమాండ్ కంట్రోల్ పర్యవేక్షణ ఈయన ఆధీనంలో ఉంటుంది. దీంతో, మునీర్ పాక్‌లో అత్యంత శక్తివంతమైన సైనిక వ్యక్తిగా నిలిచారు. అసిమ్ మునీర్‌కు ఆ దేశ అధ్యక్షుడితో సమానంగా చట్టపరమైన రక్షణ కల్పించింది. అధ్యక్షుడి లాగే ఫీల్డ్‌మార్షల్ అయిన అసిమ్ మునీర్‌కు జీవితకాలంపాటు ప్రాసిక్యూట్ చేసే అవకాశం కూడా ఉండదు. వైమానిక దళం, నావికా దళాధిపతులకు కూడా ఇది వర్తిస్తుంది. సైన్యంపై పూర్తి పర్యవేక్షణ ఇకపై పాక్ ప్రభుత్వానిది కాదు. అసిమ్ మునీర్ చేతిలోనే పూర్తి సైన్యం ఉంటుంది. పాక్ మీడియా నివేదికల ప్రకారం, సిడిఎఫ్‌కు ఇప్పుడు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (విసిఒఎఎస్) పదవి నియామకాల్ని చేపట్టే అధికారం ఉంటుంది.

## రష్యాకు ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుగా
# కూడంకుళం అణువిద్యుత్కేంద్రం

### అంతర్జాతీయ మీడియాతో రష్యా అధ్యక్షుడు పుతిన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రమైన కూడంకుళం ప్రాజెక్టు నిర్మాణంలో రష్యా పూర్తిస్థాయిలో సహకరిస్తోందని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం నిర్మాణం మా ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్. తమిళనాడులోని ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు రియాక్టర్లలో ఇప్పటికే రెండు పనిచేస్తుండగా, మరో నాలుగు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం మొదలుపెడితే, భారత ఇంధన అవసరాలకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పుతిన్ అన్నారు. కూడంకుళంలోని మూడో రియాక్టర్ కోసం రష్యా నుంచి తొలి విడత అణు ఇంధనం భారత్‌కు చేరిన నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, దీనికి అవసరమైన చమురు, గ్యాస్, బొగ్గు వంటి ఇంధనాలను నిరంతరాయంగా సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. "చిన్న తరహా మాడ్యులర్ రియాక్టర్లు, నీటిపై తేలియాడే అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై కూడా చర్చలు జరుపుతున్నాం. అలాగే, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో అణు సాంకేతికత వాడకంపై కూడా దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు.

## పుతిన్ భారత్‌పర్యటనపై చైనా మీడియా విస్తృత కవరేజి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనపై చైనా మీడియా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రష్యా చమురు సహా వివిధ ఉత్పత్తులపై అమెరికా ఆంక్షలు, అధిక సుంకాలు విధించడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆయన భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా, భారత్ మధ్య బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఈ పర్యటన స్పష్టమైన సందేశాన్ని పంపిస్తుందని చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ రెండు దేశాలు పాశ్చాత్య ఒత్తిడికి తలొగ్గవని తెలిపింది. ప్రపంచంలో ఏ దేశమూ ఒంటరి కాదన్న సందేశాన్ని పుతిన్ పర్యటన చాటుతోందని చైనా మీడియా పేర్కొంది. చైనా ఫారెన్ అఫైర్స్ యూనివర్సిటీలోని ప్రొఫెసర్ లీ హైడాంగ్ గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ, భారత్, రష్యా దేశాలు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ సామర్థ్యాలను తామే సొంతంగా, మరింత శక్తిమంతంగా తయారు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయని అర్థమవుతోందని అన్నారు. ఇరుదేశాల మధ్య సమన్వయం, సహకారమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉభయ దేశాలు పరస్పర మద్దతుతో బలమైన బంధాన్ని ఏర్పరచుకున్నాయని వ్యాఖ్యానించారు. అమెరికాసహా పశ్చిమదేశాల ఆంక్షలు, ఒత్తిడి ఫలించకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

# పాన్ మసాల కంపెనీలపై సెస్సు

### బిల్లుకు లోక్‌సభ ఆమోదం
### పదేళ్లలో రైల్వేలో 5.08లక్షల ఉద్యోగాల భర్తీ: మంత్రి అశ్వినీ వైష్ణవ్
### న్యాయవ్యవస్థ ఎఐ వినియోగం ప్రతిపాదన లేదు: కేంద్ర మంత్రి
### కార్తీకదీపంపై లోక్‌సభలో రగడ
### రాజ్యసభలో ఇండిగోపై రభస



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించి, ఆ వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించాలని ప్రతిపాదించే హెల్త్ సెక్యూరిటీ సె నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిలు 2025ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ రూపొందించిన బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లో సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బిల్లుపై చర్చకు మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం సమాధానమిస్తూ, ప్రజారోగనయం రాష్ట్రం అంశం కాబట్టి సెస్సు ను రాష్ట్రాలతో పంచుకుంటామన్నారు. దీంతో పార్లమెంటు దిగువ సభలో ఈబిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు.

గత పదేళ్ల కాలంలో భారత రైల్వేలు 5.08 లక్షల మందిని నియమించుకున్నాయని, ఇది గత దశాబ్దంతో పోలిస్తే 23.6శాతం పెరిగిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పార్లమెంటులో ప్రకటించారు. ఇందులో 2024, 2025 వార్షిక క్యాలెండర్ సంవత్సరాలకు 1,20,579 ఖాళీల నియామకం కూడా ఉందన్నారు. ఈ శ్రామిక శక్తి పెంపుదల కార్యాచరణ, సాంకేతిక మరియు వినూత్న అవసరాలను తీరుస్తుందని మంత్రి పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో ఎఐ (కృత్రిమ మేధ) వినియోగాన్ని అన్వేషించడానికి సుప్రీంకోర్టు ఒక కమిటీని ఏర్పాటు చేసింది, అయితే ఎఐ ఆధారిత పరిష్కారాలు, నియంత్రిత పైలట్ దశలోనే ఉన్నందున న్యాయ ప్రక్రియలో ఎఐ సాధనాలను స్వీకరించడానికి ఎటువంటి అధికారిక విధానం, మార్గదర్శకాలు లేవని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్‌సభలో ప్రకటన చేశారు. ఈ-కోర్టుల దశ-3 వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక ఆమోదించబడిన ప్రాంతాల్లో మాత్రమే అధికారులు ఎఐని ఉపయోగిస్తారని మంత్రి పేర్కొన్నారు.

**కార్తీకదీపం రగడ:** మధురైలోని తిరుపుంద్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించకుండా స్థానిక ప్రభుత్వం భక్తులను అడ్డుకుంటోందని లోక్‌సభలో బిజెపి, డిఎంకె సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. సుబ్రమణ్య స్వామి ఆలయ శిఖరంపై ప్రతి ఏడాది తరహాలో కార్తీక దీపాన్ని వెలిగించేందుకు వెళ్లిన భక్తులను ఎందుకు అడ్డుకున్నారని బిజెపి సభ్యులు నిలదీశారు. ఆ ఆరోపణలను డిఎంకే నేత టిఆర్ బాలు ఖండించారు. తమిళనాడులో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. ఆ ఆరోపణలను కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ కొట్టిపారేశారు. ఆరాధించే హక్కును తమిళనాడు సర్కారు నొక్కిపెడుతోందన్నారు. తిరుపుంద్రం కొండపై వెలిగించే కార్తీక దీపం అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె సభ్యులు ఇవాళ లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లారు. సభలో గందరగోళం నెలకొనడంతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేశారు. ఇదే అంశాన్ని మళ్లీ జీరో అవర్‌లో లేవనెత్తారు. తిరుపుంద్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించుకోవచ్చు అని మద్రాసు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. దాన్ని తమిళనాడు సర్కారు వ్యతిరేకిస్తున్నది. కొండపై దీపాన్ని ఎవరు వెలిగించాలి, హిందూ దేవాదాయశాఖ బోర్డు సభ్యులా లేక హైకోర్టు జడ్జి తీర్పును పట్టుకుని తిరుగుతున్నవాళ్లా అని బాలు అడిగారు. జడ్జి ఐడియాలజీతో తీర్పు ఇచ్చినట్లు ఆయన కామెంట్ చేయడాన్ని కేంద్ర మంత్రి మురుగన్ తప్పుపట్టారు. పూజా హక్కును తమిళనాడు ప్రభుత్వం అణిచివేసిందని మంత్రి ఆరోపించారు. బిజెపి- డిఎంకె సభ్యుల మధ్య తీవ్రవాగ్యుద్ధం చోటుచేసుకోగా, సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

**రాజ్యసభలో ఇండిగోపై రభస:** దేశవ్యాప్తంగా ఇండిగో దాదాపు 500కు పైగా విమానాలను రద్దు చేయడంపై రాజ్యసభ దద్దరిల్లింది. ప్రభుత్వం ఏకపక్ష విధానాలతోనే సమస్య తలెత్తిందని కేంద్రం తీరుపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారీ జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతూ, గత మూడురోజులుగా వందలాది విమానాలు రద్దు చేయడంతో పార్లమెంటు సభ్యులతోపాటు సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక ఎయిర్‌లైన్స్ గుత్తాధిపత్యం కారణంగానే ఈ సమస్య తలెత్తిందని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏ చర్యలు తీసుకుంటున్నారో సభకు తెలియజేయాలని కోరారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, ఇండిగో వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తుకు ఆదేశించిందని తెలిపారు. ఇదే సందర్భంగా శివసేన(యుబిటి) ఎంపి ప్రియాంక చతుర్వేది రూల్ 180 కింద నోటీసు ఇచ్చారు.

## అమెరికాలో శరణార్థులకు షాక్..
# వర్క్ పర్మిట్లు కుదింపు

**వాషింగ్టన్, డిసెంబరు 5:** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. శరణార్థులకు ఇచ్చే వర్క్ పర్మిట్‌ల కాలవ్యవధిని కుదిస్తున్నట్లు యుఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) ఓ ప్రకటనలో తెలిపింది. శరణార్థులు, ఆశ్రయం పొందాలనుకునేవారు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న వారు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ కార్డ్ (ఇఎడి) కింద అనుమతులు జారీ చేస్తారు. దీనికి అయిదేళ్ల కాలవ్యవధి ఉండేది. తాజా సవరణలతో దాన్ని 18 నెలలకు కుదించారు. భద్రతా కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యుఎస్‌సిఐఎస్ తెలిపింది. ఇటీవల అధ్యక్ష భవనానికి సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డులపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

# ఆలయాల సొమ్మును బ్యాంకుల మనుగడకోసం వాడొద్దు

### సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** ఆలయాలకు చెందిన డబ్బును ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించవద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించవద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానం పై వ్యాఖ్యలు చేసింది. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలనుకుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముంది? అని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. మీరు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవాలి. కస్టమర్లను, డిపాజిట్లను ఆకర్షించలేకపోతే అది మీ సమస్య అని ఘాటుగా వ్యాఖ్యానించింది.

## రష్యన్‌భాషలో ఉన్న భగవద్గీతను
# పుతిన్‌కు బహూకరించిన మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత పర్యటకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు రష్యన్ భాషలో అనువదించిన పవిత్ర గ్రంథం భగవద్గీతను ప్రధానిమోడీ బహూకరించారు. ఢిల్లీ చేరుకున్న పుతిన్‌ను స్వాగతించిన అనంతరం, ఇరువురు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్‌కు వెళ్లారు. అక్కడ పుతిన్ గౌరవార్థం మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు భారత్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. మా చర్చల కోసం ఎదురుచూస్తున్నాను. భారత్‌రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచిందని పేర్కొన్నారు. విదేశీనేతలు భారత్ పర్యటనకు వచ్చిన మన దేశ సంస్కృతి సాంప్రదాయాలుప్రతిబింబిచే గుర్తులను వారికి అందించడం సాంప్రదాయంగా వస్తోంది. అలాగే ప్రధానిమోడీ విదేశీ పర్యటనల్లో కూడా ఆదేశాధినేతలు మోడీకి తమ దేశ తీపి గుర్తులను అందిస్తుంటారు. కాగా భారత్‌కు నాలుగోసారి పర్యటనకు వచ్చిన పుతిన్‌కు భారత్ అపురూప ఆతిథ్యం ఇచ్చింది. అడుగడుగునా బందోబస్తుతోపాటు ఇరువురునేతలు ఒకే కారులో ప్రయాణించి ప్రపంచ నేతలనుకూడా ఆకర్షించారు.

# ప్రధాని మోడీ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గరు

### మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రధాని నరేంద్ర మోదీతో రెండు రోజుల శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోడీ ఎవరి ఒత్తిళ్లకూ సులభంగా తలొగ్గరని, ఆయన నాయకత్వాన్ని చూసి భారత ప్రజలు గర్వపడాలని వ్యాఖ్యానించారు. భారత్‌రష్యా బంధం ఏ మూడో దేశానికీ వ్యతిరేకం కాదని, కేవలం ఇరు దేశాల జాతీయ ప్రయోజనాల ఆధారంగానే తమ భాగస్వామ్యం కొనసాగుతోందని పుతిన్ స్పష్టం చేశారు. ప్రధాని మోడీతో భేటీకి కొన్ని గంటల ముందు ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా వైఖరిపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కొన్ని బాహ్య శక్తుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ, నేనూ, ప్రధాని మోదీ ఎప్పుడూ ఎవరికీ వ్యతిరేకంగా పనిచేయాలని భావించలేదు. మా లక్ష్యాలు వేరు. ఇరు దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడంపైనే మా దృష్టి ఉంటుందని పుతిన్ వివరించారు. ఇంధన రంగంలో భారత్‌తో పెరుగుతున్న సహకారాన్ని చూసి కొందరు ప్రపంచ ఆటగాళ్లు అసంతృప్తితో ఉన్నారని ఆయన అమెరికాను దృష్టిలో పెట్టుకుని వ్యాఖ్యానించారు. ఆంక్షలు ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య ఇంధన సహకారం స్థిరంగా కొనసాగుతోందన్నారు. వాణిజ్య లావాదేవీలు కూడా ఎక్కువగా పాశ్చాత్య బ్యాంకింగ్ వ్యవస్థలకు దూరంగా, జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ దేశం ముందు, తన ముందు చాలా సవాలుతో కూడిన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు.

# సంక్షిప్తంగా..

## ట్రావెల్‌బ్యాన్ 30 దేశాలకు పెంచే యోచనలో అమెరికా



**వాషింగ్టన్, డిసెంబరు 5:** అమెరికా తన ప్రయాణ ఆంక్షల పరిధిని భారీగా విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం 19 దేశాలపై ఉన్న ఈ నిషేధాన్ని 30కి పైగా దేశాలకు పెంచాలని యోచిస్తున్నట్లు యూఎస్ హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. నిషేధిత దేశాల సంఖ్యపై కచ్చితమైన అంకె చెప్పనప్పటికీ, ఆ సంఖ్య 30కి పైగానే ఉంటుందని తెలిపారు. కొన్ని దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల గుర్తింపును ధ్రువీకరించలేని పరిస్థితుల్లో ఉన్నాయి. అలాంటి దేశాల నుంచి వచ్చేవారిని తనిఖీ చేయడం కష్టం. కాబట్టి వారిని మా దేశంలోకి ఎందుకు అనుమతించాలని ఆమె ప్రశ్నించారు. ఇటీవల వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను కాల్చి చంపిన ఘటనే ఈ నిర్ణయానికి తక్షణ కారణంగా తెలుస్తోంది.

## పార్లమెంటులో గందరగోళం సృష్టించొద్దు: శశిథరూర్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఇతర అంశాలపై ప్రతిపక్షాలు ఆందోళనలు లేవనెత్తుతుండడంతో పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు నెలకొంటుండడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పార్లమెంట్‌లో చర్చించడానికి గందరగోళం సృష్టించాల్సిన అవసరం లేదని ప్రతిపక్షాలను విమర్శించారు. ఇక్కడ దేశం కోసం, ప్రజల కోసం మాట్లాడాలే తప్ప అరిచి గందరగోళం సృష్టించవద్దని సహచర ఎంపిలకు సూచించారు. నేను మొదటినుంచి ఇదే చెబుతున్నాను. సోనియాగాంధీతో సహా నా పార్టీల నాయకులకు ఈ విషయం బాగా తెలుసు. పార్టీలో నేను ఒంటరిని కావచ్చు. కానీ, ప్రజలు తమకు పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం వహించడానికి నన్ను ఎన్నుకున్నారు. అంతేకానీ ఇక్కడ అరవడానికి, గందరగోళం ృష్టించడానికి కాదు. వారి కోసం,దేశం కోసం నా తెలివితేటలు ఉపయోగించి మాట్లాడాలనే ఉద్దేశంతో నన్ను ఇక్కడికి పంపారు అని శశథరూర్ వ్యాఖ్యానించారు.

## ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన కీలక వెబ్‌సైట్లు

**చికాగో, డిసెంబరు 5:** ప్రపంచంలో అతిపెద్ద కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్ (సిసిఎన్) సంస్థ క్లౌడ్‌ఫ్లేర్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ప్రపంచ వ్యాప్తంగా కీలక వెబ్‌సైట్లు, యాప్‌ల సేవలు నిలిచిపోయాయి. భారత్‌లో క్యాన్వా, బుక్‌మైషో, గ్రో, జెరోధా వంటి కీలక సంస్థల సేవలతో పాటు అంతర్జాతీయంగా లింక్డ్‌ఇన్, స్పేస్‌ఎక్స్, కాయిన్‌బేస్ వంటి సైట్లు యూజర్లకు అందుబాటులో లేకుండా పోయాయి. ఈ అంతరాయంపై క్లౌడ్‌ఫ్లేర్ వెంటనే స్పందించింది. తమ డ్యాష్‌బోర్డ్, ఏపీఐలలో సమస్యలు తలెత్తినట్టు గుర్తించామని, వెంటనే పరిష్కార మార్గాలను అమలు చేశామని తెలిపింది. ప్రస్తుతం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఇలా అంతరాయం కలగడం నెలరోజుల వ్యవధిలో ఇది రెండోసారి. నవంబర్ 18న కూడా ఇలాంటి అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే.

## గడువుకు ముందే సోషల్‌మీడియాలో మైనర్ల ఖాతాలు బ్లాక్!




**కాన్‌బెర్రా, డిసెంబరు 5:** 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా ఆస్ట్రేలియా ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది. డిసెంబర్ 10వ తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. దీనితో గడువుకు ముందే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. తమ నిర్ణయంపై ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ స్పందిస్తూ, పిల్లలను సోషల్ మీడియా యాప్‌లకు దూరంగా ఉంచేందుకు తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని సూచించింది. పదహారేళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని, కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు స్వాగతిస్తుండటంతో తన ఆలోచనను మార్చుకున్నానని సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు.

## ప్రియురాలితో జపాన్ పర్యటనకు వెళ్లిన కెనడా మాజీ పిఎం జస్టిన్ ట్రూడో



**టోక్యో, డిసెంబరు 5:** కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో .. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్న వేళ తాజాగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వీరు జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ దేశ మాజీ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో భేటీ అయ్యి, ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కిషిదా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ట్రూడో తన భాగస్వామి పెర్రీతో కలిసి జపాన్ సందర్శించారు. మాతో కలిసి భోజనం చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు.. దేశాల అధినేతలుగా మేము అనేకసార్లు కలిశాము. అప్పుడు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మేం కలిసి పనిచేశాం. మా స్నేహాన్ని ఇలాగే కొనసాగించడం ఆనందంగా ఉంది' అని రాసుకొచ్చారు. ట్రూడో పెర్రీతో కలిసి దిగిన ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు. ఇక, కిషిదా పోస్టును ట్రూడో రీపోస్టు చేశారు. జపాన్ మాజీ ప్రధానితో భేటీ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దాదాపు దశాబ్దం పాటు కెనడా ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడో.. ఈ యేడాది ప్రారంభంలో తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జూలైలో ట్రూడో-పెర్రీలు రెస్టారెంట్‌లో తొలిసారి కనిపించారు.

6-12Pg6exHMNWJQE 10_6-12Pg6exHMNWJQE.qxd 05/Dec/25 10:20 PM Page 1



## వైద్యుణ్ణి కావాలన్న కోరిక నెరవేరలేదు, రోగులకు సేవ చేసే భాగ్యం దక్కింది

### మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: డాక్టర్ కావాలన్నది నా కోరిక, అది నెరవేరలేదు, మరో రీతిలో రోగులకు సేవ చేసే అవకాశం దక్కిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన తల్లి, సోదరి క్యాన్సర్‌తో చనిపోయారని, తనకు వైద్యుడిగా చూడాలని సోదరి కోరినా నెరవేర్చలేకపోయానని గుర్తు చేశారు. వైద్యుణ్ణి కాలేకపోయినా ఆ శాఖకు మంత్రిగా సేవచేసే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. ప్రాణం పోసేవాడు దేవుడైతే ప్రాణం నిలిపేవాడు వైద్యుడు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిని ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో, మానవతా దృక్పథంతో చూడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఏపీ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వైద్యుల ఆత్మీయ సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదలకు అందుబాటులో ఉండాల్సిన కొందరు వైద్యులు పిహెచ్‌సీల్లో ఉండడం లేదని, కమీషనర్ తనిఖీల్లోనూ తాళాలు వేసి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ప్రాణమైనా పోయిందన్న మాట రాకూడదన్నారు. ఎంబీబీఎస్ వైద్యులకు ఇన్‌సర్వీస్ కోటా, పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, గిరిజన అలవెన్సులు, తదితర హామీల అమలు దస్త్రం ఆర్థిక శాఖ వద్ద ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ కమీషనర్ వీరపాండ్యన్ ప్రజారోగ్య శాఖ సంచాలకులు పద్మావతి, పీహెచ్‌సీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర నాయక్, కోశాధికారి డాక్టర్ వినోద్ తదితరులు మాట్లాడారు.

# 64యేళ్ల వృద్ధుణ్ణి ... బ్రతికున్నపుడే శ్రీవారిదర్శనం కల్పించండి



**● 'డయల్ యువర్ ఇఒ'కు దివ్యాంగ భక్తుడి ఆవేదన ● తిరుమల వాహనాల్లో భక్తిపాటలు వినిపించండి ● క్యూలైన్లలో అన్నప్రసాదాలు వృథా కాకుండా చూడండి**

తిరుమల, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: వయస్సు 64ఏళ్ళు దాటుతోంది... ఎక్కువ కాలం బ్రతకను.. ఉన్నప్పుడే ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించండి అని వేడుకుంటూ ఓ దివ్యాంగ భక్తుడు చేసిన విజ్ఞప్తితో టిటిడి అధికారులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. తాను బ్రతికున్నపుడే ఒక్కసారి ఆ దేవుని దర్శనం కల్పించండని కోరారు. తిరుపతి జిల్లా వెంకటగిరికి చెందిన మహేశ్వరయ్య శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమానికి ఫోన్‌చేసి ఆ దేవదేవుని దర్శనం చేసుకోవాలని కోరడం భక్తిభావాన్ని చాటింది. తన వయస్సు 64ఏళ్ళని, దివ్యాంగుడినని, రెండు మూడేళ్ళకు మించి బ్రతకనని అయితే ఆ శ్రీవారి దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి దయతో మీకు దీర్ఘాయుష్షు ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో టోకెన్లు విడుదల చేస్తున్నాం. దివ్యాంగుల దర్శనం పై అధికారులు మీకు అవగాహన కల్పిస్తారని ఓదార్చారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతి భక్తుడు తమ అభిప్రాయాలను వెల్లడించడం సహజమేనని, అయితే అందుబాటులో ఉన్న సమయం, యాత్రికుల సంఖ్య దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భీమవరం నుండి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దివ్యాంగులకు, వృద్ధులకు ఒకేసారి దర్శనం స్లాట్ ఇవ్వడం వల్ల టోకెన్లు బుక్ చేసుకోలేకపోతున్నామని, ఆఫ్‌లైన్ ద్వారా దివ్యాంగులకు టోకెన్లు కేటాయిస్తే బాగుంటుందని కోరారు. ఇందుకు ఇఒ సమాధానమిస్తూ అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని సాఫీగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో టోకెన్లు కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుమలలో నాదనీరాజనం వేదికపై భారతం, రామాయణం, అన్నమయ్య కీర్తనలను పఠించే కార్యక్రమాలు చేపడితే బావుంటుందన్నారు. ఇందుకు ఇఒ సమాధానంగా దీనిపై ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంటున్నామని, అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. ఢిల్లీ నుండి శర్మ మాట్లాడుతూ లక్షరూపాయలు విరాళంగా ఇచ్చిన దాతలకు దర్శనాలు దొరకడం లేదని ఆవేదన చెందారు. దీనిపై స్పందించిన సింఘాల్ మూడునెలల ముందుగానే దాతల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. విశాఖపట్నం నుండి శివశంకర్ మాట్లాడుతూ తిరుమలలో ఆలయంలో టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకులు భక్తులను గోవిందా అనే సంభోదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రశ్నకు ఇఒ ఎకె సింఘాల్ సమాధానంగా మరింత పటిష్టంగా అమలుచేస్తామని తెలిపారు. వనపర్తి నుండి సందీప్ మాట్లాడుతూ గోవిందకోటి రాసిన వారందరి పేర్లను ప్రచారం కల్పిస్తే బాగుంటుందని సూచించారు. ఈ సూచనకు ఇఒ తగిన విధంగా పరిశీలిస్తామన్నారు. తెలంగాణ నుండి రామ్మోహన్ మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శన టోకెన్లు ఆన్‌లైన్‌లో కేటాయించడం చాలా మంచి ఆలోచన అని, మధ్యాహ్నం సమయంలో శ్రీవారిమెట్టు మార్గంలో చిన్నపిల్లలను అనుమతించడంలేదని, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి అనుమతిస్తే బావుంటుందని సూచించారు. ఈ విషయంపై ఇఒ స్పందిస్తూ శ్రీవారిమెట్టు మార్గంలో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా భక్తులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ నుండి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు లభించాయని, 60ఏళ్ళు కావడంతో అంగప్రదక్షిణ చేయగలమా అనే అసౌకర్యంగా ఉందన్నారు. ఇందుకు ఇఒ సింఘాల్ సమాధానమిస్తూ స్వామివారి కృపతో మీకు అదృష్ట అవకాశం కలిగినందుకు సంతోషం. అంగప్రదక్షిణ చేయడం పూర్తిగా మీ వ్యక్తిగతమని అన్నారు. చెన్నై నుండి ప్రీతి మాట్లాడుతూ ఆలయం లోపల దర్శన సమయంలో సిబ్బంది, శ్రీవారి సేవకులు భక్తులను నెట్టేస్తున్నారని, ఏకాదశిరోజున భక్తులందరూ ఉపవాసం ఉంటారని అందుకు తగిన విధంగా ప్రసాదాలు పంచితే మంచిదని కోరారు. దీనిపై సింఘాల్ సమాధానమిస్తూ భక్తులందరికీ ఎక్కువ సమయం శ్రీవారిని చూడాలనే కోరిక ఉంటుందని, స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటలకొద్దీ వేచి ఉంటారన్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మాత్రమే అన్నప్రసాదాలు భక్తులకు అందిస్తున్నామన్నారు. ఏలూరు నుండి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక కల్యాణ మండపాన్ని ఆధునీకరించి శ్రీనివాస కల్యాణాలను పునరుద్ధరిస్తే బాగుంటుందని కోరారు. దివ్యాంగుల దర్శన కోటాను పెంచాలన్నారు. ఇందుకు స్పందించిన ఇఒ కల్యాణ మండపం ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని, వృద్ధులు దివ్యాంగుల కోటా పెంచితే ఇతర భక్తులు ఇబ్బంది పడతారని తెలిపారు. డయల్ యువర్ ఇఒలో సమస్యలు, సూచనలు, సలహాలకు అవకాశం రాని భక్తులు ఈ మెయిల్, వాట్సాప్, కాల్‌సెంటర్, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా తమ సలహాలు, సూచనలు అందిస్తే వాటిపై కూడా చర్యలు చేపడతామని ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, వెంకటయ్య, ఉద్యానవన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, డిఎఫ్ఒ, ఐటి జిఎం ఫణికుమార్ నాయుడు, వింగ్ విఎస్ఒ ఎస్టీవి రామ్‌కుమార్, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన శివయ్య హుండీ రాబడి

**● సంస్కరణలతో సత్ఫలితాలు ● ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి**

శ్రీకాళహస్తి, డిసెంబరు 5 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు చేస్తున్న పలు సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతల ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. 23 రోజుల్లో హుండీల్లో రూ.1కోటి 41లోల 30వేల 77 లు వచ్చినట్లు వివరించారు. తాను ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆలయంలో దళారుల బెడదకు చెక్ పెట్టామన్నారు. ఆలయంలో చేపట్టిన సంస్కరణల్లో రాబోవు రోజుల్లో ఆన్‌లైన్ అమలు చేస్తున్నట్లు వివరించారు. తాము ఇక్కడ చేపట్టిన సంస్కరణలతో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేల్లో భక్తులు సదుపాయాలకు సంబంధించి 72 శాతం సాధించి రాష్ట్రంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంచి పేరు వచ్చిందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టిన పలు సంస్కరణలకు సంబంధించి వివరిస్తూ రాబోవు రోజుల్లో ఆలయ ప్రాకారం లోపల ఎలాంటి కౌంటర్లు ఉండవని ఒకే చోట సేవా టిక్కెట్లుతో పాటు రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు జారి చేయటానికి 8కౌంటర్లు రెండవ గోపురం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కాగా అభిషేకాలు, హోమాలకు సంబంధించిన టిక్కెట్లును ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసామని ఇఒ బాపిరెడ్డి వివరించారు. హుండీల ఆదాయాలు పెరుగుదలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలకు ఉపయోగించే వెండి నాగపడగల రూపంలో 375కిలోల 800 గ్రాములు, బంగారు 034 గ్రాములు వచ్చిందన్నారు. అమెరికా డాలర్లు 19, మలేషియా కరెన్సీ 13, వెరసి 108 నెంబర్లు వచ్చాయని తెలిపారు. హుండీల లెక్కింపులో డిప్యూటి ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయంలో ఆర్జేసి తనిఖీలు



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయం నిర్వహణలో సిబ్బంది వ్యవహార సరళిపై ఆరోపణలు తీవ్రంగా వెల్లువెత్తున్నాయి. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు తరలివస్తారు. ఆలయం నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. అయితే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని, క్షేత్రస్థాయిలో ఇక్కడ జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలని భక్తుల నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమీక్షలో తిరుపతమ్మ ఆలయంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఆఖరి స్థానంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం వద్ద ప్రస్తుత పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ ఇక్కడ ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. మొదట అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే అక్కడ చేపట్టాల్సిన మార్పులపై ఆలయ అధికారులతో చర్చించారు. అమ్మవారి ఆలయం వద్దనే ఆలయ ఈవో కార్యాలయం ఉండాలని ఆదేశించారు. దీనికి విరుద్ధంగా అమ్మవారి సత్రాల్లో ఈవో కార్యాలయం ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఆలయం వద్ద ఉండటం వల్ల భక్తుల సమస్యలను తెలుసుకోవటానికి వీలుగా ఉంటుందని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టికుని క్యూలైన్‌లో ఏర్పాటు చేసిన లడ్డుప్రసాదాల కౌంటర్లను ఉత్తరం వైపుకు మార్చాలన్నారు. అదే విధంగా ఆలయ పరిసరాలలో ఉన్న దుకాణాలను తొలగించి దూరంగా ఏర్పాటు చేయాలని అన్నారు. వాటిని తొలగించటం వల్ల మరింత ఖాళీ స్థలం ఏర్పడి, దర్శనం అనంతరం భక్తులు కూర్చోవటానికి వీలైతుందన్నారు. అనంతరం అమ్మవారి సత్రాలను, ప్రచార రథాన్ని తనిఖీ చేశారు. సత్రాలు వద్ద సెక్యూరిటీ పెంచాలని నిర్దేశించారు. ఆలయ గుత్తేదారులు, వారి వద్ద పని చేసే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. భక్తుల కోసం సత్రాల్లోని గదులను మరమ్మతులు చేయించి, రంగులు వేసి శుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. ఆలయం వద్ద హోంగార్డులు సక్రమంగా విధులు నిర్వహించట్లేదని విశ్రాంత ఎస్సై ముండ్లపాటి ప్రభాకరరావు ఆర్‌జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని చెప్పారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం, సత్రాల వద్ద భక్తులను ఇబ్బందిపెట్టకుండా పోలీసు అధికారుల సహకారంతో పనిచేయాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమ, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆలయాల వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణి: శ్యామల

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఆలయాలకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శించారు. "రాజు గారికి ఒక న్యాయం, రెడ్డి గారికి మరొక న్యాయమా?" అంటూ ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు "ఎక్స్' వేదికగా పోస్టు చేసారు. తిరుమల, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దొంగతనాల విషయంలో ప్రభుత్వం రెండు రకాలుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో రూ.72 వేల విలువైన డాలర్లు దొంగతనం జరిగితే, నిందితుడి నుంచి న్యాయమూర్తుల సలహా మేరకు రూ.14 కోట్ల విలువైన ఆస్తిని టీటీడీ పేరిట రాయించారని శ్యామల పేర్కొన్నారు. కానీ గత టీటీడీ చైర్మన్లుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సింహాచలం దేవస్థానం హుండీలో రూ.55 వేలు దొంగతనం జరిగితే దేవస్థానం చైర్మన్ అశోక్ గజపతిరాజును అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. ఆ దొంగతనం చేసిన వ్యక్తి నుంచి ఏమైనా రికవరీ చేశారా..? దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఇదే క్రమంలో బీఆర్ నాయుడు (టీటీడీ చైర్మన్) తిరుమల ఏడు కొండలు కాదని, ఎనిమిది కొండలని అంటున్నారు... ఎనిమిదోది "చెత్త కొండ" అని వ్యాఖ్యానించారని శ్యామల ఆరోపించారు. దీనిపై పిఠాపురం పీఠాధిపతి పీపీపీ స్పందన ఏమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను ట్యాగ్ చేశారు.

## ఏలూరులో దారుణం

## ఇంట్లో నుంచి లాక్కెళ్లి యువతిపై అత్యాచారం

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రావణ్ కుమార్




ఏలూరు క్రైమ్, డిసెంబరు 5 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా కేంద్రంలో ఈనెల రెండో తేదీన దారుణం జరిగింది. అర్ధరాత్రి ఇంట్లో నుంచి మహిళను ఈడ్చుకెళ్లి అత్యాచారం చేసిన సంఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. ఈ మేరకు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శుక్రవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు పట్టణంలో ఓ ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలను పసికట్టిన రౌడీ షీటర్లు వారిలో ఒక యువతిపై నిర్దాక్షణంగా దాడి చేసి అనంతరం అత్యాచారానికి పాల్పడ్డారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితులు జగదీశ్, భవాని కుమార్ లపై గతంలోనే రౌడీ షీట్ తోపాటు సుమారు 10 కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుడు జగదీష్ మంగళగిరిలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీన ఒక చోరీ కేసులో కోర్టుకు హాజరు కావడానికి జగదీష్ ఏలూరు వచ్చాడు. ఇదే నేపథ్యంలో ఏలూరు రెండవ పట్టణ ప్రాంతానికి చెందిన ఓ యువతితో అతనికి అక్రమ సంబంధం ఉండేది. ఈ నేపథ్యంలో ఈ నెల రెండో తేదీ అర్ధరాత్రి ఆమె ఇంటికి వెళ్లి నిందితులు జగదీష్, భవాని కుమార్ ఘర్షణకు దిగారు. ఘర్షణ పెరగడంతో అక్కడే ఉన్న వేరే యువతిని బలవంతంగా ఈడ్చుకెళ్లి జగదీష్ అనేవ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.

ఈ సంఘటనపై ఏలూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో 3వ తేదీన బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు యువతిని వైద్య చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జగ్గయ్యపేటలో యువకుడి దారుణ హత్య

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఒక దారుణ సంఘటన చోటు చేసుకుంది. పుట్టినరోజు వేడుకలో తలెత్తిన చిన్న వివాదం ఒక సస్పెక్ట్ షీటర్ హత్యకు దారితీసింది. స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడు, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, తానే ఒక వాంటెడ్ క్రిమినల్ అని ప్రకటించుకోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే, విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్‌గా నమోదైన పిల్ల సాయి తన స్నేహితులతో కలిసి చిల్లకల్లులో ఒక పుట్టినరోజు పార్టీలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమానికి భవానీపురం పీఎస్‌లో సస్పెక్ట్ షీటర్‌గా ఉన్న అలవల నవీన్‌రెడ్డి కూడా హాజరయ్యాడు. పార్టీ జరుగుతున్న సమయంలో పిల్ల సాయి, నవీన్ రెడ్డి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన పిల్ల సాయి, నవీన్ రెడ్డిపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో నవీన్ రెడ్డి కుప్పకూలిపోగా, పిల్ల సాయి అనుచరులు అతడిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి గేటు బయట వదిలేసి పరారయ్యారు. కొద్దిసేపటికే నవీన్ రెడ్డి మృతి చెందాడు. అనంతరం, నవీన్ రెడ్డిని పొడుస్తున్న వీడియోలను పిల్ల సాయి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. "నేనే వాంటెడ్ క్రిమినల్" అంటూ క్యాప్షన్ పెట్టి పలువురికి షేర్ చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గాలిస్తున్నారు.



## విలువలతో కూడిన పాత్రికేయ వ్యవస్థ అవసరం

### మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: విలువలతో కూడిన పాత్రికేయ వ్యవస్థ సమకాలీన పరిస్థితుల్లో అవసరమని ఏపీ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. మీడియా రంగంలో నిపుణతను పెంచేందుకు పాత్రికేయులకు పునశ్చరణ తరగతులు, సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. మీడియా రంగానికి సమాచార శాఖ మంచి తోడ్పాటును ఇవ్వాలన్నారు. శుక్రవారం సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్.శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి.శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలిరెడ్డి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం, రాజధాని అంతులేని, ముగింపులేని కథలు

### - మాజీ మంత్రి అంబటి రాంబాబు



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి అంతులేని, ముగింపులేని కథలని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరాన్ని 41 మీటర్లకే పరిమితం చేసి బ్యారేజీ స్థాయికి చేర్చారని, దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పోలవరాన్ని ఎటిఎంలా వాడుతున్నారని ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం పూర్తి చేయాల్సి ఉంటే చంద్రబాబు తీసుకున్నారని, కాపర్‌డ్యామ్ కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారని, అది కొట్టుకుపోవడంతో రూ.వెయ్యి కోట్ల నష్టం జరిగిందని, స్పిల్‌వే నిర్మిస్తే డబ్బులు రావని వదిలేశారని తెలిపారు. తొలిదశ నిర్మాణానికి రూ.12,175 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉందని, చంద్రబాబు కుట్రపన్ని రాకుండా చేశారని అన్నారు. 45.72 మీటర్లు కట్టకపోతే ఉత్తరాంధ్రకు నీరు వెళ్లదని పేర్కొన్నారు. అమరావతి గురించి మాట్లాడే చంద్రబాబు ఇప్పటి వరకూ ఎందుకు ఇల్లు కట్టుకోలేదని ప్రశ్నించారు. అడ్డగోలుగా అంచనాలు పెంచుకుంటూ పోతున్నారని, దోపిడీకి పరాకాష్టగా అమరావతి నిలుస్తుందని విమర్శించారు. ధాన్యం సేకరించడం చేతగాని నాదెండ్ల మనోహర్ కూడా జగన్‌ను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ బియ్యంలో కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సీజ్ చేయాలన్న షిప్‌ను సీజ్ చేశారా? అని ప్రశ్నించారు. ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందించలేకపోతున్న మంత్రి సత్యకుమార్ కూడా విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాగే పులివెందుల ఎమ్మెల్యే అని సంబోధిస్తున్న వారందరూ ఎక్కడో ఒక్కచోట నుండి ఎమ్మెల్యేలే అనే విషయాన్ని మర్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌లవన్నీ అసత్యాలు

### వైస్సార్సీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రజలను ఏపీ సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్ అసత్యాలతో మభ్యపెడుతున్నారని వైస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆరోపించారు. డీఎల్‌డీవోలని డీడీఓగా పేరు మార్చి ప్రజలను తాము కొత్తగా ఏదో చేసామని నమ్మించే ప్రయత్నాన్ని చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రవీంద్రరెడ్డి మీడియాతో మాట్లాడుతూ డీఎల్‌డీవోల పదవిని డీడీఓగా మార్చడం ద్వారా ప్రభుత్వం ప్రమోషన్ అని ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇది ప్రజలను పూర్తిగా తప్పుదారి పట్టించే చర్యని అన్నారు. ఇది ఉద్యోగులను మోసం చేయడం తప్ప మరేదీ కాదన్నారు. వేతనం పెరగదు, బాధ్యతలు మారవు, కేడర్ మారదు అయినా దీన్ని పదోన్నతిగా చూపించడానికి ప్రయత్నించడం అధికార పరిపాలనపై ప్రజల నమ్మకాన్ని కూడా దెబ్బతీసే పనే అంటూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



## లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించండి

### వినియోగదారులకు సమస్యలు రానివ్వద్దు

### ఎపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్తు వినియోగదారుల ఇబ్బందులపై వచ్చే సమస్యలను తక్షణం పరిష్కారించాలని ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. వినియోగదారులు ఏ సమస్యను సిబ్బంది దృష్టిలోకి తీసుకుని వస్తే వాటిపై స్పందించాల్సిన అవసర ముందన్నారు. విద్యుత్తు రంగంలో సమస్యల పరిష్కారానికి సంబంధించి అలసత్వం సరికాదన్నారు. స్థానిక అంబేద్కర్ స్వరాజ్ మైదానం సమీపంలోని ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లారెడ్డి శుక్రవారం గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల ఎస్ఈ, డీఈ, ఈఈ, ఎస్ఏఓలతో నిరంతరాయ విద్యుత్, పీఎం సూర్య ఘర్, రెవెన్యూ కలెక్షన్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు త్వరితగతిన సర్వీసు ఇవ్వాలని, రెవెన్యూ కలెక్షన్స్ నూరు శాతం సాధించాలని, లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించాలని, ఫీడర్స్ అన్నీ బ్రేక్ డౌన్ లేకుండా నిరంతరంగా పర్యవేక్షిస్త్రించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డైరెక్టరు టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టరు ప్రాజెక్టు టీవిఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, సి.జి.ఎమ్‌లు, జిఎమ్‌లు పాల్గొన్నారు.

6-12P□g7exHMNWJQE 11_6-12P□g7exHMNWJQE.qxd 06/Dec/25 12:18 AM Page 1





## ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, డిసెంబరు 5:** దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమి రేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈమెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్తమైన అధికా రులు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసి ప్రయాణికులను కిందకు దించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఇప్పటి వరకు ఎలాంటి అను మానాస్పద వస్తువులు లభించలేదు. హైదరాబాద్ నగరానికి వచ్చే విమా నాలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల బాంబు బెదిరింపులు వస్తున్నాయి. గురు వారం కూడా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చే విమానాలను లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో దానిని అహ్మదాబాద్‌కు మళ్లించి తనిఖీలు నిర్వహించారు. షార్జా నుంచి నగరానికి వస్తున్న మరో విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది.

# గిరిజన సంస్కృతికి ప్రతిబింబం ఉద్భవ్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు కందుల, గుమ్మడి, డోలా

- మంత్రులు దుర్గేష్, సంధ్యారాణి, బాలవీరాంజనేయస్వామి
- ముగిసిన ఏకలవ్య గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయ సమ్మేళనం

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: గిరిజన పల్లె (బ్రతుకుల) చిన్నారులు ప్రపంచానికి చాటారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ ఏకలవ్య గిరిజన ఆశ్రమపాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయ సమ్మేళనం ఉద్భవ్-2025 శుక్రవారం ముగిసింది. చివరి రోజు విద్యార్థులకు మార్గదర్శనం చేసేందుకు భారీ సభను నిర్వహించారు. ఈ సభను గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయులుతో కలసి మంత్రి సంధ్యారాణి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, విభిన్న సంప్రదాయాలున్నా మన 'మంతా ఒక్కటేనని ఈ ఉద్భవ్ ద్వారా ఎలుగెత్తి చెప్పారని ఆమె గిరిజన బాలబాలికలను మెచ్చుకున్నారు. ఆదివాసీలు ఏ రంగంలోనూ తక్కువ కాదని నిరూపించేలా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్య్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, బిర్సా మొండా లాంటి వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించే దిశగా భవిష్యత్ లో పెద్దపీట వేస్తామని ఆమె స్పష్టం చేశారు. గిరిజన బిడ్డల్లో కళా నైపుణ్యాలను ప్రోత్సహించి వారిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్భవ్2025 వేడుక సరైన వేదికని జిల్లా ఇన్ చార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి ప్రతిభ చూపడం అసాధారణ విషయమన్నారు. అడవిలో పుట్టిపెరిగిన వారు సైతం అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు ఏపీ వేదికవుతోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి వెల్లడించారు. గిరిజనులంతా గర్వపడదగిన... గిరిజన సంప్రదాయాన్ని దశదిశలకు వ్యాపింపజేయాలని మంత్రి డోలా పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన మొత్తం 49 ఈవెంట్లలో 300 మంది ఈఎంఆర్‌ఎస్ విద్యార్థులు పతకాలు సాధించారని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, ఎం.మల్లికార్జున నాయక్ వెల్లడించారు. ఉద్భవ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం అందించనున్నట్లు స్పష్టం చేశారు. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1558 విద్యార్థులు ఉద్భవ్2025లో పాల్గొన్నారని నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ రాటూరు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ సభ్యులు దారా నాయక్, ఎస్టీ కమిషన్ సభ్యులు కె.మల్లేశ్వర రావు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. మల్లికార్జున నాయక్, గిరిజన శాఖ సంచాలకులు ఎస్. భార్గవి, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ రాటూరు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరణ్ రాజ్, కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్. వెంకటరామ్, తదితరులు హాజరయ్యారు.

# అవకాశం వస్తే చంద్రబాబు బయోపిక్‌లో నటిస్తా

**- కన్నడ సినిమా బాక్సాఫీస్ బాద్‌షా శివరాజ్‌కుమార్**



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: అవకాశం వస్తే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో నటిస్తానని కన్నడ చిత్రసీమ బాక్సాఫీస్ బాద్‌షా శివరాజ్ కుమార్ అన్నారు. శివరాజ్ కుమార్ విజయవాడలో సందడి చేశారు. కనకదుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలుగు ప్రజల అభిమానం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. కేవలం దైవదర్శనమే కాదు, తన సినిమా విశేషాలను, భవిష్యత్తు ప్రాజెక్టులను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు బయోపిక్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. శుక్రవారం ఉదయం శివరాజ్‌కుమార్ ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఆయనకు దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ స్వయంగా స్వాగతం పలికారు. అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ తన తెలుగు సినిమా విశేషాలను పంచుకున్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు, నిరాడంబర జీవి గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రంలో ఆయన నటిస్తున్నారు. ఇందులో గుమ్మడి నర్సయ్య పాత్రను స్వయంగా శివరాజ్‌కుమారే పోషిస్తున్నారు, విలువలతో కూడిన ఒక గొప్ప వ్యక్తి బయోపిక్‌లో నటించడం నాకు దక్కిన గౌరవం అని ఆయన అన్నారు. శనివారం పాల్వంచలో ప్రజల సమక్షంలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం జరగనుందని వెల్లడించారు. రామ్ చరణ్ చాలా మంచి నటుడు. తనతో కలిసి పెద్ది సినిమాలో నటించడం మంచి అనుభూతిని ఇస్తోంది. తెలుగులో నాకు మంచి అవకాశాలు వస్తున్నాయి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే మరిన్ని సినిమాలు చేస్తానని అన్నారు. ఇక నటసింహం బాలకృష్ణతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకున్నారు. బాలయ్య నాకు బ్రదర్ లాంటి వ్యక్తి. మా మధ్య చాలా సాన్నిహిత్యం ఉంది అని చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం

**- నెల్లూరులో మంత్రి నారాయణ**



నెల్లూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలనేదే తమ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటి సీఎం వద్ద ప్రశంసలు పొందిన మల్లెల సంజీవయ్య స్కూల్ విద్యార్థినీ మేమ హర్షితను మంత్రి నారాయణ సన్మానించారు. అదే విధంగా జాయతీ స్థాయి క్రీడా పోటీలకు సెలెక్ట్ అయిన ఆరుమంది విద్యార్థినీ, విద్యార్థులను కూడా అభినందించారు. తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మంత్రిని విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్‌సీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు. తమతో పాటు కలిసి భోజనం చేసిన మంత్రికి విద్యార్థులకు థాంక్యూ సార్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. సౌకర్యాలు సదుపాయాలతో పాటు విద్యాబోధన బాగుందని మంత్రికి చిన్నారులు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ యువనేత లోకేష్ సహకారంతో మరో పదిహేను హైస్కూల్స్ ని వచ్చే విద్యాసంవత్సరానికి వీఆర్సీ తరహాలో రెడీ చేస్తామనన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, డీఈఓ బాలరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, హెడ్ మాస్టర్లు మోహన్‌రెడ్డి, హరి ప్రసాద్, మధుసూదన్‌బాబు, వెంకటరావు, డీఎస్ఆర్ గ్రూపు ప్రతినిధి కృష్ణ ప్రసాద్, అనిల్, వీపీఆర్ కనస్ట్రక్షన్స్ గ్రూపు ప్రతినిధి కృష్ణారెడ్డి, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖలో నూతన సంస్కరణలు

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

చేజర్ల (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు అమలు జరుగుతున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యతోపాటు విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను పెంచే దిశగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్, రిపోర్టులను పరిశీలించి తల్లిదండ్రులతో మాట్లాడారు. అలాగే లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాను అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం ఉపాధ్యాయుల పర్యవేక్షణ మాత్రమే కాకుండా ఇంట్లో కూడా తల్లిదండ్రులు తమ బిడ్డలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను అధికమించి పాఠశాలకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, డిడిఒ రమణయ్య, డిప్యూటి డిఇఒ జానకిరామ్, ఎంపిడిఒ అమర్, తహసిల్దారు మస్తానయ్య, ఎంఇఒలు ఇందిరా మస్తానయ్య, పాఠశాల హెచ్ఎం శ్రావణ్, అసిస్టెంట్ హెచ్ఎం రమేష్‌బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రూ.1.03లక్షల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ప్లాంట్

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

కందుకూరు (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: సుమారు లక్ష మూడు వేల కోట్ల రూపాయలతో ఐదువేల పైచిలుకు ఎకరాలలో ప్రతిపాదిత బీపీసీఎల్ రిఫైనరీ కంపెనీ గుడ్లూరు మండలం చేవూరు గ్రామం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం రామాయపట్నం పోర్టు సమీపంలో బిపిసిఎల్ ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొని అభిప్రాయాలు వెల్లడించారు. ప్రజలు, స్థానిక శాసనసభ్యులు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబడిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బిపిసిఎల్ వల్ల రాబోయే 25,30 సంవత్సరములలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల తరఫున మాట్లాడిన 19 మంది రైతుల అభిప్రాయాలను వివరిస్తూ నైపుణ్యత శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి యువతకు కంపెనీలో అవకాశాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే పచ్చదనం పెంపొందించేందుకు, కంపెనీ అవసరమైన చోట మహిళల అవసరాన్ని గుర్తించి వారికి సరైన ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని, అలాగే రైతు కూలీలను మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బిపిసిఎల్ కంపెనీ పై ఎటువంటి ఆపోహలు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. స్థానికులకు ఉపాధి కల్పనలో 70% శాతం ప్రాధాన్యత ఇస్తామని, కంపెనీ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామందికి జీవనోపాధి ఏర్పడుతుందన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ అశోక్ కుమార్ నేతృత్వంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య వివిధ శాఖల అధికారులు కంపెనీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

**జార్ఖండ్ సిఎం సోరెన్‌ను ఆహ్వానించిన డిసిఎం భట్టి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వా నించారు. జార్ఖండ్ సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం హేమంత్ సోరెన్‌కు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అందజేశారు. 3 ట్రిలి యన్ డాలర్ల ఆర్థికవృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముం దుకు సాగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషిం చేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. నీతి అయోగ్ సల హాలు సూచనలతోపాటు అన్ని రంగాల నిపుణుల మేధోమథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్క రించనున్నట్లు డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క జార్ఖండ్ సిఎంకు వివరించారు.

## కూతురికి సమాజంలో రక్షణ లేదని

# 20 యేళ్లుగా గృహనిర్బంధం

**చత్తీస్‌గఢ్‌లో వెలుగుచూసిన హృదయవిదారక ఘటన**

**రాయ్‌పూర్, డిసెంబరు 5:** తన కూతురును ఏమైనా చేస్తారనే భయంతో ఓ తండ్రి 20 యేళ్లుగా ఇంట్లో బంధించేశాడు. కట్టుకున్న భార్య కన్ను మూ సింది. ఉన్న ఒక్కగానొక్క కుమార్తె (ఆరేళ్ల వయస్సు)ను కాపాడుకోవాలనే తాపత్రయంతో చీకటి గదిలో నిర్బంధిం చాడు. తాజాగా ఇరుగుపొరుగు వారు అనుమానించి అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఈ హృదయ విదార కరమైన ఘటన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా బకావండ్‌లో చోటుచేసుకుంది. అధికా రులు గృహనిర్బంధం నుంచి బాలికను రక్షించి బయటకు తీసుకురాగా, సుదీర్ఘకాలం వెలుగు చూడకపోవడంతో ఆమె తన కంటిచూపును పూర్తిగా కోల్పోయింది. వివరాల్లోకి వెళితే.. బకావండ్ గ్రామానికి చెందిన లీసా అనే యువతికి ఆరేళ్ల వయసులో ఈ నరకం మొదలైంది. 2000 సంవత్స రంలో ఆమె రెండో తరగతి చదువుతున్నప్పుడు, గ్రామస్థుడు ఒకరు ఆమెను చంపేస్తానని బెదిరించాడు. ఆ బెదిరింపుతో తీవ్ర భయాందోళనకు గురైన లీసా, బయటకు రావాలంటేనే జంకేది. భార్యను కోల్పోయి, ఒంటరివాడైన ఆమె తండ్రి.. తన కూతురిని ఎలా కాపాడుకోవాలో తెలియక, ఆమెను ఇంట్లోని ఓ కిటికీలు లేని గదిలో బంధిం చాడు. గత 20 యేళ్లుగా ఆ చీకటి గదే ఆమె ప్రపంచమైంది. ఆహారం అందించడానికి మాత్రమే ఆ గది తలుపు తెరుచుకునేది. సుదీర్ఘకాలం కాంతికి దూరంగా ఉండటంతో ఆమె కంటిచూపు తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువని వైద్యులు తెలిపారు. మానసికంగా కూడా ఆమె ఎదుగు దల పూర్తిగా నిలిచిపోయింది.ప్రస్తుతం లీసాను ఘరౌండా ఆశ్రమంలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. 'మాకు సమాచారం అందగానే ఆమెను రక్షించాం. ఆమె ఇప్పుడు సురక్షితంగా ఉంది. మొదట్లో మనుషులను చూసి భయపడేది. ఇప్పుడు నెమ్మదిగా మాట్లాడుతోంది' అని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుచిత్రా లక్రా తెలిపారు.



## ఆ వ్యర్థాలు సంగం పిహెచ్‌సివి కావు

సంగం (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: సంగం కొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన పొదలలో పడవేసిన వ్యర్థాలను సంగం పిహెచ్‌సి డాక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. మెడికల్ వ్యర్థాలు సంగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సంబందించినవి కాదని స్పష్టం చేశారు. మెడికల్ వ్యర్థాలు ఎక్కడి నుండి వచ్చాయి అనే విషయాన్ని పూర్తి స్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇతర ప్రాంతానికి సంబందించిన వారు కొండకింద పారవేసి వెళ్ళి ఉండవచ్చునని వారు అనుమానం వ్యక్తం చేశారు.

# ఐబొమ్మ రవికి ఎలాంటి జాబ్ ఆఫర్ చేయలేదు

**సైబర్ క్రైం డిసిపి అరవిందబాబు వెల్లడి**



**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవికి తాము జాబ్ ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని సైబర్ క్రైం డిసిపి అరవిందబాబు తెలిపారు. అతని నైపుణ్యాన్ని తాము గుర్తించి, సైబర్ క్రైం విభాగంలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించగా, అందుకు అత ను తిరస్కరించినట్లు వస్తున్న ప్రచారం కూడా నిజం కాదని డిసిపి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఐబొమ్మ రవి ఎనిమిది రోజులపాటు పోలీసు కస్టడీలో వున్నా కొన్ని విషయాలనే వెల్లడించాడని, మరిన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి వుందని ఆయన తెలిపారు. తాను తప్పు చేసిన ట్లు రవిలో ఎంతమాత్రం బాధ లేదని, అతను మూడు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేశాడని డిసిపి తెలిపారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విషయాలపై అతన్ని ప్రశ్నించాల్సి వుందని, వీటిపై వివరాలు వెలికి తీయాల్సి వుందని ఆయన తెలిపారు.

# నర్సంపేటకు ముఖ్యమంత్రి రేవంత్ వరాల జల్లు

**నర్సంపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రజాపాలన విజాయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో నిర్వహించిన సభ విజయవంతంగా ముగిసింది. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుకున్న దానికంటే అంచనాలకు మించి జనం హాజరైయ్యారు. ఈ సభలో ముం దుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. అభివృద్దిలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని నిస్వార్థం గా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దొంతి మాధవరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మాధవన్న తనను అడగకుండానే అన్ని అడుగుతున్నాడని అన్నారు. ఒకింత రిక్వెస్ట్ చేసినట్టే చేసి నిధులు, ఇల్లు కావలంటూ ఆర్డర్ కూడా వేశాడని అనడంతో సభ గొల్లున నవ్వింది. మాధవన్న తన వ్యక్తిగత లాభపేక్షకు కాకుండా నిరుపేదలకు మరో 3వేల ఇందిరమ్మ ఇల్లు అడగడని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వెంటనే తన కోటా నుంచి 3500 ఇందిరమ్మ ఇల్లు జారీ చేస్తున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ నుంచి పొంగులేటికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటకు రూ.1000కోట్ల నిధులు మంజూరు చేశారని ఇందులో రూపాయలు 600కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్లు, మెడికల్ కళాశాలను పూర్తి చేయడానికి రూ.150 కోట్లు మంజూరు చేశారని ఇదే కళాశాలకు అదనంగా రూ.12కోట్లు అవసరం ఉందని అన్నారు. నర్సింగ్ కళాశాల నిర్మా ణానికి రూ.26 కోట్లు, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్లు కావాల న్నారు. 70వేల జనాభా కలిగిన నర్సంపేట పట్టణానికి రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీకి నిధులు కావాలన్నారు. పాకాల సర స్సు కాల్వల అభివృద్ధికి రూ.140కోట్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధం గా 133కేవీ సామర్థ్యం గల సబ్ స్టేషన్లు అవసరమన్నారు. పాకాల అభివృద్ధి కోసం రూ. 1000 కోట్లు కేటాయించా లన్నారు. ఈ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రాం చందర్ నాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాధవరెడ్డిని పొగడ్తలతో ముంచెత్తిన సిఎం



## దుర్గమ్మ సేవలో కన్నడ హీరో శివరాజ్‌కుమార్



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 5 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని కన్నడ హీరో శివరాజ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం గుంటూరుకు చెందిన మట్ట శ్రీనివాస్, జయలక్ష్మి, పద్మావతి, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఇఓ వికె శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు శుక్రవారం పరిశీలించి అక్కడ పలు సూచనలను సిబ్బందికి చేశారు.

6-12pg12 VJA_6-12pg10.qxd 05/Dec/25 10:23 PM Page 1



# టి 20 వరల్డ్ కప్ రేసు నుంచి నలుగురు ఔట్



శ్రేయస్ అయ్యర్ | మొహమ్మద్ సిరాజ్ | నితీష్ కుమార్ | యశస్వి జైస్వాల్

ఆట

## పునర్నిర్మించడంపై బిసిసిఐ దృష్టి

**న్యూఢిల్లీ:** గత యేడాది ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు, డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో 2026 టి20 ప్రపంచ కప్‌లో అడుగుపెట్టనుంది. ఈ టోర్నీకి శ్రీలంకతో కలిసి భారత్ ఆతిథ్యం ఇస్తోంది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ ఎ లో ఉన్న భారత్, అమెరికా, నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లతో తలపడనుంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ 2024లో టి20 ప్రపంచ కప్ సాధించింది. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి కప్పు గెలిచిన వెంటనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో యువ ఆటగాళ్లతో జట్టును పునర్నిర్మించడంపై బిసిసిఐ దృష్టి సారించింది. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా వంటి నిలకడైన ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్‌కు అండగా ఉన్నారు. 2026 టి20 ప్రపంచ కప్ స్వదేశంలో టైటిల్‌ను కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్న భారత జట్టుకు సూర్యకుమార్ నాయకత్వం వహించనున్నాడు. ప్రపంచ కప్ సమయానికి జట్టు ఎంపికలో కొందరు కీలక ఆటగాళ్లు రేసు నుంచి తప్పుకునే అవకాశం ఉంది. ఈ ఆటగాళ్లలో ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్ ప్రస్తుతం టెస్ట్ ఫార్మాట్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ఇటీవల వన్డేల్లో ఆశించిన స్థాయి ప్రదర్శన చేయలేకపోవడం జైస్వాల్‌కు ఇబ్బందిగా మారింది. మరోవైపు అభిషేక్ శర్మ దూకుడుగా ఆడటం, ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు చూపడంతో జైస్వాల్ ప్రాధాన్యత తగ్గింది. దక్షిణాఫ్రికా సిరీస్‌లో అతనికి చోటు దక్కకపోవడం కూడా ఇందుకు నిదర్శనం. అలాగే వైజాగ్‌కు చెందిన నితీష్ కుమార్ ఐపిఎల్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, టెస్ట్ ఫార్మాట్‌లో బిజీగా ఉండటం వల్ల టి20 ఎంపిక రాడార్‌లో వెనుకబడ్డాడు. జట్టులో శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా వంటి బలమైన పేస్ ఆల్ రౌండర్లు ఉండటంతో, నితీష్‌కు టి20 ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. మహ్మద్ సిరాజ్ 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడైనప్పటికీ, గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో పొట్టి ఫార్మాట్‌కు దూరమయ్యాడు. హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లకు సెలెక్టర్లు ప్రాధాన్యత ఇస్తుండటంతో, సిరాజ్ ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇక అక్టోబర్ 25, 2025న ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. అసలే టీ20 ఫార్మాట్‌లో రెగ్యులర్ సభ్యుడు కాని అయ్యర్, ఈ గాయం కారణంగా ప్రపంచ కప్ రేసుకు పూర్తిగా దూరమైనట్లే కనిపిస్తోంది. అతను గాయం నుంచి ఎప్పుడు కోలుకుంటాడనే దానిపైనే అతని అంతర్జాతీయ రీఎంట్రీ ఆధారపడి ఉంటుంది.



## సూపర్ కప్ ఫైనల్‌కు తూర్పు బెంగాల్

**న్యూఢిల్లీ:** సూపర్ కప్-2025లో పంజాబ్ ఫుట్‌బాల్ జట్టును 3-1 తేడాతో ఓడించి తూర్పు బెంగాల్ ఫైనల్‌కు చేరుకుంది. గోవాలో జరిగిన ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ మొదటి సెమీఫైనల్లో ఈస్ట్ బెంగాల్ పంజాబ్ ఎఫ్‌సిని ఓడించడంతో మొహమ్మద్ బాసిమ్ రషీద్, కెవిన్ సిబిల్లె మరియు సౌల్ క్రెస్పో ఒక్కొక్క గోల్ చేశారు. పంజాబ్‌కు చెందిన షేర్స్ కోసం డేనియల్ రామిరేజ్ ఏకైక గోల్ కోసం పెనాల్టీని మలిచారు. మోహన్ బగన్ సూపర్ జెయింట్ చేతిలో స్వల్ప తేడాతో ఓటమి తర్వాత, తూర్పు బెంగాల్ జట్టు 3 వ సూపర్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. 12వ నిమిషంలో మొహమ్మద్ బాషిమ్ రషీద్ ద్వారా ఈస్ట్ బెంగాల్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత డేనియల్ రామిరేజ్ పెనాల్టీ స్పాట్ ద్వారా గోల్ చేసి ఈక్వలైజర్‌ను గోల్‌గా మార్చాడు. కానీ 71వ నిమిషంలో కెప్టెన్ సౌల్ క్రెస్పో ఆస్కార్ బ్రూజోన్ జట్టుకు గోల్ చేశాడు. ప్రమ్వీర్ 10 నిమిషంలోనే క్రాస్ కొట్టడంతో పంజాబ్ తొలి పెద్ద అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. 12వ నిమిషంలో మొహమ్మద్ బాసిం రషీద్ కొట్టిన శక్తివంతమైన షాట్ గోల్ కీపర్‌ను దాటి గోల్ చేసింది. పంజాబ్ తొలి కార్నర్ కిక్‌ను క్లియర్ చేసిన తర్వాత మిడ్‌ఫీల్డర్ బంతిని బాక్స్ అంచున అందుకున్నాడు. కానీ పాలస్తీనియన్‌ను అడ్డుకోవడంలో డిఫెన్స్ నెమ్మదిగా ఉంది.డేనియల్ రామిరేజ్ ఫలితంగా వచ్చిన పెనాల్టీని సులభంగా గోల్‌గా మార్చాడు. ప్రభుసుఖన్ గిల్‌ను తప్పు మార్గంలో పంపి స్కోరును సమం చేశాడు. చివరికి, తూర్పు బెంగాల్ రెండు గోల్స్ ఆధిక్యాన్ని కొనసాగించి ఫైనల్‌కు చేరుకుంది.

### మహిళల జూనియర్ హాకీ ప్రపంచ కప్

## జర్మనీ చేతిలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ ప్రచారంలో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు జర్మనీపై 1-3 తేడాతో ఓడిపోయింది. భారత్ తరపున హినా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరపున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నికా స్కోన్‌హాఫ్ (52) మరియు మార్టినా రీసెనెగర్ (59) గోల్స్ చేశారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనక్కి నెట్టి ఐదవ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌ను సాధించింది. లీనా ఫ్రెరిచ్స్ (5) తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, భారత్ క్రమంగా అవకాశాలను సృష్టించుకోవడం ప్రారంభించింది. మొదటి క్వార్టర్‌లో సమం చేయడానికి అవసరమైన ముగింపు ఇవ్వలేకపోయారు. రెండవ క్వార్టర్‌లో మనీషా అత్యంత ముఖ్యమైన అవకాశాన్ని సృష్టించినా అది వృధాగా పోయింది. రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీకి మరో పెనాల్టీ స్ట్రోక్‌తో ఆధిక్యం రెట్టింపు చేసుకునే అవకాశం లభించింది. ఆ సమయంలో లీనా ఫ్రెరిచ్స్ గోల్‌గా గోల్ చేయడంలో విఫలమవడంతో, మొదటి అర్ధభాగం 1-0తో ముగిసింది. రెండవ అర్ధభాగం చివరి క్వార్టర్‌లోకి వెళ్లేసరికి భారత్ ఇంకా ఒక గోల్ వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు నిరంతరం ప్రయత్నించినా మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చి గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నికా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్‌ఇన్ చేయడంతో జర్మనీ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. చివరిలో భారతదేశం హినా బానో (58) సహాయంతో పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో టచ్ ద్వారా గోల్‌ను గోల్‌గా మార్చింది. అయితే, జర్మనీ తరఫున మార్టినా రీసెనెగర్ (59) మూడో గోల్‌తో జర్మనీ గెలిచింది.

## గౌహతి మాస్టర్స్.. సెమీఫైనల్‌కు తన్వి, అష్మిత





**న్యూఢిల్లీ:** గౌహతి మాస్టర్స్ 2025లో తన్వి శర్మ వరుసగా రెండో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ విభాగంలో అష్మితా చలిహా కూడా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. 16 ఏళ్ల తన్వి శర్మ వరల్డ్ టూర్ ఇండియా లెగ్‌లో తన మంచి ఫామ్‌ను కొనసాగించింది. శుక్రవారం గౌహతిలో వరుసగా రెండో సెమీఫైనల్‌కు చేరుకుంది. గౌహతి మాస్టర్స్ సూపర్ 100 టోర్నమెంట్‌లో ఆమె తన తోటి దేశస్థురాలు తాన్య హేమంత్‌ను 21-17, 27-25 రెండు గేమ్‌లతో ఓడించింది. తన్వి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించి తొలి గేమ్‌ను సునాయాసంగా గెలుచుకుంది. ఆట అంతటా ఆధిక్యంలో ఉంది. అయితే, రెండవ గేమ్‌లో ఆమె ఒత్తిడిలో మ్యాచ్ గెలవడానికి ముందు 4 గేమ్ పాయింట్లను కాపాడుకోవలసి వచ్చింది. మరోవైపు, గాయం నుంచి చాలా కాలం విరామం తర్వాత రెండు నెలల క్రితం తిరిగి ఆటలోకి వచ్చిన అస్మిత చలిహా, ఈ సంవత్సరంలో తన రెండవ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆమె తన తోటి దేశస్థురాలైన అనౌపమ ఉపాధ్యాయను 19 -21, 21-6, 21-12 తేడాతో మూడు గేమ్‌లలో ఓడించి వెనుకబడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ రోహన్ కపూర్ మరియు రుత్విక గద్దే కూడా 21-8, 21-10 తేడాతో భవ్య మరియు విశాఖపై వరుస గేమ్‌లలో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

### ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్..


## అగ్రస్థానంలో షఫాలి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి జట్టును తొలి టైటిల్‌కు ప్రేరేపించిన భారత బ్యాట్స్‌మన్ షఫాలి వర్మ నవంబర్ నెలలో ఐసిసి మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు. నెలవారీ గౌరవానికి నామినీలలో షఫాలీతో పాటు, ఇటీవల ముగిసిన ప్రారంభ ఐసిసి ఉమెన్స్ ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ నుండి ఇద్దరు పోటీదారులు, యుఎఇకి చెందిన ఇషా ఓజా, థాయిలాండ్‌కు చెందిన తిపట్చా పుట్టావోంగ్ ఉన్నారు.చివరి నిమిషంలో భారత జట్టులోకి ఎంపికైన షఫాలి, భారత్ తొలి ఐసిసి టైటిల్‌ను గెలుచుకున్న ఫైనల్‌లో అత్యధిక స్కోరు సాధించింది. నవంబర్‌లో ఆమె ఒకే ఒక ఓడిఐ మ్యాచ్‌లో ఆమె 78 బంతుల్లో 87 పరుగులు చేసి, 111.53 సగటుతో స్ట్రైకింగ్ చేసింది. షఫాలి బంతితో అందించిన సహకారం కూడా అంతే విలువైనది. ఆమె ఏడు ఓవర్లలో 36 పరుగులకు సునే లూస్, మారిజాన్ కాప్ రెండు కీలక వికెట్లు పడగొట్టింది. కీలక సమయాల్లో కీలకమైన భాగస్వామ్యాలను బద్దలు కొట్టింది. ఫైనల్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రతిభ ఆ ఒత్తిడి క్షణాల్లో ఆమె పరాక్రమాన్ని ప్రదర్శించింది.

### దలాల్‌స్ట్రీట్‌కు ఆర్‌బిఐ బొనాంజా

## లాభాల దౌడు తీసిన సూచీలు




**ముంబయి, డిసెంబరు 5:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలకమైన రెపో రేటును తగ్గించడంతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఆర్బీఐ అనూహ్యంగా తీసుకున్న ఈ నిర్ణయం సూచీలకు జోష్ ఇచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 447.05 పాయింట్లు లాభపడి 85,712.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 152.7 పాయింట్లు పెరిగి 26,186.45 వద్ద ముగిసింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి చేర్చింది. పాలసీ వైఖరిని మాత్రం తటస్థంగానే కొనసాగించింది. దీంతో పాటు 2026 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతం నుంచి 2 శాతానికి భారీగా తగ్గించింది. అదే సమయంలో వృద్ధి అంచనాను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచింది. నిఫ్టీ కీలకమైన 26,000 పాయింట్ల మార్కుపైన స్థిరంగా ముగియడం సానుకూల సంకేతం. 26,000-26,100 స్థాయి వద్ద మార్కెట్‌కు బలమైన మద్దతు ఉందని, మార్కెట్ మరింత పైకి వెళ్లాలంటే 26,300 స్థాయిని దాటాల్సి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరుగుదలతో టాప్ గెయినర్‌గా నిలిచింది. బ్యాంకింగ్, ఆటో, ఐటీ, మెటల్, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి.

మరోవైపు మీడియా, ఫార్మా, ఎఫ్‌ఎంసీజీ సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు ప్రధానంగా లాభపడగా హిందుస్థాన్ యూనిలీవర్, సన్ ఫార్మా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టపోయాయి.

## అనిల్ అంబానికి ఇడి మరోషాక్, రూ.1120 కోట్ల ఆస్తులు జప్తు



**ముంబయి, డిసెంబరు 5:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. యస్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ, శుక్రవారం రిలయన్స్ గ్రూప్‌లోని రూ.1,120 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్సీఎఫ్‌ఎల్)లలో జరిగిన నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద ఈడీ జప్తు చేసిన ఆస్తులలో స్థిరాస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు, అన్‌కోటెడ్ ఇన్వెస్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ తాజా అటాచ్‌మెంట్‌తో ఈ కేసులో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ.9,000 కోట్లకు చేరింది. అక్టోబర్ నుంచి ఇప్పటివరకు రూ.7,800 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ సహా పలు గ్రూప్ కంపెనీలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ముంబై, ఢిల్లీ, పుణె, చెన్నై వంటి నగరాల్లోని నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఇందులో ఉన్నాయి. ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్, ఆర్‌సీఎఫ్‌ఎల్ కంపెనీలు సేకరించిన ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. 2017-19 మధ్య యస్ బ్యాంక్ ఈ రెండు సంస్థలలో వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. అయితే, సెబీ నిబంధనలకు విరుద్ధంగా, తిరిగి ఈ నిధులను అంబానీ గ్రూప్ కంపెనీలకే మళ్లించి పాత అప్పులు తీర్చేందుకు (ఎవర్‌గ్రీనింగ్) వాడారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ తాజా పరిణామాలపై అనిల్ అంబానీ గ్రూప్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.



## వార్నర్ బ్రదర్స్ కొనుగోలుకు నెట్‌ఫ్లిక్స్ భారీ డీల్..

### రూ.6.47లక్షల కోట్లకు బిడ్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** వినోదరంగంలో గ్లోబల్‌స్థాయిలో భారీ డీల్ జరిగింది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీకి చెందిన స్టూడియోలు, స్ట్రీమింగ్ యూనిట్ కొనుగోలు చేసేందుకు నెట్‌ఫ్లిక్స్ భారీ డీల్ కుదుర్చుకుంది. సుమారు 72 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.6.47 లక్ష లకోట్ల డీల్ జరుగుతోంది. ఒక్కో వార్నర్ బ్రదర్స్ షేరుకు రూ.27.75 డాలర్లు చెల్లిం చేందుకు నెట్‌ఫ్లిక్స్ బిడ్‌వేసింది. సిఎన్‌ఎన్, టిబిఎస్, టిఎన్‌టీ వంటి కేబుల్ ఛానళ్లలో ప్రారంభించిన మార్పుల ప్రకియను వార్నర్‌బ్రదర్స్ పూర్తిచేయాలి. ఆ తర్వాతనే కొనుగోలుప్రక్రియను నెట్‌ఫ్లిక్స్ షురూ చేస్తుంది.

హాలివుడ్‌లో ఎంతో విలువైన కంపెనీగా ఉన్న నెట్‌ఫ్లిక్స్ ఈస్థాయి కొను గోలు చేపట్టడం ఇదే తొలిసారి. లైబ్రరీ, స్టూడియో వంటివేవీ లేకుండానే ఈసంస్థ ఈస్థాయికి చేరుకుంది. ఇతరులనుంచి లైసెన్స్ ఉన్న ప్రోగ్రామ్స్ తీసుకుని వాటిని ఒరిజినల్ కంటెంట్‌కింద మార్చుకుంటూ వచ్చింది. ఈకొనుగోలుతో హెచ్‌బిఒకు నెట్‌ఫ్లిక్స్ యజమాని అవుతుంది. ది సొప్రా నోస్, దివైట్ లోటస్ వంటి హిట్‌షోల లైబ్రరీ కూడా నెట్‌ఫ్లిక్స్ సొంతం అవు తుంది. హ్యారీ పోటర్, ఫ్రెండ్స్ వంటి సిని మా, టివి ఆర్కైవ్స్ కూడా నెట్‌ఫ్లిక్స్ చేతుల్లోకి వెళ్లిపోతాయి.

## హోమ్‌లోన్ కస్టమర్లకు ఆర్బీఐ ఊరట..



**ముంబయి, డిసెంబరు 5:** భారత రిజర్వుబ్యాంకు రెపోరేటును 25 బేసిస్‌పాయింట్లు తగ్గించడంతో రెపోరేటు 5.25శాతానికి దిగివచ్చింది. దీనితో ఆర్బీఐ నాలుగుసార్లు వడ్డీరేట్లు సడలించడంతో ఈ ఏడాది 125 బేసిస్‌పాయింట్లు రెపోరేటు తగ్గింది. వీటివల్ల గృహరుణాలు తీసుకున్నవారికి పెద్ద మొత్తంలో ఆదా అవుతోంది. ఆర్బీఐ 100 బేసిస్‌పాయింట్లు రెపోరేటును తగ్గించడంతో వడ్డీ ప్రయోజనాన్ని ఇప్పటికే బ్యాంకులు రుణగ్రహీతలకు బదిలీచేసాయి. తాజాగా మరో 25 బేసిస్ పాయింట్లుకూడా తగ్గించడంతో బాహ్య బెంచ్ మార్క్ లెండింగ్‌రేట్(ఇబిఎల్ఆర్)తో ముడిపడిన గృహరుణాల ఈఎంఐ భారతం తగ్గుతుంది. గత ఏడాది వరకూ 9 శాం ఉన్న వడ్డీరేట్లు ఇపుడు 7.5శాతం కంటే తక్కువకే వసానతయి. దీనివల్ల దీర్ఘకాలంలో వినియోగందారులకు ఆదా అవుతుంది. రూ.50లక్షల రుణంపై 125 బేసిస్‌పాయింట్లు తగ్గింపువల్ల దీర్ఘకాలంలో సుమారు రూ.9 లక్షలమేర ఆదా అవుతుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. గృహరుణ వినియోగదారులకు లాభాలే అయినా డిపాజిటర్లకు మాత్రం నష్టమేనని చెపుతున్నారు. తాజా నిర్ణయంతో బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు ఎఫ్‌డీ వడ్డీరేట్లను తగ్గిస్తాయి. ఇప్పటికే ఎఫ్‌డిచేసినవారిపై ప్రభావంలేకపోయినా కొత్తగా డిపాజిట్‌చేసేవారికి తక్కువ వడ్డీ వస్తుంది. దీర్ఘకాలిక ఎఫ్‌డిలపై కొన్ని బ్యాంకులు గరిష్టంగా 7 నుంచి 7.25 శాతం వడ్డీని ఇస్తున్నాయి. ఈమొత్తం మరింత తగ్గే సూచనలున్నాయి.


## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఆర్బీఐ కీలక నిర్ణయం

### రెపో రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు



**ముంబయి, డిసెంబరు 5:** భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిచ్చే దిశగా భారత రిజర్వ్ బ్యాంకు రెపోరేట్లపై కీలకనిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25 ) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి కమిటీ (ఎంపిసి) సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ తగ్గింపుతో రెపో రేటు 5.5 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్ల ద్వారా లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. దీనికి అదనంగా 5 బిలియన్ డాలర్ల విలువైన డాలర్‌రూపాయి స్వాప్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 8.2 శాతానికి చేరడం, ద్రవ్యోల్బణం 1.7 శాతానికి పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు గోల్డెన్ పీరియడ్ అని ఆయన అభివర్ణించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం వల్లే వృద్ధికి మద్దతుగా వడ్డీ రేట్ల కోతకు అవకాశం లభించిందని వివరించారు. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో దేశ జీడీపీ వృద్ధి అంచనాను కూడా 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ద్రవ్య విధానంలో తటస్థ వైఖరిని కొనసాగిం చాలని నిర్ణయించినట్లు మల్హోత్రా స్పష్టం చేశారు. ఆగస్టు, అక్టోబర్ నెలల్లో జరిగిన సమీక్షల్లో ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదని గుర్తుచేశారు. దేశ విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయని, ఇది 11 నెలల దిగుమతులకు సరిపోతుందని తెలిపారు. అయితే, ప్రపంచ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల అంశాలుగా కొనసాగుతున్నాయని హెచ్చరించారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రయోజనాలను వాణిజ్య బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు అందిస్తాయన్న దానిపైనే అసలైన ఫలితం ఆధారపడి ఉంటుంది.

## పసిడి ధరల్లో స్వల్పమార్పులు..డాలర్ బలహీనం-రూపాయి పటిష్టం



**ముంబయి, డిసెంబరు 5:** భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ద్రవ్య విధాన ప్రకటన వెల్లడించిన నేపథ్యంలో శుక్రవారం ట్రేడింగ్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అయితే, బలహీనపడిన అమెరికా డాలర్, స్పాట్ మార్కెట్‌లో నిలకడగా ఉన్న డిమాండ్ కారణంగా పసిడి ధరల పతనం పరిమితంగానే ఉంది. మరోవైపు భారత రూపాయి విలువ కోలుకుంది. శుక్రవారం ఉదయం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.14 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,29,892 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో మార్చి సిల్వర్ కాంట్రాక్టులు 0.74 శాతం పెరిగి కేజీకి రూ. 1,79,461 పలికాయి. ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. ఇటీవల వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు మిశ్రమంగా ఉండటంతో కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను తగ్గిస్తుందా? లేక యథాతథంగా ఉంచుతుందా?అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయంగా ఈరోజు వెలువడనున్న అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాల కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూసారు. ఈ డేటా ఆధారంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కరెన్సీ మార్కెట్‌లో తీవ్ర ఒడుదొడుకుల తర్వాత రూపాయి విలువ పుంజుకుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 9 పైసలు బలపడి 89.80 వద్ద ప్రారంభమైంది. ముందరోజు కూడా రూపాయి 26 పైసలు బల పడి 89.89 వద్ద ముగిసింది. అంతకుముందు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ముడిచమురు ధరల పెరుగుదల వంటి కారణాలతో రూపాయి తొలిసారిగా 90 మార్కును దాటి 90.15 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14